RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 46 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, జూన్, 3, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని

**ఢిల్లీ,:** జూన్ 2, 2025 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. తెలంగాణ ఏర్పడి నేటితో 11యేళ్లు పూర్తి చేసుకొని 12వ యేట అడుగుపెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా తదితరులు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోందని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నా అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర మంత్రి అమిత్ షాసహా పలువురు నేతలు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.



# ప్రజల ఆకాంక్షలే మా అజెండా..

## వ్యవస్థల ప్రక్షాళనే ధ్యేయం: సీఎం

- రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం: రేవంత్
- పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం
- మహిళలకు క్యూఆర్ కోడ్‌తో ఉచిత వైద్య పరీక్షల పథకం ప్రకటన
- కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం: సీఎం రేవంత్

**హైదరాబాద్, జూన్,2,తెలంగాణ పత్రిక:** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము అధికార పగ్గాలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర గందరగోళంలో ఉందని, గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన అనేక కీలక వ్యవస్థలను ప్రస్తుతం చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యామని తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

### మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలే మూలస్తంభాలని సీఎం అన్నారు. "కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వారికి ఇప్పటికే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను అందించాం. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకే అప్పగించాం. రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయించి,వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుని మహిళా సంఘాలకు ఆదాయం కల్పిస్తున్నాం.

### రైతు సంక్షేమానికి అగ్ర తాంబూలం

రైతులసంక్షేమమే ధ్యేయంగా తమ ప్రజాప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యమంత్రి తెలిపారు. "మేం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోపే రూ. 2 లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేశాం. ఈ పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.26 వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నాం. దీని ఫలితంగా రాష్ట్రంలో సన్న వడ్ల సాగు గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.2.75 లక్షల టన్నుల సన్న ధాన్యం ఉత్పత్తి అవుతోంది.

### యువత, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి

ఉద్యోగ నియామకాల విషయంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం అన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని చూరగొన్నామని చెప్పారు. సివిల్స్‌కుఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందిస్తున్నామని, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. "ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్య,వైద్య రంగాలను ప్రక్షాళన చేసిందని ముఖ్య మంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థులకు డైట్,కాస్మోటిక్ చార్జీలను పెంచామని,ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకుపెంచినట్టు తెలిపారు.రాబోయే జనగణనలో కులగణన అంశాన్ని కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది" అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## పరాగ్వే అధ్యక్షుడు ఇండియా పర్యటన



న్యూఢిల్లీ : పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా పలాసియోస్ భారత్ రెండురోజుల పర్యటనలో భాగంగా సోమవారం ఆయనఢిల్లీకి చేరుకు న్నారు. ఇదే ఆయన తొలి భారత పర్యటన. ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు ఢిల్లీ మంత్రిహర్షవర్ధన్ మల్హోత్రా ఘనంగా స్వాగతి పలికారు. ఆయనకు ఢిల్లీలోని పాలం వైమానిక దళ స్టేషన్‌లో గార్డ్స్ గౌరవ వందనం చేశారు. కాగా, ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో ఢిల్లీకి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు. ప్రధానంగా పరాగ్వే, భారత్‌ల ఇరుదేశాల రాజకీయ, ఆర్థిక,సాంస్కృతిక రంగాలలో సంబంధాలను మరింత పెంచుకునేలా విస్తృత లక్ష్యం దిశగా ఇరు నేతలు చర్చలు జరపను న్నారని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. ఈపర్యటనలో పరాగ్వే అధ్యక్షుడు తో పాటు మంత్రులు, సీనియర్ అధికారులు, వ్యాపార ప్రతినిధులతో కూడిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం కూడా భారత్‌కి చేరుకుంది. సెప్టెంబర్ 13,1961 నుంచి పరాగ్వే, భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలున్నాయి. అప్పటి నుంచి ఇరు దేశాలు వాణిజ్యం,వ్యవసాయం, ఔషధాలు,సమాచార సాంకేతిక రంగాలలో సహకారం ఉంది. లాటిన్ అమెరికాలో భారత్‌కి పరాగ్వే కీలక భాగస్వామి ఉంది.ఆటోమొబైల్ ఔషధ రంగాలలో అనేక భారతీయ కంపెనీలు పరాగ్వేలో ఉన్నాయి.

# అయిదో తేదిన రాలేను 11న వస్తా...

## కాళేశ్వర కమిషన్ కు కెసిఆర్ లేఖ



**హైదరాబాద్, జూన్,2,తెలంగాణ పత్రిక:** కాళేశ్వరం, అనుబంధ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అవినీతిని వెలికి తీసేందుకు కాంగ్రెస్ సర్కార్ జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణకు ముందుగా నిర్ణయించిన తేదికి రాలేనని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆ కమిషన్ కు లేఖ రాశారు.. ఈ నెల 11వ తేదిన విచారణకు హాజరవుతానని, అందుకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరారు.. దీనికి కమిషన్ ఓకే చెబుతూ సమాధానం ఇచ్చింది.. దీంతో కెసిఆర్ ఈ కమిషన్ విచారణ కోసం ఈ నెల 11 న హాజరుకానున్నారు.. కాగా ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న ఈటెల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలంటూ కమిషన్ ఇటీవలే నోటీసులు జారీ చేసింది.



## దేశవ్యాప్తంగా నాలుగు వేల కరోనా కేసులు..

### ఒక్కరోజులోనే నలుగురు మృతి

న్యూఢిల్లీ: దేశంలో కరోనా కేసులు రోజురోజుకి పెరిగిపో తున్నాయి. సోమవారం ఉదయం 8గంటల సమయా నికి దేశవ్యాప్తంగా 3,961 కోవిడ్ కేసులు నమోదయ్యా యని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆదివారంనాటి కంటే.. సోమవారం నాటికి 203 కొత్త కరోనా నమోదయ్యాయని ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కరోనావల్ల ఒక్క ఆదివారం రోజే ఢిల్లీ, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లో నలుగురు చనిపోయారు. ఈఏడాది జనవరి నుంచి కరోనావల్ల32మంది చనిపోయారని ఆరోగ్య మంత్రిత్వశాఖ లెక్కలు తెలిపాయి.ప్రస్తుతం అత్యధికంగా కోవిడ్ కేసులు దేశ రాజధాని ఢిల్లీలో 483,కేరళ లో1,435,మహారాష్ట్ర506,పశ్చిమ బెంగాల్ 331 కేసులు నమోదయ్యాయి

## 4న కేంద్ర మంత్రివర్గ సమావేశం



**న్యూఢిల్లీ,జూన్, 02:** ఈ నెల4న కేంద్ర మంత్రివర్గం సమావేశం జరగనున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత జరగనున్న మొదటి మంత్రి వర్గ సమావేశం కావడంతో.. ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. అతి త్వరలో బిహార్‌లో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ కేబినెట్ మీటింగ్‌లో బిహార్ ఎన్నికల షెడ్యూల్ పై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఎన్నికలను రెండు, మూడు దశల్లో.. దీపావళి కంటే ముందే నిర్వహించేందుకు కేంద్ర భావిస్తోందని, దీనిపైనే కేంద్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం అందుతుంది. కాగా ఈ సంవత్సరం నవంబర్ 22తో బిహార్ అసెంబ్లీ గడువు ముగియనుంది.దీంతో ఎన్నికల సమయం దగ్గర పడటంతో ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ప్రారంభించాయి. త్వరలోనే బిహార్‌లో ఎన్నికల కమిషన్ పర్యటించనున్నట్లు తెలుస్తుంది. ఈసీ పర్యటన ముగిసిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.



## మావోయిస్టుల నుంచి 2.5 టన్నుల పేలుడు పదార్థాలు స్వాధీనం

ఒడిశా-ఝార్ఖండ్ సరిహద్దులోరాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఓజి), సిఆర్‌పిఎఫ్, ఝార్ఖండ్ ఎలైట్ జాగ్వార్ ఫోర్స్,సుందర్‌గఢ్ డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్ (డివి ఎఫ్) భద్రతా సిబ్బంది సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించారు. కాగా ఈ ఉమ్మడి స్పెషల్ ఆపరేషన్ దోచుకున్న 2.5టన్నులకు పైగా పేలుడు పదార్థాలను సోమవారం భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

## అబద్ధాలు చెప్పడంలో రేవంత్ నెంబర్ వన్



**హైదరాబాద్, జూన్,2,తెలంగాణ పత్రిక:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో అగ్రగామిగా నిలిస్తే, అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అగ్రస్థానంలో ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహిళలకు రూ.21 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు సీఎం చేసిన వ్యాఖ్యలను నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. నేడు తెలంగాణ భవన్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు పలు ఆరోపణలు చేశారు. "రేవంత్ రెడ్డి ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? ఒక్క చెరువు అయినా తవ్వారా? రైతుబంధు, రైతుబీమా పథకాలను ఎగ్గొట్టారు.

## గత పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు: కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, జూన్,2,తెలంగాణ పత్రిక:** ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భాజపారాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు."తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ మాది. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది.

## హరీశ్ - ఈటల భేటీపై పక్కా సమాచారం..

### టీపీసీసీ చీఫ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూన్,2,తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుకు టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. సోమవార ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు రావాలా? హరీశ్‌రావుతో ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కంచె చేను మేసినట్లు ప్రభుత్వ ఆస్తులు నాశనం చేశారని ఆరోపించారు. అలాగే హశ్‌రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారని ఆయన మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి భేటీపై పక్కా సమాచారం తమ వద్ద ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు.

## అమెరికా డాలస్‌లో తెలంగాణ ఆవిర్భావ, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు




### ముఖ్య అతిథిగా పాల్గొన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ - మూడేళ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం..

**హైదరాబాద్, జూన్,2,తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒంటిరి పోరాటం చేశారని, ఎన్నో అవమానాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమెరికాలోని డాలస్ నగరంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుక ల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను మహాత్ముడి స్ఫూర్తితో కేసీఆర్ నెరవేర్చారని కొనియాడారు. 2023 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, తెలంగాణ ప్రజల పట్ల తమ ప్రేమ ఏమాత్రం తగ్గలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

### ఈశాన్య రాష్ట్రాల్లో కుంభవృష్టి..

## 34 మంది మృతి



**న్యూఢిల్లీ,జూన్, 02 :** నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సిక్కిం, అస్సాం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాల్యాండ్, మేఘాలయలో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వెల్దుర్తి,జూన్,02 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల వ్యాప్తంగా సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశిల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ బాల లక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఉమాదేవి, శ్రీ శక్తి భవన్ వద్ద డ్వాక్రా మహిళ గ్రూప్ అధ్యక్షురాలు కే రూప, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వద్ద ఎంపీడీవో ఉమాదేవి, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. పలు పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. పలు పార్టీ కార్యాలయాల వద్ద పార్టీ అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. మండల ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచులు



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) జూన్ 2:గతంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ సర్పంచులు వినతి పత్రం అందజేశారు... జిల్లా సర్పంచుల జేఏసి ఆధ్వర్యంలో పెండింగ్ లోఉన్న బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులు కోరారు... చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నట్లు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు... పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తోందని వాపోయారు.... పదవీ కాలం ముగిసి ఏడాదిన్నరైనా పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దారుణమని విచారణ వ్యక్తం చేశారు... తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు.... కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రుక్మోదిన్, హేమలత అరవింద్ రెడ్డి, రాములు, ప్రకాష్, మల్లేశం, రాములు నాయక్, అనిత నర్సింలు, షఫీ, పహిమా తదితరులు ఉన్నారు...

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి జూన్ 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలో. సొసైటీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ. రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయంగా పాలన సాగిస్తున్నదని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదుట, కొత్వాల. జాతీయ పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఒకే దఫా 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధిని చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, బరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్య కిషన్ ,సొసైటీ సీఈఓ జి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆమనగల్లు జూన్ 2 (తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణం స్పందన కోచింగ్ సెంటర్ 2001-2002 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని బి ఎన్ ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి 2001-2002 పూర్వ విద్యార్థులందరూ మరియు ఉపాధ్యాయులు శివలింగం , చాంద్ పాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పదవ తరగతి పాస్ అయి ఇన్ని సంవత్సరాల అనంతరం కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని వారు తెలిపారు. ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికాలను అందజేశారు. పూర్వ విద్యార్థులు ఎర్రవోలు రాజు, నిరంజన్, వసుపుల మల్లేష్, తోట కృష్ణ, కిశోర్, శంకర్, స్వాతి, బ్రహ్మాండ చంద్రకళ, ఉమా, ఇందిరా తదితరులు పాల్గొన్నారు



# ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు - ధైర్యంగా ఎదుర్కోవాలి

### - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు- రిపోర్టర్ రాకేష్, డాక్టర్ వెంకన్న బాబు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే- నాంపల్లి కోర్టు జడ్జి గుబ్బ ప్రభాకర్ గుప్తా, ఇతర ప్రముఖుల పరామర్శ

షాద్‌నగర్, జూన్ 2 (తెలంగాణ పత్రిక): ప్రతిఒక్కరూ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, ఆత్మహత్యలు వాటికి పరిష్కారం కాదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.తాజాగా తండ్రి జయరాజ్‌ను కోల్పోయిన రాజ్ న్యూస్ రిపోర్టర్ రాకేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే నెహ్రూ కాలనీలో పరామర్శించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జర్నలిస్టులు కేపీ, టిడబ్ల్యూజేఎఫ్ నేతలు రాఘవేందర్ గౌడ్, నరేష్, కాంగ్రెస్ నాయకుడు చింది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాకేష్‌ను ఓదార్చిన ఎమ్మెల్యే, "జీవితంలో చావు, పుట్టుకలు సహజం. కుటుంబానికి అండగా నిలవాలి" అని హితవు పలికారు. జయరాజ్ చిత్రపటానికి పుష్పార్చన చేశారు.అలాగే, బాబా కాలనీలో నివాసమున్న ఆంగ్ల దినపత్రిక విలేఖరి డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని ఎమ్మెల్యే శంకర్ పరామర్శించారు. ఇటీవల వెంకన్న బాబు కుమారుడు ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో కుటుంబాన్ని కలిసి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి కోర్టు జడ్జి గుబ్బ ప్రభాకర్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు కేపీ, టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, కాలనీ



సభ్యులు శ్రీశైలం గౌడ్, హెల్త్ శ్రీనివాస్, అడ్వకేట్ బెన్నూరి చంద్రయ్య, ఎస్పీ శివ, నాయకుడు చింది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"ఇతరులతో పోల్చుకోకండి. మనకన్నా లేనివారు ఎంతోమంది ఉన్నారు. జీవితాన్ని అర్థవంతంగా సాగించాలి. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. మానసికంగా క్షీణించకుండా ఉండేందుకు వారితో సమయాన్ని గడపాలి," అని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దేవత సోనియమ్మ

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి జూన్ 2 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని. దమ్మపేట సెంటర్ ఇందిరాగాంధీ విగ్రహానికి. పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ,తెలంగాణ ప్రజల ఆరోగ్య దేవత అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఆధ్వర్యంలో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడే జాతీయ పతాకావిష్కరణ జరిపారు, కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా కొత్వాల, మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించడం వలన కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిసి కూడా తెలంగాణను ఇచ్చిన,సోనియమ్మ, త్యాగశీలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన,సోనియమ్మ,ను కాంగ్రెస్ పార్టీని ప్రజలు కన్నతల్లి ల ఆదరించాలని,కొత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఐ ఎన్ టి యు సి. అధ్యక్షులు ఎస్ ఏ జలీల్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, ఎల్డీఎం. కోఆర్డినేటర్ బద్రి కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, ఎస్టీ సెల్ చైర్మన్ దేవీ లాల్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె.ఆచార్యులు, కందుకూరు రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, కనగాల నారాయణరావు, వై వెంకటేశ్వర్లు, ఎస్కె చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్రావు, సాంబయ్య, మాలోత్ కోటి నాయక్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఎస్ కే భాష, మస్నా శ్రీనివాస్, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, ఎస్కె షఫీ, గణేష్, ఎండి అబ్దుల్లా, ఆటో యూనియన్ నాయకులు చెన్నూరి రాము, అగ్ని మండల భాస్కరరావు, మంద మురళి, ఎస్కె జాకీర్ బాషా, ఎస్కె గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు జాతిపిత మన కేసీఆర్

### తెలంగాణ తెచ్చిన ఘనత ముమ్మాటికీ కెసిఆర్ దే - బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా. రాఘవేంద్రరావు

కొత్తగూడెం ఆర్ సి జూన్ 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలో పలు వార్డులలో జాతీయ జెండా, బిఆర్ఎస్ పార్టీ జండా ఎగరవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అంబుల వేణు, వేముల ప్రసాద్, రుక్వేందర్ బండారి, టీబీజీకేస్ నాయకులు కుసాని వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారుడు హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయుడు, చందు నాయక్, తెలంగాణ సురేష్, నాగబాబు, జానీ, వాసా భారతి, భూలక్ష్మి, నగేష్, నవతన్, గౌస్, కొయ్యడ శీను, సురేందర్, రెడ్డి బ్రదర్స్, కరాటే శీను, రమణ, శివశంకర్, మజీద్, గాదం నాగేందర్, నగేష్, ఆవునురు చంద్రయ్య, తమ్మిశెట్టి అశోక్, అక్బర్, మామిడి శీను, మంజుల, మాధవి, వెంకటేశ్వర్లు, సీతారాములు, కనకయ్య, రామచందర్, బిక్షపతి, రాములు, మూర్తి, లచ్చిరాం, బొట్టు శీను, హైమత్, బొమ్మిడి



రమాకాంత్, బొందుగల శ్రీధర్, వాసు మల్ల గౌతం, కంచర్ల రామారావు, నరకట్ల శేఖర్, నిమ్మల శీను, పిల్లి కుమార్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వ్యవసాయ మార్కెట్లో ఘనంగారాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కోదాడ : జూన్ 02 ( తెలంగాణ పత్రిక )అమరుల త్యాగం మరువలేనిదని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సమయంలో ఎంతోమంది యువకులు మేధావులు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేశారని ఎంతోమంది తీసుకున్నారు వారి త్యాగఫలమే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కోదాడ వ్యవసాయ మార్కెట్లో చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోరాడే సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గడిచిన 10 సంవత్సరాల పాటు పాలించిన కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసి రాష్ట్ర ప్రజల పైన అప్పుల భారం మోపెరన్నారు ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ భవిష్యత్తు తరాల కోసం ఉపయోగపడే విధంగా పాలన కొనసాగిస్తుందన్నారు. కోదాడ హుజూర్ నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఎక్కడ అవినీతి లేకుండా ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ప్రశాంతమైన వాతావరణం ప్రజల జీవించే విధంగా పాలన కొనసాగిస్తూ కోట్ల రూపాయలు వెచ్చించి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్న ఘనత రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసారపురాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కే దక్కుతుందన్నారు. రైతులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్, గ్రేడ్ వన్ సెలక్షన్ సెక్రటరీ రాహుల్, పుల్లారెడ్డి, సత్యంబాబు, మెంబర్స్ వీరబాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సూర్యం, శ్రీను, మనమ్మ , అకౌంటెంట్ శ్రీను సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరావుని మర్యాదాపూర్వకంగా కలిసిన కొప్పుల రమేష్



కొత్తగూడెం ఆర్ సి జూన్ 2 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. ఇల్లందు గెస్ట్ హౌస్ లో. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రగతి మైదానంలో జరుగు ప్రభుత్వ కార్యక్రమానికి అధికారికంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన. అభివృద్ధి దాత అపార భగీరథుడు. రాష్ట్ర వ్యవసాయ సహకార మరియు చేనేత శాఖ మంత్రివర్యులు. గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ని ఇల్లందు గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కలిసి మాట్లాడుతూ. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ అన్నివేళలా పార్టీ అండగా ఉంటుందని. మీరేమీ అధైర్య పడొద్దు. రానున్న రోజుల్లో. కష్టపడ్డ పది కార్యకర్తకు మంచి రోజులు రానున్నాయని. ఆయన అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో. మండల అధ్యక్షులు. బ్లాక్ అధ్యక్షులు. డివిజన్ అధ్యక్షులు. నామినేషన్ చేసుకున్న. వారందరికీ పదవులకు రాకపోయినా. కష్టపడ్డ కార్యకర్తకి. గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుంది. ఆధర్య పడొద్దు. నేనున్నాను. గ్రూపులకు అతీతంగా. పార్టీ మంచి నిర్ణయం తీసుకుంటుందని. తుమ్మల సూచించారు. వారి మాటలకు ఏకీభవించి,వారికి ధన్యవాదాలు తెలిపినారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### వివిధ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 2:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ పార్టీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎండి హమీద్ జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియమ్మని అని అన్నారు రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని మాట్లాడారు బి.ఆర్.ఎస్ పార్టీమండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ జాతీయజెండా ఆవిష్కరించి,పార్టీ జెండాను ఎగురవేశారు ఆయన మాట్లాడుతూ నాటి ఆంధ్రా పాలకుల చేతిలో ఆగమయ్యిన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది విద్యార్థులు ప్రాణ త్యాగం చేశారని,అదే విధంగా రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన ఉద్యమపార్టీ టిఆర్ఎస్ నేత కేసీఆర్ పోరాటాలతో రాష్ట్రం సిద్ధించిందని,తెలంగాణ వచ్చాక రాష్ట్రాన్ని పదేళ్లు అభివృద్ధి చేశారని కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ని మరచి తెలంగాణ ను వెనక్కి తీసుకెళ్తున్నారని మాట్లాడారు మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఇట్టి కార్యక్రమంలో వివిధ పార్టీ ల నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



మందమర్రి టౌన్ జూన్0 2 (తెలంగాణ పత్రిక):మందమర్రి ఏరియా టిబిజికేస్ యూనియన్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన టి బి జి కే ఎస్ సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఓ.రాజశేఖర్, అనంతరం తెలంగాణ అమరవీరులకు జోహార్లు తెలిపి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్న మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు టీ బి జి కె ఎస్ యూనియన్, సెంట్రల్ ఏరియా నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవిత చేతుల మీద అవార్డు అందుకున్న: విజయ్ కుమార్

ఎల్లారెడ్డి, జూన్2(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ యువకెరటలో భాగంగా "సంక్షేమంలో నా తెలంగాణ" శీర్షికకు యువ కెరటం అవార్డును సదాశివనగర్ మండలం వజ్జెపల్లి తండాకు చెందిన మాలోత్ విజయ్ కుమార్ ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రధానం చేశారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ...బంజారా భాషలో స్వరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు వివరించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర యువజన అధ్యక్షులు సంపత్ గౌడ్ ఉన్నారు.

# సంపాదకీయం

## ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ భారత్‌కు నష్టదాయకం

అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్స్‌ల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడించడానికి ఉపయోగపడుతుంది. మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి. వ్యవసాయ మార్కెటిం గ్ జాతీయ విధాన పత్రం కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యూసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి. సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా స్వామినాథన్ కమిషన్ ఏర్పడింది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం. దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, పైనీర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవు తుంది. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం' అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే. చేయడం కోసం గతంలో 13 నెలలు పోరాడి ఎలా రద్దు చేయిం చుకు న్నామో ప్లస్ 50 ధరల కోసం, రుణ విమోచన చట్టం కోసం అంతకన్నా మిన్నగా పోరాడాల్సిన అవసరం ఉంది. అందుకుగాను రైతాంగం, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు సన్నాహం కావాల్సి ఉంది.

## అన్ని రంగాలలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలుస్తుంది

### -జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారుడు కే.కేశవరావు - అమరవీరుల స్థూపం వద్ద నివాళులు-ఘనంగా ఉత్సవాలు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 02 జూన్ : రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (ప్రజా వ్యవహారాలుగౌ? శ్రీ. కే. కేశవరావు జాతీయ జెండాను సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, అడిషనల్ కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పి మహేందర్, గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, ఇతర ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లో లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకుసంతోషిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన



కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మన మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం ప్రింట్%ఁ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్య, వైద్యం తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది భూభారతి, రైతు రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ ఆరు గ్యారెంటీ ల పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలవుతున్నాయన్నారు. ప్రజలు కోరుకునే సంక్షేమం ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యపడుతుంది అన్నారు.నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎఫ్ జోజి, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులే మార్కెట్లకు పునాది..

### - రైతులకు అండగా ఉంటాం- మార్కెట్ వ్యవస్థపై నమ్మకం కలిగేలా కృషి చేస్తాం - దడ్వాయి,హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. - హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఓడితల ప్రణవ్





హుజూరాబాద్ జూన్ 02 (తెలంగాణ పత్రిక) మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకోవ్వున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం జమ్మికుంట పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుం టుందని అన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకున్నామని,ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు. దడ్వాయి,హమాలి వారి విజ్ఞప్తి మేరకు మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు,వారు అడిగిన వాటికి,అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ అన్నట్లు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ అన్నారు.స్వాత్తు కేసీఆర్ కూతురు కవిత చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు.గతంలో ఎన్నికల సమయంలోఅనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ పర్సన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు,సెక్రెటరీ,హమాలీ దడ్వాయి సంఘం అధ్యక్షులు,కాటన్ మిల్ అసోసియేషన్,మాజీ అధ్యక్షులు,జమ్మికుంట పట్టణ,మండల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులకునివాళులు అర్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూన్ 2:కరీంనగర్ లో అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.." శుభకార్యం తలపెట్టినప్పుడు దేవుడిని... తెలంగాణ రాష్ట్రం సంబురాలప్పుడూ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం అని జై తెలంగాణ.. ఇది నినాదం కాదు. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస. ఆంకేకారం.. అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం కూడా. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం.., అజరామరం.. వారి త్యాగం.., వారి త్యాగ స్ఫూర్తి నిరుపమానం. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా... ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారు అన్నారు." నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి" అని విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారు.తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని కేసీఆర్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ.. ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మంది ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారని



ఉద్యమకారులు చెబుతున్నారు. అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం.. విలువైన ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను ఉజ్వలంగా స్మరించుకోవాలి.. బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది . తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో... వారి ఆశయ సాధనకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం. వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా... వీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మా వంతుగా కృషి చేస్తాం అని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, కరీంనగర్ సి పి, మానకొండూరు చొప్పదండి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు

## పోరాటాలతోనే సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం



ఎల్లారెడ్డి, జూన్2(తెలంగాణ పత్రిక):తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా సోమవారం సదాశివనగర్ మండల వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్,తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ గంగాసాగర్,సీఐ కార్యలయ ఆవరణలో సీఐ సంతోష్ కుమార్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రంజిత్,ప్రభుత్వ పాటూ వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. .మండల కేంద్రంలో కాంగ్రెస్,బీజేపీ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పార్టీ నాయకులతో,పంచాయతీ కార్యాలయల ముందు పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగరవేశారు.అనంతరం ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నర్సంపేట డిపో లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు : జెండా ఆవిష్కరించిన డిపో మేనేజర్



నర్సంపేట జూన్ 02 (తెలంగాణపత్రిక) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర మరువలేనిది అని ఎందరో త్యాగాధనుల పోరాటం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలియజేసారు. ఉద్యోగులు మరింత కృషి చేసి డిపో అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్ , ప్రభాకర్ ఎంఫ్, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి సూపర్వైజర్లు, ఆఫీస్ సిబ్బంది, గ్యారేజ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది డిపోఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చర్ల మండల కేంద్రంలో 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చర్ల జూన్ 02 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి జాతీయ పతాకం జండా ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీపీ సీసీ మెంబర్ నల్లపు దుర్గ ప్రసాద్, ఆవుల పుల్లారావు, ఆవుల శ్రీనివాసరావు, పీ ఏ సీ ఎస్ అధ్యక్షులు పరుచూరి రవికుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇరప శ్రీనివాసరావు, మండల మహిళ అధ్యక్షులు మడకం పద్మజ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యామల సీత, కొండేపూడి భాస్కరరావు, విజయ్ నాయుడు, మేడి చర్ల కుమార్, తాటి రామకృష్ణ, చింతూరి రజనీకాంత్, కడేమ్ లోహిత్, కోడిరేక్కల నాగరాజు, పందా శురేష్ కుమార్, గొర్ల మధు, మునిగెల వెంకన్న, పూజారి రమణయ్య, ఇరప సీతారత్నం, గుడపాటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంస పత్రాలు అందజేసినటువంటి ఇరావత్రి అనిల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 02: నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు నిజామాబాద్ పోలీస్ శాఖ లో అత్యుత్తమ సేవ అందించిన అందుకుగాను పోలీసు సిబ్బంది అయినటువంటి 1)జి.చాంద్‌పాష, ఎస్ఐ, సిసిఆర్బి నిజామాబాద్. 2)ఎస్.సత్యం ఎస్సై డిచ్పల్లి పోలీస్ స్టేషన్ వీరికి నేడు పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు టీ.జి.ఎం.డి.సి చైర్మన్, మాజీ శాసనసభ్యులు బాల్కొండ గౌరవనీయులు శ్రీ ఈరావత్రి అనిల్ మరియు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గౌరవనీయులు శ్రీ రాజీవ్ గాంధీ హనుమంతు మరియు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్, చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.

## బిజెపి మండల అధ్యక్షులు రమేష్ కి కుల బంధువుల ఆత్మీయ సన్మానం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక 02 జూన్ :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రమేష్ ను గంభీరావుపేట పట్టణ ముదిరాజ్ సంఘ అధ్యక్షులతో పాటు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ నాకు సన్మానం చేసిన నా కుల బాంధవులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు రాబోవు రోజులలో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పిట్ల నర్సయ్య బాలయ్య పోచయ్య ప్రవీణ్ రాజయ్య శ్రీనివాస్ లక్ష్మణ్ లక్ష్మీ నర్సయ్య దేవేందర్ బాబు నర్సింలు లారెన్స్ వెంకటేష్ అవినాష్ శ్రీనివాస్ హనుమయ్య బాలరాజు నరేష్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు



-రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా

# పాలకుర్తి లో రెండవ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

-ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్





పాలకుర్తి జూన్ 02 ( తెలంగాణ పత్రిక):పాలకుర్తిలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహాన్ని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఇందుకు ముందు రాష్ట్రంలో మొదటి నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. దాని అనంతరం రెండవ విగ్రహాన్ని పాలకుర్తిలో ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది.ఈ విగ్రహం ప్రత్యేకత ఏమిటంటే ఇది తెలంగాణ ఆడబిడ్డను ప్రతిబింబించేలా, ఒక సామాన్య మహిళ రూపంలో రూపొందించబడింది. ఆకుపచ్చ చీరలో, రాష్ట్రాన్ని ప్రతినిధించే పచ్చని పంటలతో అనుబంధంగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిఫలించేలా ఈ విగ్రహాన్ని తయారుచేశారు. ఇది ప్రతి తెలంగాణ వాసిలో గర్వభావాన్ని కలిగించేదిగా ఉంది.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో గొప్పదైన చరిత్ర కలిగినది. తెలంగాణ తల్లి విగ్రహం మన జాతియైన ఆకాంక్షలకు, మన భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. పాలకుర్తిలో ఈ విగ్రహం ఏర్పాటవడం గొప్ప విషయం. ఇక్కడి ప్రజలు గొప్ప చరిత్రను కలిగి ఉన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని పేర్కొన్నారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఈ విగ్రహం స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి ఒక ప్రతీక. తెలంగాణ ఆడబిడ్డ ఎదుగుదలకు ఇది చిహ్నంగా నిలుస్తుంది. పాలకుర్తిలో రెండవ విగ్రహం ఏర్పాటు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను,అని చెప్పారు..ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా మన సంస్కృతి, మన మూలాల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించాం. ఇది కేవలం విగ్రహ ఆవిష్కరణ మాత్రమే కాక, మహిళా శక్తికి అంకితమైన ఘట్టం కూడా, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలతో అలంకరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణ చౌక లో జాతీయ జెండాను ఆవిష్కరించిన చల్మెడ

- తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ.-

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





వేములవాడ, జూన్,2, తెలంగాణ పత్రిక.:తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని, ఆనాడు కెసిఆర్ కొట్లాడి తీసుకువచ్చిన స్వరాష్ట్రంలో పదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఆనాటి రోజులు మళ్ళీ రావాలని కోరుకుంటూ జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత , తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వరాష్ట్రం వస్తేనే మన బ్రతుకులు మారుతాయని భావించి 2001 లో పార్టీ స్థాపించి సుదీర్ఘకాలంగా 13 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ తీసుకవచ్చారన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటామన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలన తర్వాత అబద్ధాల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ప్రజలు మేము మోసపోయామని మళ్లీ ఎన్నికలు వస్తే తెలంగాణ తీసుకువచ్చిన కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, సిరిగిరి చందు, నాయకులు నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, అంజద్ పాషా, చేపూరి రవీందర్, మాడిశెట్టి కృపాల్, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, మల్లేశం, మండల అధ్యక్షులు గోస్కుల రవి, నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, గడ్డం హనుమాన్లు, నాయకులు సుంకపాక రాజు, సత్యం, పోతూ అనిల్ కుమార్, సందీప్, మధు, దేవరాజు, హరీష్, రాకేష్, దిలీప్, సాయి, ఫెరోజ్, అసద్, ఉమర్, రఫీ, మాజీ సర్పంచులు సుమన్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్





తల్లాడ, జూన్ 02, (తెలంగాణ పత్రిక):తల్లాడ మండలం, బిల్లుపాడు గ్రామంలో సోమవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని, జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ మీరందరూ త్వరగా ఇల్లు కట్టుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం మాటలే చెప్పింది గాని చేతుల్లో ఏ పని చేయలేదు అన్నారు. ఒకసారి కాంగ్రెస్ పార్టీ మాట చెప్తే ఆ మాట నిలబెట్టుకుంటుంది అన్నారు. ఇవాళ ఇందిరమ్మ ఇళ్లయితేనేమి, కొత్త రేషన్ కార్డులు అయితేనేమి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అయితేనేమి నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం అయితేనేమి, ఫ్రీ బస్సు అయితేనేమి తెలంగాణ రాష్ట్రరైతాంగానికి రైతు రుణమాఫీ, సన్న ఒడ్లు కు బోనస్ ఇలాంటి అనేకమైన కార్యక్రమాలు చేస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల యొక్క ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతి ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని, ప్రతిపక్ష పార్టీ వారి మాటలు నమ్మి మోసపోవద్దని, ఇంతటి మహోన్నతమైన కార్యక్రమాలను చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద టిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నోట్ బుక్స్ ను అందజేశారు. ఇంతటి కార్యక్రమాన్ని నిర్వహించిన జక్కంపూడి కిషోర్ కి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉన్నత అధికారులు హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్, బిల్లుపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం





కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 2. కోటగిరి మండలంలోని యాద్గార్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి అమ్మవారు పెద్ద పోచమ్మ నల్ల పోచమ్మ ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు గ్రామస్తులు పెద్ద ఎత్తున మహాలక్ష్మి ఆలయానికి చేరుకొని అమ్మవార్లకు సుప్రభాత సేవ నిర్వహించి పంచామృత అభిషేకం విగ్రహములు విగ్రహ మూర్తులకు ప్రాణ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా పూజారి శివశాస్త్రి మాట్లాడుతూ...... గ్రామదేవతలను కొలిచినప్పుడు గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని పంటలు సమృద్ధిగా పండుతాయన్ని అన్నారు. గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మూడు రోజులుగా కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం భాజా భజంత్రీలతో విగ్రహమూర్తుల అట్టహాసంగా నిర్వహించారు.ఊరేగింపు అనంతరం విగ్రహాల ప్రతిష్టాపన, యంత్ర ప్రతిష్టాపన, శిఖర ప్రతిష్టాపన, యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమాలు వేదమంత్రాలతో నిర్వహించారు. సాయంత్రం నూతనంగా నిర్మించిన ఆలయాల శిఖర స్థాపనకు చందాలు ఇచ్చిన గ్రామ ఆడబిడ్డలకు చీర సారెలతో పాటు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూజారి శివ శాస్త్రి మాట్లాడుతూ... నూతనంగా నిర్మించిన ఆలయాలు పూర్తయినందున మూడు గ్రామం లో రోజులపాటు విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా మొదటి రోజున గణపతి పూజ, పుణ్యాహవాచనము, విగ్రహాల ఊరేగింపు, నవగ్రహ పూజ, వాస్తు పూజ, యాగశాల ప్రవేశము, అమ్మవార్లకు జలాధివాసము కార్యక్రమాలు నిర్వహించామన్నారు.రెండవ రోజు విగ్రహమూర్తులకు దాన్యాధివాసము, శయ్యాధివాసము, ఫలాదివాసము కార్యక్రమాలు నిర్వహించారు.మూడవరోజు అమ్మవార్లకు సుప్రభాత సేవ, ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవము, శికర స్థాపన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్కంటి కిష్టయ్య, గడ్డం కృష్ణకుమార్, పాపయ్య,సింపాలం లక్ష్మణ్,ఒడ్డయ్య, మైత్రి సాయిలు, సంగెం లక్ష్మణ్, టాక్లి లాలయ్య, గడ్డం లాలు, ముత్తయ్య, సాయగౌడ్, మహేష్ గౌడ్, దొడ్ల కిష్టయ్య, శ్రీధర్, కాశీరామ్, ప్రశాంత్,బరిశెట్టి ఆంజనేయులు, బోధన్ హన్మంతు, పుల్కాంటి వీరేందర్,భూమేష్, సాయిబాబు, బోధన్ శ్యామ్, బరిశెట్టి శ్రీనివాస్,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆమనగల్లు జూన్ 2 తెలంగాణ పత్రిక:ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేష్,మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల కేంద్ర కూడలిలో మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం స్వరాష్ట్ర సాధనలో ఎందరో అమరవీరుల తమ ప్రాణాలను లెక్క చేయక ఉద్యమానికి ఊపిరిపోసి తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించారని అన్నారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ ఏర్పాటు అని తెలిపారు అనంతరం వృద్ధులకు స్వీట్లు,పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నయ్య, ఎంపీటీసీలు లచ్చిరాం నాయక్, గోపాల్, ప్రియా రమేష్, మంజులా చంద్రమౌళి, పంత్యా నాయక్, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, సులోచనా సాయిలు, బాగ్యమ్మ జంగయ్య, నక్కపోతు యాదయ్య, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, మంగలపల్లి నర్సింహ్మా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్, రామచంద్రయ్య, మహేష్, రమేష్, రవి, కృష్ణ, జంగయ్య, వెంకటేష్, సురేష్, వివిధ గ్రామపార్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి - తాసిల్దార్ గోపాలకృష్ణ



పినపాక, జూన్ 02 (తెలంగాణ పత్రిక)భూభారతి గ్రామసభలను అన్ని గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నామని , ఆ తేదీలను ఖరారు చేసినట్లుగా పినపాక తాసిల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. సోమవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు.భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం - 2025 అమలులో భాగంగా భూభారతి రైతు సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల వారిగా ఈ సదస్సులు నిర్వహిస్తునట్లు తహసిల్దార్ తెలిపారు.భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా జూన్ 3వ తేదీ నుంచి 20 తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు,సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల: బిజూన్ 06 తెలంగాణ పత్రిక:నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణ అధ్యక్షులు కొణతం.నాగిరెడ్డి మరియు మండల అధ్యక్షుడు చింతకుంట్ల. రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు పట్టణ ప్రబారి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి కేసిరెడ్డి శోభారెడ్డి ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో యువత పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో ముందున్నారు. తెలంగాణ సాధనలో ప్రాణాలను సైతం అర్పించిన అమరవీరులు ఎందరో ఉన్నారు. మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి, వేణుగోపాల్ రెడ్డి లాంటి వారు ఒంటిమీద మంటల్లో కాలుతూ జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ స్వరాష్ట్ర సాధన ఎంత ముఖ్యమైనదో దేశమంతా తెలిసేలా చేశారు. అంతేకాకుండా ఆనాడు పార్లమెంట్ లో బిల్లు పెట్టడానికి సుష్మా స్వరాజ్ గారు కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి తెలంగాణ స్వరాష్ట్ర అవశ్యకతను గుర్తు చేశారు తెలంగాణ ఏర్పాటుకు గాను భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని వారి పోరాటంలో చిరస్మరణీయం అందుకే ఆమెను తెలంగాణ చిన్నమ్మ అని పిలుచుకుంటూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,పార్థనబోయిన విజయ్ కుమార్ యాదవ్,జిల్లా నాయకులు తాళ్ల. నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, కాంపెల్లి. నారాయణ రెడ్డి, ఎడ్ల నాగమణి, బైరెడ్డి బక్కి రెడ్డి, అంబటి నాగేశ్వర్ రావు,ప్రధానకార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య,దిద్దకుంట్ల విజయ్ రెడ్డి, కార్యదర్శులు, బుస్సా. విమల, పోలిశెట్టి కిరణ్,శక్తి కేంద్ర ఇంచార్జి బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఆకుల జగతయ్య, నందిపాటి హిందూజ,సీనియర్ నాయకులు పారెపల్లి అశోక్, మెట్టు మధు, తాళ్లూరి రమేష్, నాయకులు సతీష్, కృష్ణవేణి, దేవిరెడ్డి నాగిరెడ్డి, రఘునాద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# దాసరి శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా,



తల్లాడ, జూన్ 02, (తెలంగాణ పత్రిక):తల్లాడ మండల పరిధిలోని, మల్లవరం గ్రామస్తులు ఆంధ్రప్రభ విలేఖరి దాసరి శ్రీను సతీమణి దాసరి శోభారాణి దశదిన కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి దాసరి శ్రీనుని, వారి కుమార్తెలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గంగాధర జూన్ 2 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం లోని మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మట్లాడుతూ స్వరాష్ట్రం సాధన కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాడినా అమరులకు జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బంజారాల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి"- సురేందర్ రాథోడ్



ఎల్లారెడ్డి, జూన్2(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండలం కేంద్రంలో అశోక కళ్యాణమండపంలో మంగళవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బాధ్యనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసే బంజారా సమావేశాన్ని విజయవంతం చేయాలని బంజారా జిల్లా నాయకులు సురేందర్ రాథోడ్ పేర్కొన్నారు.మధ్యాహ్నం రెండు గంటలకు ఏర్పాటు చేసే ఈ సమావేశానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.కావున జిల్లాలోని అన్ని తండాల బంజారా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సౌకర్యాలు కల్పించడం అభినందనీయం

### మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు



రాయికల్ జూన్ 2 (తెలంగాణ ప్రతిక):ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలకు వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కాటి పెల్లి రాంరెడ్డి అందించిన స్టాండ్ ఫ్యాన్,తాటిపాముల వెం కటి కుమారులు అందించిన వీల్ చెర్ ను హాస్పిటల్ కు అందించారు. అనంతరం దాతలను వైద్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి,వైద్యులు వోడ్నాల రజిత,అనిల్, శ్రీకాంత్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ సభ్యులు ఏద్దండి దివాకర్, కట్కాకం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్,బొడగం అంజిరెడ్డి,బెక్కం తిరుపతి,సాంబారు శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా రెవెన్యూ సదస్సులు



మెదక్ జిల్లా చేగుంట మండల జూన్ 3 (తెలంగాణ పత్రిక):చేగుంట మండల ప్రజలకు తెలియచేయునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గౌరవ జిల్లాకలెక్టర్ ఆదేశాను సారం రేపటి నుండి అనగా ఈ నెల 3 వ తేదీ నుండి 20 తేదీ వరకు మండల పరిధిలో అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఆయా గ్రామాలలో రెవెన్యూ సదస్సు నాడు భూమి కి సంబంధించిన సమస్యలు ఉన్న రైతులు, సంబంధిత పత్రాలతో రెవెన్యూ అధికారులకు నివేదించినట్లైతే, అట్టి అర్జిని పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారించుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలియ చేయనైనది. అలాగే గ్రామ స్థాయి అధికారులు, ఆయా గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సు కార్యక్రమంకు తప్పనిసరిగా హాజరు కావాలని కోరడమైనది

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి, జూన్ 2 (తెలంగాణ పత్రిక):తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్, పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరారెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ మాలతి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏ ఈ బిక్షపతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీ ఉమా, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జై జై జై తెలంగాణ

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 2. ఉద్యమకారులు మీడియా ద్వారా మాట్లాడుతూ. నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌరవ డాక్టర్ చీమ శ్రీనివాస్ గారి నాయకత్వాన సాగుతున్న తెలంగాణ ఉద్యమకారుల హక్కుల ఉద్యమం ఆధ్వర్యంలో నేడు రాజీవ్ గాంధీ బొమ్మ సెంటర్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శీలం స్వామి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు, బత్తిని సహదేవ్ గౌరవ సలహాదారు. కదిరేని స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి, ఐటి పాముల పుష్పమ్మ వలిగొండ మండల మహిళా విభాగం అధ్యక్షులు, కొండూరు సత్తయ్య వలిగొండ మండల కోశాధికారి, తెలంగాణ ఉద్యమ కళాకారుల యాదాద్రి భువనగిరి జిల్లా సలహాదారు ఎదురుగట్ల యాదగిరి. పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్యలు మహిళా విభాగం నాయకురాలు శీలం ఇందిర. లింగం మండల కార్యదర్శి. ఎక్కల దేవి శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు. మల్లికార్జున్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ చిలుకూరి సత్తిరెడ్డి తదితర పెద్దలు కాంగ్రెస్ నాయకులంతా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తెలంగాణా ప్రజల విజయం ఎల్లెడలా మారుమ్రోగిన జై తెలంగాణ నినాదం సకల జనులు ఒక్కటై స్వరాష్ట్రం సాధించుకున్న తీవ్రమైన ఉద్విగ్న క్షణాలు తెలంగాణ ఆవిర్భావం జూన్ రెండవ తేదీ వివిధ దశలలో 1969 నుండి 2014వరకు సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ప్రజలు బలిదానాలు చేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది. ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలియజేసింది. ఈ క్రమంలోనే 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును ప్రవేశపెట్టింది. తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది విద్యార్థి యువకులు బలిదానాలు చేసుకొన్నారు. ఈ క్రమంలోనే 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ నూతనంగా అవతరించింది. తెలంగాణ ప్రజలు పోరాడి, తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్నారు. యావత్తు తెలంగాణ సమాజం ఒక్కటై ఆభాల గోపాలం వరకు జై తెలంగాణ నినాదంతో రణ రంగాన్ని గుర్తింపచేసిన ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం. వందలాదిమంది తమ ప్రాణాలను తునప్రాయంగా యెంచి బలిదానాలతో రోజు రోజు జై తెలంగాణ నినాదాన్ని దిక్కులు పీక్కటిల్లేలా చేసింది. త్యాగాలకు వెరవక తెలంగాణ పాఠశాలలు మొదలుకొని, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు రణరంగమైనాయి. రైతాంగరణం, కార్మికుల కదం, నిరుద్యోగుల పోరాటం, మహిళల కడుపుకోత తో తెలంగాణ పల్లెలు తెల్లారి తెలంగాణ రాష్ట్రం పల్లవించింది. నేటికీ తెలంగాణ రాష్ట్రం అనేక విషయాలలో అభివృద్ధి సాధించవలసిన అవసరం మిగిలే ఉన్నది. నీళ్ల నిధులు నియామకాలు ఆనాడు ఏ విధంగా ఉన్నదో నేడు అదే విధంగా ఉన్న పరిస్థితుల్లో విద్యార్థి యువజన నిరుద్యోగులు కొట్టుమిట్టాడుతున్నారు. తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించి, అన్నపానీయాలు మరిచి, ఆత్మ బలిదానాలు చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనకు ముందుండి కొట్లాడిన ఉద్యమకారుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్టుగా ఉన్నది. అందుకనే నేటి తెలంగాణ



గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన నడుస్తున్న ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేస్తున్నది. తక్షణమే ఉద్యమకారుల గుర్తింపుకు రాష్ట్రస్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలు వేసి ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని 12 సంవత్సరాల తెలంగాణ స్వరాష్ట్రంలో ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న ఈ డిమాండ్లను ఆమోదించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేస్తున్నది. ఉద్యమకారులను అన్ని రంగాలలో గుర్తించి 250 గజాల ఇంటి స్థలం. ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్. తదితర ప్రభుత్వ ఆమోదించిన పథకాలను తక్షణమే అమలు చేయాలని మరొకసారి డిమాండ్ చేస్తున్నది. జై తెలంగాణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాఫీలను అందజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి

నర్సంపేట జూన్ 02 (తెలంగాణపత్రిక) రాష్ట్ర అవతరణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. 34గ్రామపంచాయతీల300 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ ఆర్డర్ కాపీలను ముఖ్య అతిథులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు కిరణ్ రెడ్డి మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు మాజీ ఎంపీపి చుక్క రమేష్ బూరుగు రవీందర్ డైరెక్టర్లు హింగ రామారావు అజ్మీర ధన్జనాయక్ క్లస్టర్ ఇన్చార్జీలు ఆవుల నరసింహారెడ్డి రొట్టె రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య పొగాకు వెంకటేశ్వర్లు రాజబాబు రాజేశ్వర చారి పెండ్లి వెంకటేశ్వర్లు మండల మహిళా అధ్యక్షురాలు సాకుబై మహిళా కోఆర్డినేటర్ కోతి మమతా సుజాత శాంత జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పొదిలా నరేష్ బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ కొత్తకొండ రవివర్మ వర్క్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుఖినే నాగరాజు మండల నాయకులు జంగిల్ నాగేష్ ఎర్రాల కమలాకర్ కోరే రాజేష్ మట్ట రమేష్ కోలుగూరి సుమంత్ ప్రదీప్ బండారి ప్రకాష్ జెట్టి ప్రశాంత్ విరాట్ సుఖినే శ్రీను మంద అనిల్ నాగరాజు శ్రీకాంత్ సంతోష్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు



## "నూతన తహసిల్దార్ సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ...



ఎల్లారెడ్డి, జూన్2(తెలంగాణ పత్రిక):తాహసీల్దార్ గా ఆకుల సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దార్ గంగసాగర్ బదిలీపై బీబీపేట్ మండలానికి వెళ్లారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ భూభారతి,ఇతర సర్టిఫికెట్లు,వివిధ అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని చెప్పారు.ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.కాగా డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి,ఆర్ఐ సాహిత్య,సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పెగడపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి టీడబ్ల్యూజేఎఫ్ గుర్తింపు కార్డుల పంపిణీ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 2:తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా సమన్వయ, ఎన్నికలు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్ట్ లకు యూనియన్ గుర్తింపు కార్డులు అందజేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) అనుబంధ పెగడపల్లి మండలం ప్రెస్ క్లబ్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ద్యావర సంజీవ రాజు జిల్లా సమన్వయ కమిటీ నాయకులతో కలిసి జర్నలిస్ట్ ఫెడరేషన్ గుర్తింపు కార్డులను అందజేశారు.ఈసందర్భంగా సంజీవ రాజు మాట్లాడుతూ జర్నలిస్ట్ సభ్యులందరు కలిసికట్టుగా జర్నలిస్టుల హక్కులు,సమస్యలకై జాతీయ స్థాయిలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ చేస్తున్న పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ఆముద లింగారెడ్డి,రాగం రమేష్, రేణికుంట శ్రీనివాస్ యూనియన్ నాయకులు అనంతుల కాంతారావు, మేన్నేని రవీందర్ రావు,మాణిక్యం



గంగాధర్,వీర్ల కిషన్ రావు పెగడపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం శ్రీనివాస్ రెడ్డి, ముల్క రాజేశం తోపాటు మల్యాల మండల పాత్రికేయులు ఉత్తేం మహేష్, దొనకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డి పల్లి లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ మెడికల్ కిట్ల పంపిణీ




ఆమనగల్లు జూన్ 2 (తెలంగాణ పత్రిక):కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి పేదవారు ఆరోగ్యంతో ఉండాలని ఒక గొప్ప సంకల్పంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ హెల్త్ క్యాంపు లు నిర్వహిస్తున్న ఉప్పల వెంకటేష్ మరియు డాక్టర్ అఖిల్, అనిల్ డాక్టర్లుగా ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించే దిశగా ప్రతి గ్రామ గ్రామంలో గర్భంతో ఉన్న స్త్రీలు వారి పిల్లలతో ఆరోగ్యంగా ఉండాలని నిండైన మనసుతో మెడికల్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తూన్నారని తలకొండపల్లి మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ అన్నారు. తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు మెడికల్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, యాదయ్య గౌడ్, మీసాల మధు, పసుల మల్లేష్, తిరుపతయ్య, జైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పబ్బతి మల్లేష్, రమేష్, శీనయ్య, గ్రామ సెక్రెటరీ, స్పెషల్ ఆఫీసర్, ఆశా వర్కర్ లు, గర్భిణీ స్త్రీలు, గ్రామ ప్రజలందరూ తదితరులు పాల్గొన్నారు.బి

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పినపాక, జూన్ 02 (తెలంగాణ పత్రిక)పినపాక మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, రాజకీయ పార్టీ కార్యాలయ వద్ద సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఏడిఏ తాతారావు, ఎంపీడీవో సునీల్ కుమార్, రక్షక బట కార్యాలయంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజ్ కుమార్, తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు రామనాథం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద సతీష్ రెడ్డి వివిధ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీల మండల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా పాఠశాలల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు



## ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు



తుర్కపల్లి, జూన్ 2 (తెలంగాణ పత్రిక):తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో గా పూర్తి అదనపు బాధ్యతలను వెంకటేశ్వర్లు స్వీకరించారు. మే 31న ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పదవీ విరమణ చేసినందున ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ ఉత్తర్వుల మేరకు వెంకటేశ్వర్లు ను మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది సన్మానించారు. అసిస్టెంట్లు సంతోష్, జహంగీర్, ఈసీ యశోద, టి ఏ భాస్కర్, కార్యాలయ సిబ్బంది భాగ్యమ్మ, శ్రీనివాస్, ఇమ్రాన్, శేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

## జమ్మికుంట లో శ్రీ లక్ష్మీనరసింహ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



హుజురాబాద్ జూన్ 02 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలంలో డాక్టర్ కే సురంజన్, డాక్టర్ కే లావణ్య యొక్క, నూతన శ్రీ లక్ష్మీనరసింహ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,, సోమవారం రోజు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధి గా వచ్చిన,, ఒడితల ప్రణవ్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. ఆరోగ్య సేవలను అందించడంలో, డాక్టర్ కే సురంజన్ ముందున్నారని ఈ సందర్భంగా అన్నారు. ప్రజల ఆరోగ్యం సంరక్షణను మెరుగుపరచడానికి చిన్న మరియు మధ్య తరహా వారికి అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడం ఎంతో సంతోషకరం అని వారు తెలిపారు. తదనంతరం డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ.. నేను మధ్యతరగతి కుటుంబంలో నుండి వచ్చిన వాడినే అని, అనారోగ్యం బాగా లేక ఒక ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే,వేల రూపాయలు ఖర్చు అవుతుంది అని అన్నారు. మధ్య తరగతి కుటుంబం పడే కష్టం నాకు తెలుసునని, నా వరకు నా వంతు గా పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిచలని ఆలోచనతో, 30 పడకలతో, అత్యాధునిక సౌకర్యాలతో, హాస్పిటల్ ప్రారంభించడం జరిగింది అని అన్నారు. వైద్యపరంగా ప్రజలకు సేవ చేయడమే మా యొక్క ప్రధాన లక్ష్యం అని డాక్టర్ కె సూరంజాన్ – లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ తో పాటు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు భూ భారతి రెవెన్యూ సదస్సు

మునగాల – ప్రతినిధి, జూన్ 2, (తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులను మండల వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు మండల తహసిల్దార్ రామ కృష్ణ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం పై నేడు కొక్కిరేణి, జూన్ 4 న గణపవరం గ్రామం ,జూన్ 5 న ఆకుపాముల క్లస్టర్ పరిధిలో గల గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు, 6 న బరాకత్ గూడెం క్లస్టర్ గ్రామాల్లో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామ శివారులో భూములు ఉన్న రైతులు ఎలాంటి సమస్యలు .

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



## - వివిధ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండా,పార్టీ జెండాలు ఆవిష్కరణ

వనపర్తి జిల్లా,జూన్2చిన్నంబావి మండల తెలంగాణ పత్రికతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండల కేంద్రంలోని వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి,పార్టీ నాయకులు జాతీయజెండా ఆవిష్కరించి,పార్టీ జెండాను ఎగురవేశారు.అనంతరం ఎంపిపి,జెడ్పిటిసి మాట్లాడుతూ నాటి ఆంధ్రా పాలకుల చేతిలో ఆగమయ్యిన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది విద్యార్థులు ప్రాణ త్యాగం చేశారని,అదే విధంగా రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన ఉద్యమపార్టీ టిఆర్ఎస్ నేత కేసీఆర్ పోరాటాలతో రాష్ట్రం సిద్ధించిందని,తెలంగాణ వచ్చాక రాష్ట్రాన్ని పదేళ్లు అభివృద్ధి చేశారని కానీ నేటి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ని మరచి తెలంగాణ ను వెనక్కి తీసుకెళు _న్నారని మాట్లాడారు.మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయజెండా ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియమ్మ నే అని అన్నారు.సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి,రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని మాట్లాడారు.కార్యక్రమంలో వివిధ పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరచింత ప్రభుత్వ కార్యాలయాలపై రెపరెపలాడిన జాతీయ జెండా



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూన్ 2 అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మున్సిపాలిటీ తాసిల్దార్ పోలీస్ స్టేషన్ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలకు సంబంధించిన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణను దేశంలో అగ్ర స్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపకల్పన

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద
- 1,21,698 మంది రైతుల ఖాతాలో 88 కోట్ల 86 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన 3556 ఎకరాలకు పదివేల చొప్పున పరిహారం జమ
- మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా జిల్లా మహిళలకు 139 కోట్ల 40 లక్షలు ఆదా
- అర్హులందరికీ గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాల అమలు
- యాసంగి లో 812 కోట్ల విలువైన 3 లక్షల 51 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్ల మంజూరు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- ఉగాది నుండి పేద ప్రజలకు రేషన్ ద్వారా తన బియ్యం సరఫరా
- పెద్దపెల్లి జిల్లాలో నూతనంగా 4 వేల 467 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి
- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి
- జిల్లా ఆసుపత్రిలో ఆధునిక సాంకేతికత క్లిష్టమైన సర్జరీలు విజయవంతంగా నిర్వహణ
- రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో 58 కోట్ల పైగా ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తి
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్







పెద్దపల్లి ,ప్రతినిధి జూన్ -02 ( తెలంగాణ పత్రిక) తెలంగాణను దేశంలో అగ్ర స్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపకల్పన చేసి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదఅన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోమవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు,ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 139 కోట్ల 40 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. నాటి నాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుంది, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 17 వేల 856 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సీడీ సోమ్ము జమ చేశామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుంది మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 74 కోట్ల 23 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,187 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. యాసంగి సీజన్ నుంచి పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి పెద్దపల్లి జిల్లాలో 1,21,698 మంది రైతుల ఖాతాలో 88 కోట్ల 86 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని మహిళా కమీషన్ చైర్ పర్సన్ అన్నారు.మార్చ్ ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 3556 ఎకరాలకు పదివేల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 50 వేల 108 మంది రైతుల వద్ద నుండి రూ.812 కోట్ల విలువ గల 3 లక్షల 51 వేల 616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 2923 ఎకరాలలో సాగు చేస్తున్న 1104 మంది రైతులకు కోటి 85 లక్షల సబ్సిడీ అందించామన్నారు.రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో గత సంవత్సరం 58 కోట్ల 43 లక్షలు, పెద్దపల్లి పట్టణంలో 10 కోట్ల విలువ గల అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు. చందంపల్లి రాంపల్లి వద్ద నిర్మించిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామన్నారు. రాజీవ్ ఆరొగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరొగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని , జిల్లాలో 24 వేల 285 మంది రోగులకు 57 కోట్ల 84 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ క్లిష్టమైన సర్జరీ లను విజయవంతంగా నిర్వహిస్తున్నాం. నూతనంగా డిస్ట్రిక్ట్ కేంద్రం ఏర్పాటు చేసి 31 మంది పసిపిల్లలకు గుండె శాస్త్ర చికిత్సలను ఉచితంగా పూర్తి చేశామని, నూతనంగా సైకాలజిస్ట్ డెంటల్ ఆడియో లాజిస్టిక్ కంటి చత్రపతి సంబంధించిన విభాగాలను ప్రారంభించి మెరుగైన సేవలు అందిస్తున్నామని, 2డి ఏకో సేవలు ప్రారంభించామని, 20 పడక లతో నవజాత శిశువుల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసినట్లు మహిళా కమిషన్ చైర్ పర్సన్ తెలిపారు.భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్ , ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని 2724 మంది ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని, వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహించి 3500 పైగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేశామని తెలిపారు.అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం సమీకృత రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లాలోని 3,549 మంది ఎస్సీ విద్యార్థులకు 3 కోట్ల 6 లక్షల రూపాయలు, 310 మంది ఎస్టీ విద్యార్థులకు 85 లక్షలు, 21,882 మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు 31 కోట్ల 98 లక్షలకు పైగా నిధులను విడుదల చేశామన్నారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్లు పంపిణీ చేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టామన్నారు.గత ఏడాది 611 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 41 కోట్ల పెట్టుబడితో 53 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 3 కోట్ల రూపాయల సబ్సిడీతో 51 యూనిట్ లను మంజూరు చేశామని, టీ - ప్రైడ్, టీ - ఐడియా క్రింద 84 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో రైతులకు దయచేసి నా వరి వంగడాలను ( విత్తనాలను) పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్,ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన భూపాలపల్లి ఎమ్మెల్యే

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్,2(తెలంగాణ పత్రిక):ప్రజలంతా కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11 ఏళ్లు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్...ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.. ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.. అనంతరం తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థికవృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో.. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం



భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు..అదేవిధంగా, మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని జెండా వూపి ప్రారంభించిపట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ సింగరేణి ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.





నిర్మల్ జిల్లా:- ప్రతినిధిజూన్ 2 తెలంగాణ పత్రికసోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి, బహుమతులను అందజేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు, కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి అయిన వెలుగుని వీధి దీపాలు...

గుండాల, తెలంగాణ పత్రిక: మండలంలోని తుర్కల శాపురం గ్రామంలో రాత్రి అయినా వెలగని వీధి దీపాలు కారు చీకట్లో కాలం వెళ్లబుచ్చుతున్న కాలనీవాసులు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం. ఉన్నతాధికారుల ఆదేశాలు సైతం లెక్కచేయని వైనం పత్తాలేని పంచాయతీ కార్యదర్శి, పట్టించుకోని అధికారులు. సమస్య పరిష్కరించే వారే లేరా అంటున్నా గ్రామ ప్రజలు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్,2(తెలంగాణ పత్రిక):జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండల కేంద్రము లో పోలీస్ స్టేషన్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై బి అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజలకు తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు
# కాంగ్రెస్ ప్రభుత్వం 2047 విజన్ తో ముందుకెళ్తోంది

### - రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

కామారెడ్డి ,జూన్ 2 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైసింగ్ 2 0 4 7 విజన్ తో ముందుకు సాగుతోంది అన్నారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక సామాజిక పరిపాలన రంగాలలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో ప్రణాళిక రూపొందించుకొని వంతుల వారీగా అభివృద్ధి పనులు చేయడంతో ముందుకు సాగుతున్నామని ఆయన వివరించారు 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలలో కామారెడ్డి జిల్లాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి నా హృదయ పూర్వక నమస్కారాలు.రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి శుభాభినందనలు. ఈ సందర్భంగా ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఈ రోజు మనం ఉత్సాహ పూరిత వాతావరణంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.

### తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు:-

తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది.తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జి పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది.ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది.ఆడబిడ్డలకు అండదండలుఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం, 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది.రైతులకు రుణ విముక్తిదేశ వ్యవసాయ



చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణవిముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణ మాఫీ చేశాం. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతోంది.విశ్వ వేదికపై తెలంగాణ్నతెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించాం. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించాం.్న హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం. ఏఐ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం.కామారెడ్డి జిల్లాలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతి:-ఇందిరా మహిళా శక్తి:- గ్రామీణ ప్రాంతాలలో 12 వేల 905 యూనిట్లను 169 కోట్ల 29 లక్షల రూపాయల పెట్టుబడితో మరియు పట్టణ ప్రాంతాలలో 149 యూనిట్లు 5 కోట్ల 76 లక్షల రూపాయల పెట్టుబడితో వివిధ రకములైనటువంటి వ్యాపార సంస్థలను ప్రారంభించడం జరిగింది. రైతులు:- ప్రస్తుత యాసంగిలో 3 లక్షల 72 వేల 965 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 446 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసి 800 కోట్ల రూపాయలను 71 వేల 745 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగింది.జిల్లాలో మొత్తం 446 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా అందుల ఐకెపి క్రింద, గతంలో 27 కేంద్రాల ద్వారా వరి కొనుగోలు చేపట్టడం జరిగేది కానీ ప్రస్తుత యాసంగి సీజన్ నుండి అట్టి కేంద్రాలను 183 కు పెంచడం జరిగింది. అంట ఐకెపి వరి ధాన్యం సేకరణ కేంద్రాలు 6 శాతం నుండి 41 శాతముకు పెంచడం జరిగింది. దీని వలన మహిళా సంఘాలకు 3 కోట్ల 20 లక్షల రూపాయల లబ్ది చేకూరింది. జిల్లాలో 1 లక్ష 79 వేల 970 మెట్రిక్ టన్నుల సన్న రకం వడ్లను 27 వేల 795 మంది రైతుల నుండి కొనుగోలు చేయటమైనది. వీటికి సంబంధించి 83 కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుంది.రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించుటకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున 4 రైతు వేదికలలో దృశ్య శ్రవణ సౌఖర్యాన్ని కల్పించి 53 శిక్షణ కార్యక్రమములు నిర్వహించడం జరిగింది.జిల్లాలో 480 ఎకరాలలో పంటలు నష్ట పోగా, 493 మంది రైతులకు ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున వారి ఖాతాలలో 48 లక్షల రూపాయలను జమ చేయడం జరిగిందిరైతు ఋుణ మాఫీ:- కామారెడ్డి జిల్లాలో 1 లక్ష 1 వేయి 535 మంది రైతులకు 733 కోట్ల 22 లక్షల రూపాయలను ఋుణ మాఫీ చేయడం జరిగింది. రైతు బీమా:- జిల్లాలో 1 లక్ష 96 వేల



554 మంది రైతులు బీమాకు అర్హత కలిగి ఉన్నారు. ఈ సంవత్సరంలో మరణించిన 1 వేయి 72 మంది రైతులకు గాను 693 మంది రైతుల నామినీల ఖాతాలలో 34 కోట్ల 65 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది.రైతు భరోసా:- రైతు భరోసా సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడం జరిగింది. ప్రస్తుత యాసంగిలో 2 లక్షల 70 వేల రైతుల ఖాతాలలో 216 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది.భూ భారతి:- 2020లో వచ్చిన ధరణి చట్టంలోని లోపాలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణగా భూ భారతి ఆర్ ఓ ఆర్- 2025 చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం నేటి నుండి అమలులోకి వచ్చింది. ఈ చట్టంలోని నిబంధనలు పారదర్శకంగా, సమగ్రంగా భూ వివాదాలకు తావులేకుండా, భూ యజమానుల హక్కులు పూర్తిగా పరిరక్షించడానికి రూపొందించబడ్డాయి. డిజిటల్ మ్యాపింగ్ వ్యవస్థ ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం ద్వారా, భూ భారతి లావాదేవీలను సులభతరం చేసి, సక్రమమైన భూ రికార్డు వ్యవస్థను ఏర్పరచడానికి దోహదం చేస్తుంది. జిల్లాలోని లింగంపేట మండలంను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి 23 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇట్టి రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి భూ సంబంధమైన సమస్యల పరిష్కార నిమిత్తము 4 వేల 225 ధరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఇట్టి ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అన్ని ధరఖాస్తులను పరిష్కరించి, లింగంపేట మండలమును భూ వివాద రహిత మండలముగా చేయటం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు:- జిల్లాలో 11 వేల 153 ఇండ్లు మంజూరు కాగా, 2 వేల 894 ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. అందులో 144 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేయడం జరుగగా, ఇట్టి లబ్దిదారులకు ఇప్పటి వరకు 1 కోటి 9 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.అమృత్ 2.0:- జిల్లాలోని 3 పురపాలక సంఘములలో అమృత్ 2.0 పథకము క్రింద 180 కోట్ల రూపాయలతో చేపట్టబడిన నీటి సరఫరా పనులు పురోగతిలో కలవుపౌర సరఫరా:-జిల్లాలో ప్రస్తుతం ఉన్న 2 లక్షల 56 వేల 732 రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ మాసంలో 5 వేల 571 మెట్రిక్ టన్నులు మరియు మే మాసంలో 5 వేల 787 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయటం జరిగింది. జూన్, జూలై మరియు ఆగష్టు మాసాలకు గాను 17 వేల 711 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయటం ప్రస్తుతం జరుగుచున్నది. 500/- రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం కింద కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 50 వేల 131 మంది వినియోగదారులకు 5 లక్షల 58 వేల 981 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 16 కోట్ల 5 లక్షల రూపాయల సబ్సిడీ అందించిందితెలంగాణ అవతరించిన నాటి నుండి ఎంతో మంది పేదలు నూతన రేషన్ కార్డుల కొరకు ఎదురు చూసినారు. అర్హులైన వారందరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లాలో 3 వేల 889 కొత్త కార్డులను మంజూరు చేయడం జరిగింది. దీని వలన 12 వేల 194 మంది లబ్ధి పొందగలరు. అదేవిధంగా 45 వేల 344 మంది కుటుంబ సభ్యులను వారికి సంబంధించిన రేషన్ కార్డులలో జత చేయడం జరిగింది. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ.యాసంగిలో పండిన జొన్నల కోసం 24 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 30 వేల 202 మెట్రిక్ టన్నుల జొన్నలను రైతుల నుండి కొనుగోలు చేసి, 102 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది. అదే విధంగా 653 మెట్రిక్ టన్నుల పొద్దు తిరుగుడును కొనుగోలు చేసి 5 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగింది.జిల్లాలో గత ఖరీఫ్ సీజన్ లో ఒక లక్ష క్వింటల్లా ప్రత్తిని 5 వేల 67 మంది రైతుల నుండి కొనుగోలు చేసి 74 కోట్ల 72 లక్షల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగింది.చేయూత పథకము:- మన కామారెడ్డి జిల్లాలో అన్ని రకాల పింఛనులు కలిపి 1 లక్ష 62 వేల మంది పింఛను లబ్ధిదారులకు ప్రతి నెల 36 కోట్ల 22 లక్షల రూపాయలు పంపిణీ చేయడము జరుగుచున్నది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం:- కామారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 4 కోట్ల 21 లక్షల 96 వేల "0"టికెట్ల ద్వారా మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా జిల్లాలోని మహిళలకు 137 కోట్ల రూపాయల లబ్ధిచేకూరింది.గృహ జ్యోతి:- ఈ పథకం క్రింద కామారెడ్డి జిల్లాలోని 1 లక్ష 57 వేల 656 మంది వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ని అందించడం జరుగుతుంది. ఇందు కోసం ప్రభుత్వం 5 కోట్ల 68 లక్షల రూపాయలను ప్రతి నెల చెల్లించడం జరుగుచున్నదిఆరోగ్యం మరియురాజీవ్ ఆరోగ్య శ్రీ:- జిల్లాలో గత ఏడాది కాలంలో 17 వేల 611 మంది నిరుపేదలకు శస్త్ర చికిత్సలు మరియు చికిత్స గురించి 42 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగినది.విద్య:- జిల్లాలో జుక్కల్ మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గంలలో 200 కోట్ల రూపాయల చొప్పున "యంగ్ ఇండియా ఇంటెగ్రటెడ్ రెసిడెన్షియల్ స్కూలు" నిర్మాణం కొరకు పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5 లక్షల 30 వేల ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు ఏకరూప దుస్తులను 82 వేల 295 మంది విద్యార్థులకు అందించడం జరుగుతుందిడైట్ మరియు కాస్మోటిక్ చార్జిల పెంపు:- ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు సహాయం చేయడానికి డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మటిక్ చార్జీలను 200 శాతం పెంచుతూ, మెనూ చార్జీలను ఘననీయంగా పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారము అందించడం జరుగుచున్నది. ఈ చార్జీల పెంపు వలన జిల్లాలోని వివిధ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, కళాశాలలలోని 7 వేల 63 మంది విద్యార్థులకు లబ్ధి కలుగుతుంది. వీటి నిర్వహణ గురించి 59 కోట్ల 99 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.పోలీసు శాఖ:- మన జిల్లాను నేర రహిత సమాజముగ మార్చుడానికి పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలతో పాటు మనందరి సహాయ సహకారాలు కూడా తోడు కావాలని ఈ సందర్భముగా కోరుకుంటున్నానుజిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పత్రికా విలేకరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు మీరందరు సహకరిస్తారని ఆశిస్తున్నాను. మరొకసారి జిల్లా ప్రజలందరికి రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

---

## నీటి సమస్య తీర్చాలని జాతీయ జెండా ఆవిష్కరణను అడ్డుకున్న హస్తాల్పూర్ గ్రామస్తులు

### - నాయకుల హామీతో జాతీయ జెండా ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి

వెల్దుర్తి జూన్ 2 తెలంగాణ పత్రికతమ గ్రామానికి తాగునీరు ఐదు రోజులగా రావడంలేదని సోమవారం మండలంలోని హస్సాల్పూర్ గ్రామస్తులు ఆందోళన చేట్టారు.జూన్ 2 రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఎగురవేసిందుకువచ్చిన గ్రామ కార్యదర్శి శివశంకర్ అధికారులను అడ్డుకోన్నారు. గ్రామంలో నెలకొన్న మంచి నీటి సమస్యను పరిష్కరించిన తర్వాతే జెండాను ఎగురవేయాలని కార్యాలయం ముందు బైఠాయించి మహిళలు గ్రామస్తులు ఖాళీ బిందెలతో ధ ర్నా చేశారు.గ్రామంలో ఐదు రోజులుగా మంచినీటి సమస్య నెలకొన్న పట్టించుకునే కరువయ్యారని మండిపడుతూ తాగునీటి సమస్యను పరిష్కరించే వరకు జాతీయజెండాను ఎగుర వేయవద్దంటూ ముందుకేస్తూ జాతీయ జెండా ఆవిష్కరణ నఅడ్డుకోన్నారు.గ్రామకార్యదర్శి శివశంకర్ మాజీ సర్పంచ్ మమత పాండురంగ చారిలుగ్రామస్తులు మహిళలను సముదాయించారు . గ్రామానికి ప్రధానంగా తాగునీటి సమస్య తీర్చేందుకు హల్దీ వాగునుండినీరు సరఫరా చేసేందుకు 20 హెచ్ పి బోరు మోటార్ ఉండగా ఇటీవల కాలంలో నాలుగు ఐదు మార్లు రిపేర్ చేయించామని అయినప్పటికీ నడవడం లేదని తరచూ



క చెడిపోవడం వల్ల కొత్త మోటారు ఏర్పాటుకు అవసరమయ్యే ఖర్చు65 వేల రూపాయలు పంచాయతీలో ఖాతాలో లేవని దీంతో నీటి ఎద్దడి ఏర్పడిందని తెలిపారు.సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ఎస్సైజ్యోతి కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి సుధాకర్ గౌడ్, మహేష్ రెడ్డి నరసింహ రెడ్డిలు అక్కడికి చేరుకొని గ్రామస్తులను మహిళలనుసముదాయించారు.తమకు తాగునీటి సమస్య తీర్చే వరకు జెండాను ఆవిష్కరించవద్దని మొండికేయడంతో సాయంత్రంలోపు బోరు మోటారును ఏర్పాటుచేసి సమస్య తీస్తామని హామీ ఇవ్వడంతో జాతీయ జెండాను పంచాయతీ కార్యదర్శి ఆవిష్కరించారు.

## ఇందిరా భవన్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### - పాల్గొన్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్,మాజీమంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) జూన్ 2ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి, వందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.బీ ఆర్ ఎస్ రెండు దశలు అధికారం చేపట్టినా ఆకాంక్షలు నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిదేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది.మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, ఐదు వందలకే వంట గ్యాస్ సిలిండర్, రైతు రుణ మాఫీ, మహిళా సాధికారికత కోసం ఉచిత వడ్డీ, సన్న రకాలకు ఐదు వందలు రూపాయలు బోనస్ అందిస్తున్నామన్నారు.బీ ఆర్ ఎస్ పాలనలో దశాబ్ద కాలంగా కలగా మారిన రేషన్ కార్డు,కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డు జారీ చేస్తున్నాం.గతంలో ఇచ్చిన దొడ్డురకం బియ్యం స్థానంలో సన్న రకాలబియ్యం అందజేస్తుండడంతో ప్రజలు పూర్తి గా సద్వినియోగం చేసుకుంటున్నారు ధరణి భూ సమస్యల సృష్టికి మూలం అయితే భూ భారతి భూ సమస్యల పరిష్కారానికి మార్గం.గ్రామాల్లో నే ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించేలా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తుండడం తెలంగాణ రాష్ట్ర పట్టుదలకు నిదర్శనం.ధరణి లో పొరపాట్లు జరిగితే



సవరించే అవకాశం లేదు.భూ భారతి లో సమస్యలు పరిష్కరించేలా సవరణ చేపట్టే అవకాశం తో పాటు రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తున్నాం.ఈ ఏడాది రబీ లో నాలుగు లక్షల అరవై వేల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించినం.ఎస్ ఆర్ ఎస్ పి కాల్వలో కలుపు మొక్కలు, పూడిక చేరి చివరి పొలాలకు నీరు చేరక పోవడం తో విద్యుత్ వినియోగం పెరిగి భారంగా మారింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా కాలువల మరమ్మత్తు పనులు చేపట్టలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు.తక్షణమే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టేలా చర్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, అమలు చేసేలా చర్యలు చేపడుతామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - జెండా ఆవిష్కరణ చేసిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్,2(తెలంగాణ పత్రిక):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ పాల్గొని జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ ఆవిష్కరణ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టా దయానంద్ నూతన సాంగ్ లాంచ్..

సత్తుపల్లి, జూన్ 02, (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఆషా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజల్లో వాళ్ళు నిత్యం అందుబాటులో ఉంటున్న కార్యక్రమాలపై టీచర్



సుదీర్, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా ఆధ్వర్యంలో డాక్టర్ ఎమ్మెల్యే మట్టా దంపతులపై నూతన సాంగ్ రచించటం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి పాటలు పాడే గాయకులతో ఈ సాంగ్ రూపొందించటం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు మంచి పాట ను అందించిన టీచర్ సుదీర్ ని, కమల్ పాషా ని మట్టా దంపతులు అభినందించి, వారిని సన్మానించారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### - పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్,ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 2తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో అమరవీరుల పార్క్ లో అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి అనంతరం జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి నివాళులు అర్పించి,జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,ఎస్పీ అశోక్ కుమార్.స్వయం శక్తి సంఘాలకు ముప్పై కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందజేశారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాకు నాలుగు కోట్ల నలభై లక్షల రుణాలు అందజేశారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పోలాస ఆద్వర్యం లో రైతులకు విత్తనాలు అందజేశారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న కళాకారులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత,అర్డివో మధుసూదన్ డిఎస్పీ రఘు చందర్,కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు,జిల్లా అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కేటీఆర్ కి స్వాగతం పలికిన గండ్ర దంపతులు.

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్,2(తెలంగాణ పత్రిక):యునైటెడ్ స్టేట్స్ అమెరికా లోని డల్లాస్ వేదికగా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విచ్చేసిన మాజీ మంత్రి వర్యులు,ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. మరియు వరంగల్ జడ్పీ మాజీ ఛైర్పర్సన్ %డ% భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి మరియు ప్రవాస భారతీయులు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోదాడ : జూన్ 02 (తెలంగాణ పత్రిక ) కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ సోనియాగాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండలం అధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన్న కోటయ్య, అంచురి శ్రీధర్ రెడ్డి, సింగారెడ్డి, హిమ బిందు, సుమన్ రెడ్డి, ఇర్ల నారపరెడ్డి, పాపిశెట్టి సత్యం, ఇర్ల లక్ష్మారెడ్డి, కసాని సత్యం, కొండ నరసింహారావు, కొండ చెనయ్య,మదర్, నాగరాజ్, వెంకటేశ్వర్లు, సయ్యద్ మౌలానా, శశి రెడ్డి, నాగేశ్వరరావు, రాము, శ్రీనివాసరెడ్డి, కరుణాకర్ రెడ్డి, శ్రీను, మన్సూర్,వెంకన్న, రవి, సైదులు, మీరా, పి బుచ్చాలు. బి సత్యం,



వీరబాబు, బి దుర్గయ్య, మౌలానా, నాగిరెడ్డి,చెన్నారెడ్డి, ఖాదర్, సత్యం, బి ప్రసాద్, వెంకన్న, వెంకటేశ్వర్లు, పి నాగరాజ్, పి కిషోర్, జానీ పాషా, జానీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు..

### - జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్.

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్,2 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణములో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్. పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి , ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితవాని , పోక్సో కోర్టు స్పెషల్ పి.పి విష్ణువర్ధన్ రావు , లీగల్ ఎయిడ్ డిఫెన్స్



కౌన్సెల్స్ శ్రీమతి కంప అక్షయ , జి. ప్రియాంక , సీనియర్ న్యాయవాదులు కూనూరి సురేష్ కుమార్ , భూక్యా రమేష్ నాయక్ , సంగేమ్ రవీందర్ , వేశాల రవీందర్ , అశోక్ రెడ్డి , రజినీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

### - వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జాతీయ జెండా ఆవిష్కరణ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,జూన్, 02)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి హార్దిక శు భాకాంక్షలు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని అభివృద్ధి , సంక్షేమం దిశగా పరిగెడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 65 వేల కి పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ ,విద్య,వైద్యం ,



పారిశ్రామిక రంగం,సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో తెలంగాణ ముందుకు దూసుకలేలుతుందని.వ్యసాయ మార్కెట్ పాలకవర్గ కమిటీ అన్నారు, ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చేర్మెన్, వైస్ చేర్మెన్, మార్కెట్ పాలకవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### -శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు..

హుజురాబాద్ జూన్ 02 (తెలంగాణ పత్రిక)ఉద్యమకారుల ఆత్మ బలిదానాల వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ముందు ఈ ఓ సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థాన చైర్మెన్ రామారావు.. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని తెలంగాణ ప్రజల ఆకాంక్ష సరైందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అందరిని ఒప్పించి మెప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని అన్నారు.10 సంవత్సరాలలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేవని,కెసిఆర్ కుటుంబం బాగుపడింది కానీతెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేరు,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందలకు గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్యశ్రీ,10 లక్షల వరకు పెంపు,రైతు రుణ మాఫీ,రైతు బరోసా,సన్న బియ్యం పంపిణీ,భూ భారతి,సుమారు 60,000 వేల ఉద్యోగాలు,ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,రాజీవ్ యువ వికాస క్రింద



యువతి యువకులకు సబ్సిడీ లోన్లు ఈ విధంగా ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలుప్రజాపాలన లో ప్రజలకు అందిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రులు పాటు పడుతున్నారని కొనియాడారు,రాష్ట్రంలోని గ్రామాల్లో,మున్సిపాలిటీలో మౌలిక వసతులు చేపట్టడం కోసం నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు,ఇప్పుడు దొరల పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిషాల పరమేష్, గోలి కిరణ్, కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లేష్, రాజేందర్, రామ్ రెడ్డి, నగేష్, శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్, రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### - జాతీయ జెండా ను ఆవిష్కరించిన బిజెపి నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 02)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి, జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. నాలుగున్నర కోట్ల ప్రజల కలలు సాధికారితమైన రోజు, తొలి, మలి దశల్లో. ఆత్మబలిదానం చేసుకొన్న అమరవీరుల ఆశ నెరవేరిన. నీళ్లు, నిధులు, నియామకాలు అను నినాదం గెలిచిన రోజు.తెలంగాణ కవులు, కళాకారుల ఆశ ఫలించిన సమయం.సబ్బండ వర్గాల కృషి, పసి పిల్లాడి నుండి పండు ముసలి వరకు ఎలుగెత్తి చాటిన స్వరాష్ట్ర ఆకాంక్షల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం మరింత ముందుకు వెళ్లాలని, చైతన్యవంతంగా కొనసాగాలి అని కోరుకుంటూ.



ప్రాంతేతరుడు మోసం చేస్తే పొలిమేర దాకా తరమాలి, ప్రాంతం వాడే మోసం చేస్తే అదే ప్రాంతంలో పాతి పెట్టాలి అన్న ముద్దుబిడ్డ, కాళోజీ, మాటలు యాదిజేసుకుంటూ.లితెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలులిఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం లో పాల్గొన్న తూడి లచ్చన్న

బోయినపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,02) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిఎల్ అధినేత తూడి లచ్చన్న పాల్గొనడం జరిగింది.తూడి లచ్చన్న ను శాల్వ తో సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్ద ప్రసాదలను స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిందం రమేష్, గ్రామ పెద్దలు, యువకులు, మరియు టిఎల్ యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది..



# ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు యూజీసీ ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తి హొదా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 02:తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ప్రముఖ విద్యా సంస్థ ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలకు 2025-26 విద్యా సంవత్సరం నుండి నూతనంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ),న్యూ ఢిల్లీ వారు స్వయం ప్రతిపత్తి హొదాను కల్పించారు.ఈ గుర్తింపు ద్వారా కళాశాల విద్యా ప్రాముఖ్యత, సృజనాత్మకత,సమగ్ర విద్యా అభివృద్ధి దిశగా సాగుతున్న ప్రయాణంలో ఓ కీలక మైలురాయిగా నిలిచింది.స్వయం ప్రతిపత్తిలో,కళాశాలకు స్వంత పాఠ్య ప్రణాళిక రూపొందించుకోవడం,కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం, అధునిక విద్యా అవసరాలు,పరిశ్రమ అవసరాలను ప్రతిబింబించే విధంగా విద్యార్థులను తిర్చిదిద్దడం స్వయంగా కళాశాల పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విదానాలను స్వేచ్ఛగా అమలు చేసే అవకాశం లభిస్తుంది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.ఎం.మరయ్య గౌడ్ మాట్లాడుతూ.. “స్వయం ప్రతిపత్తి హొదా మా గత 33 సం॥ల నిరంతర కృషికి గౌరవ సూచకమే కాక, భవిష్యత్తుకు సంబంధించిన బాధ్యతను సూచిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులలో మెరుగైన నైపుణ్యా కల్పిచడం,జ్ఞానం కల్పించే దిశగా వినియోగించుకుంటాం”



అని గర్వంగా పేర్కొన్నారు.ఈ హొదా కళాశాల స్థిరమైన విద్యా ప్రదర్శన,అధిక నాక్ రేటింగ్ (స్కోరు), పరిపాలన,అధ్యాపక అభివృద్ధిలో నిరూపితమైన ట్రాక్ రికార్డు ఆధారంగా లభించింది కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు యూజీసీ,తెలంగాణ విశ్వ విద్యాలయం,ఈ ప్రయాణంలో మద్దతు ఇచ్చిన అందరు భాగస్వాములకు ఎస్ ఎస్ ఆర్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# అభయాంజనేయ స్వామి విగ్రహా పున: ప్రతిష్టాపన మహొత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్ ,2 (తెలంగాణ పత్రిక):భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం అంకుషాపూర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్టాపన మహొత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం యాగశాల వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అంకుషాపూర్ గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తానని ఈ



సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలు కొనసాగించాలి:బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 02 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ నిజామాబాదు జిల్లా కార్యాలయంలో జాతీయ పతక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి జెండా వందనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దినాన్ని జరుపుకోవడం ప్రతి ఒక్కరికి గౌరవ విషయమన్నారు.రాష్ట్ర ప్రజల ఆశయాలు నెరవేర్చే దిశగా బీజేపీ పార్టీ కృషి చేస్తోందన్నారు.తెలంగాణ కోసం బీజేపీ ముందుకు వస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు బీజేపీ తరఫున ఘన నివాళులు అర్పించారు.వారి త్యాగాలను బీజేపీ ఎప్పటికీ మర్చిపోదని, తెలంగాణ అభివృద్ధి పట్ల పార్టీ పూర్తిగా అంకితమై ఉన్నదని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో సుష్మా స్వరాజ్ పార్లమెంటులో ఇచ్చిన భావోద్వేగ ప్రసంగాన్ని గుర్తుచేసుకుంటే నేటికీ ప్రజల గుండెల్లో ఉన్నాయని అన్నారు.ఆమె నైతిక మద్దతుతోనే బీజేపీ తెలంగాణ ప్రజల పక్షాన నిలిచింది అని తెలిపారు.తెలంగాణ చిన్నమ్మ గా పేరు పొందారు అని అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం నూతన అభివృద్ధి దిశగా సాగిపోతోందని అన్నారు."సబ్కా సాథ్,సబ్కా వికాస్,సబ్కా విశ్వాస్" నినాదంతో మోదీ



అందిస్తున్న కేంద్ర పథకాలను రాష్ట్రంలోని పల్లెల్లోకి,ప్రజలందరికీ చేరవేసేందుకు బీజేపీ కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ,రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, కార్పొరేటర్లు పంచారెడ్డి ప్రవళిక,మాస్టర్ శంకర్,బట్టు రాఘవేందర్,రాంచందర్,మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, కోడూరు నాగరాజు,ఆనంద్ రావు,తారక్ వేణు,బీజేపీ నాయకులు ఓం సింగ్, మల్లేష్ గుప్తా,యాదల నరేష్,అమందు విజయ్ కృష్ణ,చింతకాయల రాజేందర్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన గుర్తుతెలియని వాహనం

తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూన్ -2గుర్తుతెలియని వాహనం ఢీకొని విద్యుత్ స్తంభం విరగడంతో స్తంభం, వైర్లు తెగి పూర్తిగా ధంసమైంది. సోమవారం తల్లాడ ఎస్సార్ పెట్రోల్ బంక్ సమీపంలో కోట మైసమ్మ గ్యాస్ ప్రక్కన విద్యుత్ స్తంభాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొని కింద పడిపోయింది. వైర్లు తెగిన సమయంలో వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రసాద్ సమాచారం అందిన వెంటనే సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేశారు.ఢీకొన్న వాహనం కొరకు సిబ్బంది, సీసీ ఫుటేజ్ ద్వారా వాహనాన్ని గుర్తించేలా అధికారులు చేపడుతున్నాడు.



# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం...





**- అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం.**
**- అమరవీరుల త్యాగాలు మరువలేనివి..**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 02 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు క్యాంపు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు.అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూమొదటగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంతో మంది ప్రాణత్యాగం చేయడం జరిగిందని వారి త్యాగ పాలమే తెలంగాణ రాష్టం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక - ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ఏర్పాటు చేసిన పోస్టర్ ను పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించి నాయకులు, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని అనంతరం మెప్మా ఎస్.ఎస్.హెచ్ సంఘం మహిళలకు 2 కోట్ల 69 లక్షల చెక్కును అందజేశారు..అనంతరం పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,వెంకటేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్, అన్నయ్య గౌడ్,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు,నూగిళ్ల మల్లయ్య,, భూతాగడ్డ సంపత్, సాయద్ మాసర్త్, సందవేణి రాజేందర్, బండారు రామూర్తి, కదర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, బొంకురి అవినాష్, జెగదీష్, శ్రీమ్మన్, సుభాష్, నాదేం, బొడ్డుపల్లి శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఓబీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోదాడ : జూన్ 02 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం కోదాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నయుం మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన ఘనత ఒక్క కేసీఆర్ కి దక్కుతుందని తెలంగాణ చరిత్రలో కేసీఆర్ చేసిన కృషి ఎన్నడు మరువని చరిత్రని అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంతగాని అప్పారావు, ముత్తవరపు రమేష్, జిల్లా బోసు బాబు, మంగళ్ తండా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ధరావత్ వీరు



నాయక్, బాబు రావు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**- ప్రభుత్వ కార్యాలయాలలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూన్ 02 (తెలంగాణ పత్రిక): మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సర్ఫరాజ్ నవాజ్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట రమేష్ అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై అశోక్, అదేవిధంగా మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ



కార్యదర్శుల ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర విశిష్టతను వివరిస్తూ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లలిత, జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**- ఎన్సీపీ (ఎన్డీఏ కూటమి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు**

సత్తుపల్లి, జూన్ 02, (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మీలో ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎన్సీపీ (ఎన్డీఏ కూటమి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు మన సమిష్టి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి - మన చిరకాల స్వప్నం సాకారం కావడం, మన ప్రియమైన రాష్ట్రం ఆవిర్భావం జరుపుకునే రోజు అన్నారు. లెక్కలేనన్ని వ్యక్తుల త్యాగాలను, మన ప్రజల అచంచల స్ఫూర్తిని, తెలంగాణ ప్రత్యేక గుర్తింపు, పురోగతికి మార్గం సుగమం చేసిన అవిశ్రాంత పోరాటాన్ని గుర్తుచేసుకునే రోజు అన్నారు. మనం ఏర్పడినప్పటి నుండి మనం సాధించిన అద్భుతమైన పురోగతిని తిరిగి చూసుకున్నప్పుడు, మనం కూడా కొత్త ఆశ, దృఢ సంకల్పంతో ఎదురుచూద్దాం అన్నారు. తెలంగాణ గొప్ప సంస్కృతి, శక్తివంతమైన సంప్రదాయాలు,



అపారమైన సామర్థ్యం కలిగిన భూమి అని కలిసి, సంపన్నమైన, సమ్మిళితమైన, మొత్తం దేశానికి అభివృద్ధికి దారితీసే రాష్ట్రాన్ని నిర్మించడం కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు. తెలంగాణ స్ఫూర్తి మనల్ని చేయి చేయి కలిపి పనిచేయడానికి, అందరికీ సామరస్యం, పురోగతి మరియు శ్రేయస్సును పెంపొందించడానికి ప్రేరేపిస్తూనే ఉండుగాక అంటూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్,2(తెలంగాణ పత్రిక):తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభాసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి ఆదేశానుసారం,భూపాలపల్లి బి అర్ ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షులు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాని మాజీ ఎం పిపీ బి అర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కల్లెపు రఘుపతి రావు ఆవిష్కరించి, తెలంగాణ గీతాన్ని ఆలపించి, రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కటకం జనార్దన్ మరియు రఘుపతి రావు మాట్లాడుతూ... సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ కి జరుగుతున్న అన్యాయం,వివక్షకి వ్యతిరేకంగా మన నీళ్లు, మన నిధులు,మన నియామకాలు మనకే దక్కాలి అనే నినాదంతో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీ ని స్థాపించి తెలంగాణా రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే సంకల్పంతో 9 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఢిల్లీ పాలకుల మెడలు వంచి 2014 లో తెలంగాణ రాష్ట్ర%శీ% సాధించిన తెలంగాణ బాపు కేసీఆర్ అని అన్నారు.



తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యి దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధిలో, సంక్షేమలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుస లో నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పడానికి గర్విస్తున్నమన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్, పి ఎ సి ఎస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్స్,జిల్లా మరియు అర్బన్ పార్టీ నాయకులు,వార్డ్ అధ్యక్షులు,యువజన, మహిళా,మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురక్షరించుకొనిజాతీయ పతాకాఆవిష్కరణ

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 2 (తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జాతీయ జెండాను జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎ చంద్రశేఖర్ మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ ఏఎంసీ డైరెక్టర్లు కండేం సుజత శేఖర్ ముదిరాజ్ అఖిల్ జఫ్ఫార్ శంకర్ పాటిల్ అంజాద్ నర్సింలు కాంగ్రెస్ నాయకులు ఖాజా భాయ్ నయుంభాయ్ హగ్గెల్లి రాములన్న శుక్లవర్ధన్ రెడ్డి మొయిజ్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ ఐఎన్టియుసి (ఫ్)




రాజ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

# జహీరాబాద్ పట్టణం లోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**- జాతీయ జెండా ను ఆవిష్కరించిన శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు**

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 2 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ఈ సంధ్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగం అజరామరమైనదిఉద్యమానికి ఉద్యమ నాయకుడు కేసీఆర్ స్ఫూర్తిగా నిలిచింది స్వరాష్ట్రంలో సగర్వంగా జీవిస్తున్నామంటే అందుకు అమర వీరుల త్యాగాలే కారణంతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి కౌన్సిలర్ అబ్దుల్లా యువ నాయకులు మిథున్ రాజ్ మాజి మొగుడంపల్లి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్ నాయకులు



బరూర్ దత్తత్రి వెంకట్ సాగర్ దీపక్ సందీప్ నిఖిల్ ప్రశాంత్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సెంటర్ పాయింట్ వద్ద జాతీయ జెండా ను ఆవిష్కరించిన పాండు యాదవ్

**- రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు: పాండు యాదవ్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 02 తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎప్పటికీ మర్చి పోలేని చరిత్ర అన్ని పాండు యాదవ్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బోయిన్ పల్లి సెంటర్ పాయింట్ ఆరోవ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బోర్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి,ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోలు కు నివాళులు అర్పించి, జాతీయ జెండా ను పాండు యాదవ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ, పార్టీనాయకులు,కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పాండు యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు మల్లెలవిశ్వనాథ్,బిఆర్ఎస్




నాయకులు తులసి ప్రకాష్ రావు,చిన్నకృష్ణ,జయరాం, జగదీష్,మల్లేష్,శ్రీనివాస్ యాదవ్,శేఖర్, సుందర్,సిద్దు,మహేష్,భాస్కర్ రెడ్డి,సాయిరెడ్డి రంజిత్,శరత్ తదితరులు పాల్గొన్నారు..

# ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే సాధించుకున్న తెలంగాణ..

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 02.వలిగొండ. అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ వచ్చిందని మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ జగన్నాథ రావు అన్నారు సోమవారం మండల కేంద్రంతో పాటు గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణలు చేశారు ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ జగన్నాథరావు ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసిల్దార్ దశరథ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగులు సబ్బండ వర్గాలు అన్ని వదులుకొని ఉద్యమించాలని గుర్తు చేశారు అమరవీరుల త్యాగం అజరామరమని కొనియాడారు అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమనేది అందరూ గుర్తించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి



జితేందర్ రెడ్డి అగ్రికల్చర్ ఏవో అంజనీదేవి ఎండి నిరంజన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మనోహర్ ఆర్ఐ లు కరుణాకర్ రెడ్డి నాగేష్ వలిగొండ పిఏసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి జక్కజంగారెడ్డి చిలుగూరి సత్తిరెడ్డి మామిడి నరేందర్ రెడ్డి కొండూరు సాయి బత్తిని వరుణ్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ భాష సమ్మర్ క్యాంప్ ముగింపు





## - పాల్గొన్న పీఎం శ్రీ కేవీ ప్రిన్సిపల్ ఆర్. వెంకటేశ్వర రావు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 02 తెలంగాణ పత్రిక : భారతీయ భాష సమ్మర్ క్యాంప్‌ను పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, బేగంపేటలో 2025 మే 23వ తారీఖున ప్రారంభించి,ఏడు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించారు.ఈ క్యాంప్‌ను ప్రిన్సిపల్ ఆర్.వెంకటేశ్వర రావు నేతృత్వంలో నిర్వహించారు.జాతీయ విద్యా విధానం 2020కు అనుగుణంగా ఈ క్యాంప్ లక్ష్యం, విద్యార్థుల్లో బహుభాషా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం.ఈ దిశగా మహారాష్ట్ర,రాష్ట్ర భాష అయిన మరాఠీ భాషను బోధించారు.దీని ద్వారా విద్యార్థులకు భారతదేశ భాషా వైవిధ్యం పట్ల అవగాహన కల్పించారు..ఏడు రోజుల పాటు జరిగిన ఈ శిబిరంలో విద్యార్థులు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.అందులో భాగంగామరాఠీలో గణిత సంఖ్యలు నేర్చడం,సులభమైన మాటల సంభాషణలు, అభ్యసించడం,జానపద గీతాలు,నృత్యాలు అన్వేషించడం,ప్రముఖ వ్యక్తుల జీవితం,స్థానిక ఆహార సంప్రదాయాలపై అవగాహన పొందడం మొదలైనవి ఉన్నాయి. ఈ సందర్భంగా చివరి రోజున తల్లిదండ్రుల సమక్షంలో సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వర రావు విద్యార్థులను ప్రోత్సహించి,ఈ క్యాంప్‌ను ముగించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతీయ భాష సమ్మర్ క్యాంప్ విద్యార్థులలో కొత్త భారత నిర్మాణానికి బహుభాషా సామర్థ్యం ద్వారా తోడ్పడే శక్తిని కలిగించిన ఓ మార్పును తీసుకువచ్చే అనుభవంగా నిలిచింది విద్యార్థులలో మేధాశక్తి పెరుగుతుంది అన్ని ప్రిన్సిపాల్ ఆర్. వెంకటేశ్వరరావు కొనియాడారు.ఈ కార్యక్రమంఉపాధ్యాయులు రేష్మి శర్మ,జ్యోతి,డి.రాము, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాయికోడ్ తెలంగాణ పత్రిక జూన్02 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని హొల్గెర గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ ఓ అంజని దేవి, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ అలాగే ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అఖిలేష్ ఉపాధ్యాయురాలు సౌమ్య మరియు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది.



# మట్టా దయానంద్ చేతుల మీదుగా మోక్షిత పుట్టినరోజు వేడుకలు

కల్లూరు, జూన్ 02, (తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం, పేరువంచ గ్రామానికి చెందిన మట్టా యువసేన సభ్యులు పరిమి భరత్ ముద్దుల కుమార్తె పరిమి మోక్షిత పుట్టినరోజు వేడుకలు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భగత్ సింగ్ యూత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

## - రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుంది...
## - కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా..

కోనరావుపేట జూన్ 2 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి మువ్వన్నెల జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని అభివృద్ధి సంక్షేమం రెండు జోడెద్దుల పరిగెడుతుందని ఫిరోజ్ పాషా కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు నిధులు నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని, నిరుద్యోగులకు పెద్దపీట



వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 65 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ చేసి నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుందని పాష తెలిపారు. ఆది శ్రీనివాస్ నాయకత్వంలో మండలం అభివృద్ధి వైపు బాటలు వేస్తూ, కోనరావుపేట కోనసీమగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు భాషెట్టి నాగరాజు,అజీమ్ పాషా, మందాల లింబయ్య, నాయకులు చేపూరి గంగాధర్, గోట్టే రుక్మిణి, చందనగిరి గోపాల్, బందెల సదానందం, దేవరకొండ నరసింహాచారి,బోయిని దేవరాజు, అవధూత శ్రీధర్, కరెడ్ల రమేష్ రెడ్డి, రాస రవీందర్ రెడ్డి, ముదం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవము



భీమదేవరపల్లి మండల ప్రతినిధి: జూన్ 2, (తెలంగాణ పత్రిక) ములుక నూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో సంఘ అధ్యక్షులు అల్గి రెడ్డి ప్రవీణ్ రెడ్డి జాతీయ



జెండాను, సొసైటీ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు, కార్య వర్గ సభ్యులు, సంఘ సభ్యులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

కోనరావుపేట జూన్ 2 (తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు నాయకులు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మువ్వన్నెల జెండాను ఎగురవేయగా, తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వరలక్ష్మి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి లు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు



పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట జూన్ 02 (తెలంగాణపత్రిక) భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ....నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష అరువది ఏళ్ల ఆరాటం ప్రజల ఆత్మగౌరవ పోరాటం తెలంగాణ అమరవీరుల పోరాటం ఫలితంగా కీర్తిశే,చిన్నమ్మ సుష్మా స్వరాజ్ వంటి ఎందరో మహనీయులు యోగ దానంతో స్వరాష్ట్రమై పులకించిన పుడమి తల్లి నా తెలంగాణ ఎన్నో పోరాటాలు మరెన్నో ప్రాణ త్యాగాలు బతుకు కోసం అలుపెరగక సాగిన సమరంలో శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగం మరెందరో విద్యార్థుల పోరాటంతో అవతరించిన రాష్ట్రం నా తెలంగాణ..తెలంగాణ పోరాటంలో ప్రాణాలు త్యాగం చేసిన వారికి గణ నివాళులర్పిస్తున్నాము నా తెలంగాణ ముద్దుబిడ్డలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు..ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న),శీలం సత్యనారాయణ, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నెక్కొండ మండల



అధ్యక్షులు నాయిని అనూష – అశోక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, జిల్లా యువ మోర్చా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, నూనె రంజిత్,చిలువేరు అన్వేష్, బిజెపి ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత, కందికొండ శ్రీనివాస్, తాళ్లపల్లి రాము, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజ్ కుమార్, బిజెపి కార్యదర్శులు సామల ప్రవీణ్ కుమార్,చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి తౌటమ్ నిశాంత్, బిజెపి నాయకులు ముత్యాల శ్రీనివాస్,రాజు, తప్పెట్ల సతీష్, రాజు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు%ా

# స్వరాష్ట్ర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, గూడూరులో చిట్టే వెంకన్న, కొత్తగూడలో వజ్జా సారయ్య, గంగారం లో జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వారి వారి మండల కేంద్రములలో, జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండలాల నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించినారు. తధానంతరం వారు మాట్లాడుతూ.. జూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం



సాకారం అయిన రోజు. ఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజు, నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం, అలుపెరగని పోరాటాలతో సాధించిన అంతిమ విజయం. అసాధ్యభావనను, సుసాధ్యాం చేసిన శుభదినం. స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనం. తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి కృతజ్ఞతలు తెలుపుతూ.. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా యర్రవరం సొసైటీలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...

కోదాడ : జూన్ 02 (తెలంగాణ పత్రిక ) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా యర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని కార్యాలయం నందు ఆవిష్కరించి మాట్లడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్ర రైతాంగం వ్యవసాయాన్ని ఒక పండుగల చేస్తూ దేశంలోని తెలంగాణ రాష్ట్ర వరి పండించడంలో రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నదని ఆయన వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం ఉధ్యక్షులు కొప్పుల సుబ్బాష్ రెడ్డి మరియు సంఘ డైరెక్టర్ మండాది శీను, అన్నెం రవీందర్ రెడ్డి,




గుగులోతు రవి, వల్లెపు సుదర్శన్ సంఘ రైతులు సంఘ కార్యదర్శి హుస్సేన్ సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సుల నిర్వహణ



పాలకుర్తి జూన్ 2(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 03-06-2025 నుండి 18-06-2025 వరకు పాలకుర్తి మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. పాలకుర్తి మండలంకి సంబంధించిన రెవెన్యూ సదస్సుల షెడ్యూలు పాలకుర్తి తహసిల్దార్ నాగేశ్వరచారి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రచురిస్తారు. భూ సంబందిత సమస్యల పరిష్కారం కొరకు సదస్సు రోజున దరకాస్తులు స్వీకరించడం జరుగుతుంది. మండలంలోని భూ సమస్యలు ఉన్న రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి తహసీల్దార్ కోరడం జరిగింది. ఇట్టి దరకాస్తులు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుంది. కావున రైతులు వారి యొక్క సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడమైనది. రైతులందరూ తమ యొక్క ఆధార్ కార్డు, భూమి వివరాలు సంబంధిత పత్రాలు రెవెన్యూ సదస్సులకు హాజరు కాగలరని పాలకుర్తి తహసీల్దార్ తెలపడం జరిగింది.

# స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మేళలో విశేష స్పందన



రాయికల్ జూన్ 2(తెలంగాణ ప్రతిక): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పట్టణ పేదరిక నిర్మూల సంస్థ(మెప్మా)ఆధ్వర్యంలో స్థానిక స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాగి జావ,జొన్న జావ,మినప వడలు,పచ్చళ్ళు,చీరలు,మగ్గం వర్క్ బ్లౌజ్ పీసెస్,జనరల్ స్టోర్ ఉత్పత్తులు వంటి అనేక వస్తువులుప్రదర్శించబడ్డాయి. ఈ మేళ ద్వారా మహిళల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడే ఉత్పత్తులకు విస్తృతమైన ప్రాధాన్యత లభించింది. స్థానిక ప్రజలు పాల్గొని ఉత్పత్తులను కొనుగోలు చేసి మహిళలకు స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ వెంకటి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, తాజా మాజీ కౌన్సిలర్ మ్యాకల కాంతారావు,మాజీ కో-ఆప్షన్ సభ్యులు పిప్పోజి మహేందర్ బాబు,మెప్మా టిఎంసి శరణ్య,మెప్మా ఆర్పీలు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు



వేములవాడ, జూన్,2, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాష్ట్ర దేవాలయ ధర్మదాయ శాఖ కమిషనర్ కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కుచెల్లించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణమండపములో ఆలయ అర్చకులు కమిషనర్ దంపతులకు వేదోక్త ఆశీర్వాదం అందించగా, అనంతరం ఈ వో కే. వినోద్ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వెంట ఆలయ సిబ్బంది ఉన్నారు.



# ప్రణాళికతో చదవాలి... ఫలితాలు సాధించాలి...!

- విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం
- మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు
- రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. చెన్న అనంతం



రాయికల్ జూన్ 2(తెలంగాణ ప్రతిక):విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్న అనంతం అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం పద్మశాలి కళ్యాణ మండపంలో 2024-25 విద్యా సంవత్సరం ఇటీవల ప్రకటించిన 10వ తరగతి,ఇంటర్మీడియట్, మెడిసిన్, ఇంజనీరింగ్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 72 మంది పద్మశాలి విద్యార్థులను పద్మశాలి,"పోపా" సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహంతో పాటు,ప్రశంస పత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతికహాప్రదర్శనలు అతిథులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగాపలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలనిహాఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పద్మశాలి,"పోపా" సంఘాలను,దాతలు డా. చెన్న అనంతం,మచ్చ గంగాధర్,తాటిపాముల మల్లిఖార్జున్,దాసరి రామస్వామి,దాసరి కృష్ణహరి,మోర హన్మండ్లు,తుమ్మ సదశివ్,ఎలిగ్టెటి రాజకిశోర్,గుట్ట సత్యనారాయణ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పోపా అధ్యక్షులు ఎలిగ్టెటి రాజకిశోర్,గుట్ట సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్,ప్రధానకార్యదర్శి దండె గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కస్తూరి శ్రీధర్, అసోసియేట్ అధ్యక్షులు యం.ఇ.ఒ. శ్రీపతి రాఘవులు,కోరుట్ల హెల్త్ ఆర్గనైజేషన్ సభ్యులు పోపా ఉపాధ్యక్షులు కటుకం భూమేశ్వర్,ఉపాధ్యక్షులు,పోపా మజీ అధ్యక్షులు సింగని రాందాస్, పోపా సభ్యులు చిలివేరి విజయ్, తాటిపాముల రమేష్,పద్మశాలి సేవ సంఘం ప్రధానకార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, మహిళ సంఘం అధ్యక్షురాలు బోగ హన్మక్క తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శం మన ప్రజా ప్రభుత్వం

- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకోవాలి..
- రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య





జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధిజూన్,2 (తెలంగాణ పత్రిక):అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శం మన ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకోవాలని రాష్ట్ర అవతరణ దినోత్సవ ముఖ్య అతిథి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ముఖ్య అతిథి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య పాల్గొన్నారు. ముందుగా జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చం పెట్టి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భూపాలపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ముఖ్య అతిథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ముఖ్య అతిథి మాట్లాడుతూ.. శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవమన్నారు. జై తెలంగాణ.. ఇది నినాదం కాదు.. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస అంతేకాదు.. అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం, అజరామరం.. వారి త్యాగం, వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానం అన్నారు. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారు. నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి అని విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని గత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ, ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మందికి పైగా ఉద్యమకారులు ప్రాణాలర్పించారన్నారు. బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా అమరవీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మనందరం సమిష్టి గా కృషి చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర సాధన కోసం అసలు బాసిన అమరుల కుటుంబ సభ్యులను అతిథిచే శాలువాలు కప్పించి సత్కరించారు. రైతులకు మేలు రకం వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలుతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, అక్కడున్న వారిని ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. భూపాలపల్లి లోని కేజీబీవీ, బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్, సెయింట్ పీటర్స్ హై స్కూల్, సన్ వ్యాలీ హై స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన తెలంగాణ ఉద్యమ గీతాలు సైతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథుల చేతుల మీదుగా చిన్నారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. అనంతరం కలెక్టరేట్ ఐడీవోసీ లో ఏర్పాటు చేసిన హై టీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య.






నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూన్ 2 తెలంగాణ పత్రికజిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా చెర్మెన్ పోలీసులు గౌరవ స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ మాట్లాడుతూ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్మల్ జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండేళ్లునిండాయని, ఈవిశిష్టసందర్భంలో వేడుకలకు విచ్చేసిన జిల్లాప్రజలకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపేరు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్తరేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లపథకం వంటి పథకాల ద్వారా అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం సహాయాన్ని అందిస్తోందని జిల్లా ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించి అలరించారు. ఆతర్వాత విద్యారులకు బహుమతులను అందజేశారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ సహకరంతో రైతులకు విత్తన ఉత్పత్తి కొరకు నాణ్యమైన ఫౌండేషన్ విత్తనాలను ఉచితంగా అందజేశారు. నిర్మల్ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను ఛైర్మెన్, జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేకు కత్తిరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పటిష్టమైన చర్యలుచేపడుతున్నామని తెలిపారు. జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో కళాజాత ప్రదర్శనల ద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు, ఎస్సి, ఎస్టి అట్రాసిటి, బాలల చట్టాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా కళాశాలలు, విద్యాసంస్థలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు తనిఖీల వివరాలను వెల్లడించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..




గజ్వేల్ ప్రతినిధి, జూన్ 02,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ రాంప్రసాద్, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ సుజాత, పంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శి స్వప్న, ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కూరెళ్లి శ్రీనివాస్ రెడ్డి లు జాతీయ జెండా ఎగురవేసి, రాష్ట్ర ఏర్పాటు లో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొద్దుటూరి శ్రీనివాస్, రెడ్డమైన రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్, తూం మహేందర్, ఇండ్ల కనకయ్య, కొంతం కర్ణాకర్, కోల ఉపేందర్, పంచాయతీ కారోబార్ శ్రీధర్ యాదవ్, పంచాయతీ సిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, సపాయి కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి: మంత్రి కోమటిరెడ్డి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 2:**
నల్గొండ జిల్లా సర్వోతోముఖాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పని చేద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలకిచ్చిన సందేశంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది పోరాటాల వల్ల తెలంగాణ సాధించుకోగలిగామని, తాను సైతం తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగిందని, నల్గొండ అంటే నమ్మకానికి ప్రతిరూపమని, పోరాటాల పొద్దుపొడుపు అని, అలాంటి నల్గొండలో పుట్టడం సంతోషమని అన్నారు.ప్రజల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే తెలంగాణ రైజింగ్-2047 పేరున పేదల సంక్షేమం కోసం సమగ్ర పాలసీలను రూపొందించిందని ,ప్రపంచ స్థాయిలో తెలంగాణను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఆడబిడ్డల సంక్షేమంలో భాగంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు నాలుగు కోట్ల అరవై నాలుగు లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా ,203 కోట్ల 78 లక్షల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగిందని,500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పథకం కింద రెండు లక్షల 34994 మంది లబ్ధిదారులకు 6 లక్షల 47 వేల సిలిండర్లు ఇవ్వగా ,ప్రభుత్వం సబ్సిడీ కింద 18 కోట్ల 58 లక్షలు రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. మహిళలకు ఇందిరమ్మ ఇండ్లతోపాటు ,విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా మహిళ శక్తి పథకం కింద జిల్లా కలెక్టర్ కార్యాలయా ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకున్నామని తెలిపారు.
యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలో భాగంగా ,నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని, నల్గొండ, మునుగోడు నియోజక వర్గాలలో ఈ పాఠశాలలకు శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని, భవిత కేంద్రాలలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ఒక కోటి 20 లక్షలు అనుమతులు ఇచ్చామని ,అన్ని పాఠశాలలకు మూడు లక్షల 54 వేల పాఠ్య పుస్తకాలు, 6 లక్షల 20వేల నోట్ పుస్తకాలు ఇచ్చామని ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా జిల్లాలో 19698 గృహాలను కేటాయించి 16,412 గృహాలకు ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగిందని,



మొదటి విడతన 1906 గృహాలు మంజూరు చేయగా 610 గృహాలు గ్రౌండ్ అయ్యా యని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో 24 కోట్ల రూపాయలతో దేశంలో ఎక్కడా లేనివిధంగా క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు.యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని, ఎనిమిది వేల మంది కార్మికులు నిరంతరంగా థర్మల్ పవర్ స్టేషన్ లో పనిచేస్తున్నారని, రెండవ యూనిట్ గతఏడాది డిసెంబర్లో ప్రారంభం కాగా, మిగతా మూడు యూనిట్ల నిర్మాణం పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలనే దృఢ సంకల్పంతో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో 86 కోట్ల 80లక్షల రూపాయలతో 35 ఉపవిద్యుత్ కేంద్రాలు మంజూర య్యాయని వెల్లడించారు.
జిల్లా అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంట సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. బాల భవన్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వివిధరంగాలలో ఉత్తమ సేవలందించిన ఆరుగురికి జిల్లాకలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. అభివృద్ధిని తెలిపే విధంగా శకటాల ప్రదర్శన ,స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.మంక్లాక్ టవర్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాల నుంచి అమరులకు నివాళులర్పించారు.

# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుంది

*- తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ - అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు - మున్సిపల్ సిబ్బందికి ఇన్సూరెన్స్ -బిఎల్ఆర్ ఫౌండేషన్ - జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు*







**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 2:**
మిర్యాలగూడలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి... కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి శాసనసభ్యులు బత్ర లక్ష్మారెడ్డి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పూల మారలు వేసి నివాళులు అర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన సోనియాగాంధీకి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి కళాభారతి వరకు జాతీయ జెండాలు బతుకమ్మలు,బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు... ఈర్యాలీని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ప్రారంభించారు.అనంతరం కళాభారతి వద్ద అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ సమస్యలపై వారి కార్యాచరణపై ఎమ్మెల్యే పవర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావించారు. దశాబ్ద కాలంగా మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి పేరుతో గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు.
తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలుఅస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామన్నారు.ఈ క్రమంలో అభివృద్ధిని ఓర్వలేక...గతంలో జరిగిన అవినీతి వెలుగులోకి వస్తుండటంతో కొందరు పోతున్నారు.పార్టీలకుఅతీతంగా మిర్యాలగూడ అభివృద్ధి కి అందరూ భాగస్వాములు కావాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆధ్వర్యంలో నిర్వహించిన వినూత్న కార్యక్రమం ఈశ్వర బంధం కార్యక్రమం నేటి నుండి ప్రారంభిస్తునట్టు ప్రకటించారు.పత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన
వారి త్యాగాలను స్మరించుకున్నారు... సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరిం చారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మల్టీ పర్పస్ సిబ్బందికి ప్రతీ సంవత్సరం తన సొంత డబ్బుతో బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో హెల్త్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయిస్తానని వారికి చెక్కును అందజేశారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ కోసం నూతనంగా మంజూరైన 12 టాటా ఏసీ వాహనాలను ఆరు ట్రాక్టర్లను మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,
మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ఆమనగల్లు తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, నియోజకవర్గ ప్రజలు, వివిధ పార్టీల నాయకుల,ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు వ్యాపారస్థులు స్వచ్ఛంధ సంస్థల వారు, పలు విభాగాల అధికారులు, ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సుంకాలతో.. ఫార్మా పరిశ్రమకు దెబ్బే..!

న్యూఢిల్లీ : భారతీయ ఔషధాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో దేశంలోని మందుల తయారీదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం మన దేశం నుండి అమెరికాకు ఏటా తొమ్మిది బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఔషధాలు, వ్యాక్సిన్లు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ప్రతీకార సుంకాలు విధిస్తే తమపై పడే ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యాపార వ్యూహాలపై ఔషధ తయారీ సంస్థలు సమీక్షలు జరుపుతు న్నాయి. అమెరికాకు మందులు ఎగుమతి చేయడం ద్వారా తమ ఆదాయాలకు భారీగా గండి పడుతుందని దేశీయ ఫార్మా సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా నుండి దిగుమతి అవుతున్న మందులపై సుంకాలను పూర్తిగా ఎత్తివేయాల ని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. తద్వారా ప్రతీకార చర్యల నుండి తప్పించుకోవచ్చునని భావిస్తున్నాయి.
వచ్చే ఆదాయం స్వల్పమే: భారత్ నుండి దిగుమతి అవుతున్న ఔషధాలపై ప్రస్తుతం అమెరికా ఎలాంటి సుంకాలు విధించడం లేదు. అయితే అక్కడి నుండి దిగుమతి అవుతున్న అనేక మందులపై కేంద్రం 10 శాతం సుంకం వేస్తోంది.
ఉదాహరణకు కొన్ని బ్లడ్ క్యాన్సర్ల చికిత్సకు వాడే టెస్లిస్టామాబ్ ఇంజక్షన్ వంటివి. అమెరికా నుండి ఏటా 800 మిలియన్ డాలర్ల విలువ కలిగిన ఫార్మా ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుం టోందని అంచనా. ఈ ఔషధాలపై సుంకాల రూపంలో ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం యాభై మిలియన్ డాలర్ల లోపే ఉంటోంది. దీనికి భిన్నంగా 2023-24లో అమెరికాకు మన దేశం నుండి 9.7 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఔషధాలు, ఫార్మాస్యూటికల్ ఎగుమతులు జరిగాయి.
అమెరికాకు ఎగుమతి అవుతున్న ఔషధాలలో ఎక్కువ భాగం జనరిక్ మందులే. ఇవి చౌకగా లభిస్తాయి. జనరిక్ మందుల కోసమే అమెరికా ఎక్కువగా మన దేశంపై ఆధారపడుతోంది. ఒకవేళ అమెరికా కనుక ప్రతీకార సుంకాలు విధిస్తే చౌకగా మందులు తయారు చేస్తున్న భారతీయ ఫార్మా కంపెనీలు తీవ్రంగా నష్టపోతాయి. అంతేకాదు అమెరికా ఆరోగ్య వ్యవస్థపై కూడా బాగా ప్రభావం పడుతుంది.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



## ముఖ్య అతిథిగా పాల్గొన్న. జిల్లా కలెక్టర్ జితీస్ వి పాటిల్

కొత్తగూడెం ఆర్ సి జూన్ 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఉదయం 9:15 నిమిషాలకు ఐ డి ఓ సి కార్యాలయం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందరాన్ని స్వీకరించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో మరియు రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం రవాణా శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పశుసంవర్ధక శాఖ, అగ్నిమాపక శాఖ మరియు వైద్యశాఖ లు చేపడుతున్న పలు కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన శకటాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం, విత్తు కొద్దీ పంట అనే నినాదంతో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు వివిధ రకాల విత్తనాలను అందజేశారు. సమరయోధుల ను మంత్రి సన్మానించారు. వివిధ శాఖల వారు చేపడుతున్న కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను కలెక్టర్ మరియు ఎస్పీ పరిశీలించారు. ( ఇందు వెంట మంత్రి గారి సందేశం జతపరచనైనది.) తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండు ఏళ్ళు నిండాయి. ఈరోజు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు శుభాభినందనలు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుంది. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకునేందుకు గర్వ పడుతున్నాను. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా పెద్దలందరికీ... పేరు పేరునా ప్రణామాలు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ –2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రైజింగ్–2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది. ఆడబిడ్డలకు అండదండలు:– ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,



500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది. రైతులకు రుణవిముక్తి, దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం. సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం. భూమి లేని వ్యవసాయ



కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోంది. నిరుపేదలకు సన్నబియ్యం పేదల ఆకలి తీర్చటంతోపాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నాం. ఎస్సీవర్గీకరణతో సామాజిక న్యాయం. సంక్షేమంతోపాటు సామాజికన్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. పారదర్శకంగా కులగణన నిర్వహించి , బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసింది. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాం. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టాం. పాఠశాలల అభివృద్ధికి విద్యాకమీషన్ ఏర్పాటుచేశాం. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం. రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం లక్ష్యం. రాష్ట్రంలో ఇప్పటికే గృహనిర్మాణాల ప్రారంభం. నిర్మాణ దశలను బట్టి లబ్దిదారుల ఖాతాలలో నగదు జమ. చెంచులకు ఇందిరమ్మ ఇళ్ళు గిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10వేల గృహాలు కేటాయింపు చేసాం. గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయానికి "ఇందిర సౌర గిరి జల వికాసం" కార్యక్రమం ప్రారంభం. హైదరాబాద్ కు అంతర్జాతీయ హంగులు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టాం. జీ.హెచ్.ఎం.సి లో కంటోన్మెంట్ విలీనం చేయాలన్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాం. ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలలో సరికొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అభివృద్ధి ప్రణాళికలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా వర్గీకరించాం. అవుటర్ రింగ్ రోడ్డు లోపల నగరాన్ని కోర్ అర్బన్ తెలంగాణ గా, ఔటర్ రింగ్ రోడ్డు– ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణ గా, రీజినల్ రింగ్ రోడ్డు ఆవల ప్రాంతాన్ని రూరల్ తెలంగాణ గా నిర్ణయించాం. వరంగల్ విమానాశ్రయాన్ని సాధించాం. విశ్వ వేదికపై తెలంగాణతెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించాం. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించాం. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం. ఏ 1 గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం. తెలంగాణ రైసింగ్ 2047 నేపథ్యంలో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుటకు పలు అభివృద్ధి కార్యక్రమాలుకు నాంది పలుకుతున్నాము. నీటిపారుదల శాఖ : సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ పనులు పూర్తి అయ్యి 3 పంప్ హౌసులు ప్రారభించండం జరిగింది. ప్రధాన కాలువ నుండి ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదల జరిగినది. ఉప ప్రధాన కాలువ పనుల టెండర్లు జరుగుతున్నవి. ఈ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,57,574 ఎకరముల కొత్త ఆయకట్టుకు మరియు చిన్న నీటి తరహా చెరువుల క్రింద గల 42,935 ఎకరముల స్థిరీకరించుటకు ప్రతిపాదించబడినది. సీతమ్మ సాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్ట్ కొరకు 3123 ఎకరములు భూ సేకరణ పూర్తి అయినది. మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా (పెద్దవాగు, తాలిపేరు, కిన్నెరసాని) 37,060 ఎకరములకు, 2354 చిన్న తరహా నీటిపారుదల వనరులు కలవు వీటి యొక్క ఆయకట్టు 129058 నీటిపారుదల వసతి కల్పించబడుచున్నది. రహదారులు మరియు భవనముల శాఖ : గత ఆర్థిక సంవత్సరంలో 415 కోట్ల రూపాయలతో 108 రహదారుల పనులు చేపట్టగా అందులో 75 పనులు పూర్తికాగా 33 పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో మారుమూల ఉన్న గ్రామీణ ప్రాంతముల అంతర్గత రహదారులు కలుపుతూ 24 రోడ్లు మరియు 18 బ్రిడ్జిలు నిర్మాణ పనులకు 195 కోట్లు మంజూరు కాగా 15 పనులు పూర్తి కాగా 37 పనులు పురోగతిలో ఉన్నాయి. జాతీయ రహదారులు, రైల్వే లైన్లు మరియు విమానాశ్రయ ఏర్పాటు : జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు, పటిష్టమైన రవాణా వ్యవస్థ రూపొందించేందుకు గాను కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట మరియు భద్రాచలం నుండి కాళేశ్వరం వరకు జాతీయ రహదారులు నిర్మాణ పనులు మంజూరు దశలో ఉన్నాయి. పాండురంగాపురం నుండి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ నిర్మాణ పనులు మంజూరు అయినవి దీనిలో భాగంగా మొదటి దశలో పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైన్ పనులను పూర్తి చేయాలని కోరడం జరిగింది. కొత్తగూడెంలో విమానాశ్రయ నిర్మాణానికి ఆమోదం కొరకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నది. విద్యుత్ శాఖ: ప్రజలకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా జిల్లాలో 38.5 కోట్ల నిధులతో 33/11 కె. వి 13 విద్యుత్ ఉప కేంద్రాలు మరియు , 3.67 కోట్ల రూపాయలతో కొత్తగా ఐదు 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేసుకొని వినియోగంలోనికి తీసుకురావడం జరిగింది. 21.5 కోట్ల రూపాయలతో 33 కెవి 20 ఇంటర్ లింక్ లైన్లో పనులు చేపట్టగా అందులో నాలుగు లైన్లో పనులు పూర్తి అయి యోగంలోనికి రావడం జరిగింది మిగిలిన లైన్ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి ఆమోదం : జిల్లా ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా మారుమోగేలా దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు ఆమోదం లభించి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. భూ భారతి చట్టం 2025. రైతులకు మేలు జరిగే విధంగా, ఉన్న ఇబ్బందులు పరిష్కారం చేసేలా భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో అవగాహనా కల్పి, ఒక్క మండలంలో పైలట్ నిర్వహించి, రేపటి నుండి 20 జూన్ వరకు అన్ని మండలాల్లో గ్రామం వారీగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న ఈ జిల్లా లో శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## వేంపల్లి పురాతన శివాలయం లో ప్రతి సోమవారం అన్నదానం



మల్లాపూర్ జూన్ 2 25 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలో గల పురాతన శివాలయంలో సోమవారం భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. మొదటి సోమవారం గ్రామానికి చెందిన ఇస్లావత్ భాస్కర్ –లావణ్య దంపతులు అన్నదానం చేశారు. నేటి నుండి ప్రతి సోమవారం అన్నదానం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు .మొదటిగా అన్నదానం చేయడానికి ముందుకు వచ్చిన ఇస్లావత్ భాస్కర్ లావణ్య దంపతులను కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు. దాతలు ఎవరైనా వుంటే కమిటీ సభ్యులను సంప్రదించగలరని తెలిపారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,జూన్ 2(తెలంగాణ పత్రిక)సుడా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రఫుల్ దేశాయ్,సుడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇందిర్మ ఇండ్లకు భూమిపూజ పాల్గొన్న అధికారులు, నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 02): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సహకారంతో బోయినిపల్లి మండలం దేశాయిపల్లి, కోరేం గ్రామాల్లో ఈ రోజు ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేసిన లబ్ధిదారులు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయశీల, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి, డబ్బు వెంకట్ రెడ్డి,నల్ల మోహన్, ద్యావ మహిపాల్ రెడ్డి,



లక్ష్మ రెడ్డి,బూర్గు మోహన్, జలందర్, జగిరి వెంకటేష్ దండు రవి. ముద్దం వెంకటేష్.మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులు, పాలన అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ వాడకం తగ్గించండి - పర్యావరణాన్ని పరిరక్షించండి

### - ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని

పినపాక,, జూన్ 02 (తెలంగాణ పత్రిక):భావితరాల భవిష్యత్, పర్యావరణానికి హాని కలిగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, తక్కువ మందం కలిగిన సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లకు దూరంగా ఉండాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా ఆమె సిబ్బందితో కలిసి జానంపేట గ్రామ సమీపంలో గల రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ ను తొలగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన కాటన్ బ్యాగులను ఉపయోగించాలని సూచించారు.రీ సైక్లింగ్ చేసే అవకాశం లేని ప్లాస్టిక్‌ను అతిగా వాడకం వల్ల భవిష్యత్‌లో పెను ప్రమాదమే ఎదురవుతుందన్నారు. ప్లాస్టిక్ వల్ల పశువులకు సైతం నష్టం జరుగుతుందన్నారు. అనంతరం ప్లాస్టిక్ నష్టాలు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ ఏడుకొండలు, రామదాస్, వెంకటమ్మ, సురేష్, ఎఫ్బిఓ లు పిచ్చయ్య, శ్యాం కుమార్, రాజేష్, రవీందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



కరీంనగర్ టౌన్,జూన్ 2(తెలంగాణ పత్రిక)కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్., కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం (సిపిఓ) వద్ద ఏసిపి (సీసీఆర్బి) జి.విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పతాకావిష్కరణ అనంతరం గౌరవ వందనాలు స్వీకరించి, కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులతోపాటు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–జూన్ 02 :–తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆనాడు కేసీఆర్ గారు కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి పోరాటానికి సిద్ధమయ్యారు. 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి ఉద్యమాన్ని నడిపించి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో నినాదంతో 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత జూన్ 2 2014 న స్వరాష్ట్రం సాధించబడిందని అన్నారు. సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా 10 సంవత్సరాలు అభివృద్ధి సాగిందని కానీ ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీహెచ్సీ కి కుర్చీలు అందజేత...




మఠంపల్లి, జూన్ 2(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 27 వేల రూపాయల విలువైన 34 కుర్చీలు దాతలు అందజేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పలనాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన డాక్టర్ జిల్లపల్లి నాసరయ్య దొండపాడు గ్రామానికి చెందిన ఎర్రపాటి పుల్లయ్య ఉషాదంపతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది. వచ్చిన ప్రజలు ఉపయోగించుకునేందుకు కుర్చీలను బహుకరించినట్లు తెలిపారు అంతేకాకుండా వారు అనేక కుటుంబాలకు ఉచిత విద్యా వైద్యం కూడా అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి నాగార్జున సిమెంట్స్ సి ఎం ఓ డాక్టర్ శ్రీహరి రావు. డి శ్రీనివాసరావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సురక్ష సమితి అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 2:తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్బంగా జగిత్యాల తహసిల్ చౌరస్తాలో సోమవారం మధ్యాహ్నం పన్నెండు గంటలకు అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తూ వారి త్యాగాలు మరువలేనివని, అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడినది తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. జాతీయ జెండాలను పట్టుకోని జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు భారత్ సురక్ష సమితి నాయకులు. ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిల్లెం బల్లెం అంటూ డోలుకొట్టిన జారే

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 2 (తెలంగాణ పత్రిక) : అన్నపురెడ్డిపల్లి : డిల్లెం బల్లెం అంటూ ముడు రోజులు ఎంతో ఉత్సాహంగా గ్రామంలో కురుమలు మహా జాతర నిర్వహించారు. మండల పరిధిలోని రాజపురం గ్రామంలో కురుమలు ఆరాధ్య దైవం అయిన నూతన బీరప్ప దేవాలయంలో శనివారం మైలాపట్నం,ఆదివారం నూతన విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం సోమవారం విగ్రహ ప్రతిష్ట అనంతరం బీరప్ప,కామరతి కళ్యాణ మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. సోమవారం విగ్రహ ప్రతిష్ట కళ్యాణం సందర్భంగా అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆలయం వద్దకు రావడంతో కురుమలు బీరడోలు వేసుకొని మేళం వాయించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కోలాటం వేస్తున్న మహిళలు దగ్గరకు వెళ్ళి చిన్నారులతో కలసి కోలాటం ఆడినారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 5000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సదాశివపేట, జూన్ 2, (తెలంగాణ పత్రిక ) సోమవారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సదాశివపేట అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ స్టేషన్ బిక్షపతి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో త్యాగమూర్తుల యొక్క త్యాగ ఫలితం నేడు మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది అన్నారు, ప్రత్యేక రాష్ట్రం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి ఈనెల మూడు నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు :వెల్దుర్తి మండల తాసిల్దార్ బాల లక్ష్మి



వెల్దుర్తి,జూన్,02 (తెలంగాణ పత్రిక): భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ బాలలక్ష్మి తెలిపారు. వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల మూడు నుండి 20వ తేదీ వరకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. భూ సమస్యలు ఉంటే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు మొదటి రోజు ధర్మారం, పెద్దాపూర్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారుఆర్ఐ నర్సింగ్ యాదవ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# జెండా ఆవిష్కరణలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య వివాదం

### రాజకీయ పరిణామాల వల్ల జెండా ఆవిష్కరణ 2 గంటలు ఆలస్యం



నార్సింగి జూన్ 02 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని నర్సంపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ విషయమై కాంగ్రెస్, బీఆర్ఎస్ పక్షాల మధ్య వాగ్విదాం చోటు చేసుకుంది. జెండా గతం నుంచి భవనంపై ఎగుర వేసామని ఈ సంవత్సరం కూడా అలాగే చేస్తామని బీఆర్ఎస్ పక్షం,భవనం ముందు భాగం లో భూమిపై ఎగుర వేయాలని,లేక పోతే కార్యక్రమాన్ని బాయ్ కాట్ చేస్తామని కాంగ్రెస్ పక్షం వారు పట్టు పట్టడంతో ఇరు పక్షాల మధ్య వివాదం చోటు చేసుకుంది. జెండా ఆవిష్కరణ 8:30 కు చేయాలని అనుకున్నా రాజకీయ పరిణామాల వల్ల జెండా ఆవిష్కరణ జరగలేదు. పంచాయితీ కార్యదర్శి యాదగిరి కార్యక్రమాన్ని సజావుగా సాగించడానికి పై అధికారుల తో సంప్రదింపులు జరిపి ఇరు పక్షాలకు సముదాయించడానికి ప్రయత్నించినా వారు ఒప్పుకోలేదు. జెండా ఆవిష్కరణ కోసం వచ్చిన పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయురాలు పాఠశాలలు తీసుకుని వెళ్ళిపోయారు. చివరకు గ్రామ ప్రత్యేక అధికారి మిషన్ భగీరథ ఏ.ఈ స్వప్న పంచాయితీ కార్యాలయానికి చేరుకుని ఇరు పక్షాల నేతలతో చర్చలు జరిపారు. నూతన పంచాయితీ భవనం నిర్మాణం సమయంలోనే అధికారుల ఆదేశానుసారం జెండా దిమ్మె భవనం పై నిర్మించారని,అప్పటి నుంచి ప్రతిసారి అక్కడే జెండా ఎగుర వేస్తున్నారని, అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇది కేవలం తాము అధికార పార్టీ లో ఉన్నామని తమ ఉనికిని నిరూపించేందుకు చేస్తున్న ప్రయత్నమేనని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకుడు సత్యం తన మాటను అధికారికి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్,పార్టీ మండల మైనారిటీ అధ్యక్షుడు రఫీక్ తమ మాటను తెలుపుతూ జెండా భవనం పైన ఎగుర వేయడం వల్ల ఆసక్తి ఉన్నా పెద్ద వయస్సు వారు కార్యక్రమంలో పాల్గొన లేక పోతున్నారని,జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడే జెండా దిమ్మెను భవనం పై నుంచి తొలగించి,కింద భవనం ఆవరణలో ఏర్పాటు చేయాలని కోరామని,తిరిగి ఆదివారం జూన్ 1 న ఏ విషయాన్ని మళ్ళీ గుర్తు చేశామని కానీ కార్యదర్శి తమ మాటను ఖాతరు చేయకుండా మళ్ళీ భవనం పైనే ఏర్పాటు చేశారని మండి పడ్డారు. ఇరు పక్షాల వాదన విన్న ప్రత్యేక అధికారి ప్రస్తుతానికి జెండా ను భవనం పై ఏర్పాటు చేయడం జరిగిపోయిందని, జెండా ఎగురవేయకుండ అక్కడి నుంచి తొలగించడం భావ్యం కాదని,చట్టం కూడా అలా చేయడానికి ఒప్పుకోదని ఈ సారి పైనే ఎగుర వేద్దామని సర్ది చెప్పడానికి ప్రయత్నించారు. తాము చట్టం ఎలా చెబితే అలా చేస్తామని ఎవరి పక్షాన ఉండమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒప్పుకోకుండా కార్యక్రమాన్ని బాయి కాట్ చేయడం తో 8:30 కు ఎగురవేయాల్సిన జెండాను ఎట్టకేలకు 10:30 కు పంచాయతీ కార్యదర్శి యాదగిరి ఎగురవేశారు. జాతీయ జెండా ఎగురవేయడం విషయంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల పై విస్మయాన్ని వ్యక్తం చేశారు.

## రపాలక సంఘం అధ్వర్యంలో భారి ర్యాలి.

# పారిశుధ్య కార్మికులకు అప్రోన్స్ పంపిణి..






హుజురాబాద్ జూన్ 02 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘంలోని మెప్మా, పరిశుద్య కార్మికులతో భారి ర్యాలి నిర్వహించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పుర విధుల గుండా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 151 మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఒక మార్పు.. అభివృద్ధి వైపు మలుపు అనే నినాదంతో పట్టణంలోని ప్రతి పౌరుడు, మెప్మా మహిళల సహకారంతో అభివృద్ధి వైపు ముందడుగు వేస్తుందని, అభివృద్ధికి పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ పిలుపునిచ్చారు. 100రోజుల ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు అప్రోన్స్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, దీపిక, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అస్సిస్టెంట్ వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందం, మునిసిపల్, మెప్మా సిబ్బంది పలువురు పాల్గొన్నారు

## అమరుల ఆశయాలకు

# అనుగుణంగా కాంగ్రెస్ పాలన

### - రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్ టౌన్,జూన్2(తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు మనమంతా పునరంకితం కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్.ఎం.డీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ యువకులు, ఉద్యమకారుల అమరత్వంతో సిద్ధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినాన అమరులైన పోరాట యోధులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని అప్రజాస్వామికవాదుల చేతుల్లో పెట్టకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్ పార్టీ చేతుల్లో పెట్టి నియంతృత్వాన్ని పారద్రోలిన తెలంగాణ ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్లాలని, ప్రజల ఆశలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, అలువాల కోటి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పడాల శంకరయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, రాములు యాదవ్, పోలు రాము,రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి,తమ్మనవేణి రమేశ్ యాదవ్, అట్ల అనిల్, ఓదెలు, శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, వంగల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాఫీలను అందజేసిన

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి



నర్సంపేట జూన్ 02 (తెలంగాణపత్రిక) రాష్ట్ర అవతరణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. 34గ్రామపంచాయతీల300 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ ఆర్డర్ కాపీలను ముఖ్య అతిథులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు కిరణ్ రెడ్డి మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు మాజీ ఎంపిపి చుక్క రమేష్ బూరుగు రవీందర్ డైరెక్టర్లు హింగ రామారావు అజ్మీర ధన్జనాయక్ క్లస్టర్ ఇన్చార్జీలు ఆవుల నరసింహారెడ్డి రొట్టె రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య పొగాకు వెంకటేశ్వర్లు రాజబాబు రాజేశ్వర చారి పెండ్లి వెంకటేశ్వర్లు మండల మహిళా అధ్యక్షురాలు సాకుబై మహిళా కోఆర్డినేటర్ కోతి మమతా సుజాత శాంతజిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పొదిలా నరేష్ బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ కొత్తకొండ రవివర్మ వర్క్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుఖినే నాగరాజు మండల నాయకులు జంగిల్ నాగేష్ ఎర్రాల కమలాకర్ కోరే రాజేష్ మట్ట రమేష్ కోలుగూరి సుమంత్ ప్రదీప్ బండారి ప్రకాష్ జెట్టి ప్రశాంత్ విరాట్ సుఖీనే శ్రీను మంద అనిల్ నాగరాజు శ్రీకాంత్ సంతోష్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైనతూడి లచ్చన్న



కోడిమ్యాల జూన్ 2 (తెలంగాణ పత్రిక) : కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో సోమవారం రాయవేణి శ్రీనివాస్ ల నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు తూడి లచ్చన్న హాజరు కావడానికి నాచుపల్లి గ్రామానికి వెళ్తు అదే గ్రామానికి చెందిన వికలాంగులు రాయవేణి సత్తయ్య దంపతులకి జీవనోపాధి కి కష్టంగా ఉందని తూడి లచ్చన్న కు తెలుపగా గత సంవత్సరం స్వయం ఉపాధి కొరకు ఒక టెలను చేపించి అందులో షాప్ పెట్టించడం జరిగింది. సోమవారం నాచుపల్లి గ్రామానికి వెళ్లడంతో మార్గ మధ్యం లో వారినీ కలిసి పరామర్శించి వారి బాగోగులు తెలుసుకోన్నారు. తనకు బ్రతుకు దెరువు కోసం ఉపాధి కల్పించిన తూడి లచ్చన్న చేసిన సహాయానికి భార్య భర్తలు ఇద్దరు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ స్వర్ణలత-రాజనర్సింగరావు , గ్రామ యువకులు, టిఎల్ యువసేన,పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మల్లాపూర్ జూన్ 2, (తెలంగాణ పత్రిక ) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెంకటరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో త్యాగమూర్తుల యొక్క త్యాగ ఫలితం నేడు మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది అన్నారు, ప్రత్యేక రాష్ట్రం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు

## కోరుట్ల కోర్టు లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం




కోరుట్ల,తెలంగాణ పత్రిక జూన్ 2.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల కోర్టు ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి అరుణ్ కుమార్ మాట్లాడుతూ %-% "తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరుల త్యాగాలు, సబ్బండ వర్గాల కృషి కారణమయ్యాయి. ఈ రాష్ట్ర ఫలాలను ప్రతీ పౌరుడూ అనుభవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని అభిప్రాయపడ్డారు. తదనంతరం కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ "తెలంగాణ తొలి , మలి ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ,కళాకారులు, న్యాయవాదులు, ప్రజాస్వామిక వేత్తల పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగిందని" గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీలు ఎండీ ఫసియుద్దీన్, సుతారి నవీన్, లేడీ రిప్రెసెంటేటివ్ అంబల్ల నాగ నిర్మల, లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్,సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కడకుంట్ల సదాశివ రాజు, గోనె సదానంద్ నేత,జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రాసాభక్తుల రాజశేఖర్,ఊరడి నరేందర్, సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

నార్సింగి జూన్ 02 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ అహ్మద్ మొయినుద్దీన్,తహశీల్దార్ షేక్ కరీం,ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి,మండలం లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుందిని అన్నారు. అనంతరం మండల ప్రజలకు అధికారులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# మెట్ పల్లి మున్సిపాలిటీ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం







మెట్టుపల్లి, జూన్, 02 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది. అనంతరం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు జరిగే 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఇందులో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందరికి నూతన ఆప్రాన్ లను పంపిణీ చేసి అలాగే మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పుర ప్రముఖులు మరియు పట్టణ ప్రజలు అందరితో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేసి కమిషనర్ గారి ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికా విజయానికి ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. .

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండో విడత దోస్త్ అడ్మిషన్లు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 2రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మే 30 నుండి జూన్ 8 వరకు రెండో విడత దోస్త్ ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.విజయలక్ష్మి తెలిపారు. కొత్త కోర్సులో భాగంగా బీకాం డిఎఫ్ఎస్ఐ (ఏఈడిపి)లో 60 సీట్లు మంజూరు చేయడమైనది బిఏ లో హెచ్ఈపి, హెచ్ఈపి సిఏ, బికం, సిఏ బీఎస్సీ ఎంపీసీ,ఎంపీసీఎస్ (ఫిజికల్ సైన్స్) మరియు బీ. జెడ్. సి ,బి. జెడ్.సి. ఎస్. మొదలగు కోర్సులు అందుబాటులో ఉన్నాయి అని పేర్కొన్నారు.దోస్త్ ఆన్లైన్ రిజిస్టర్ జూన్ 8 వరకు చేసుకొని గంభీరావుపేట డిగ్రీ కళాశాలకు మొదటి ఆప్షన్లను ఇవ్వాలని కోరారు,అడ్మిషన్ లో ఏదైనా సందేహాలు ఉంటే డిగ్రీ కళాశాల గంభీరావుపేటలోని హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా 9492556586 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీలో ర్యాలీ




సంగారెడ్డి జూన్ 2 (తెలంగాణ పత్రిక )న్యూస్ ప్రతినిధి :100 రోజుల కార్యక్రమం అమల్లో భాగంగా సంగారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయం నుంచి లైబ్రరీ వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ ప్రసాద్ చవాన్ మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుద్ధం మెరుగుపరిచేందుకు 100 రోజు లా కార్యక్రమాన్ని మెరుగు మరిచేందుకు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.. సంగారెడ్డి మున్సిపాలిటీలో ప్రతి వార్డులో చెత్తాచెదారం లేకుండా చేస్తున్నటువంటి మున్సిపాలిటీ సిబ్బందిని ఎవరు వేధించరాదని మర్యాదపూర్వకంగా అందరం పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు వందరోజుల ర్యాలీలో ఎక్కడ చెత్త కనిపించినా ఎక్కడ మున్సిపాలిటీ పరిధిలో కనిపించిన చెత్తాచెదారాన్ని మొత్తం తొలగించడం జరుగుతుందని శవం తెలపడం జరిగినది..

# మల్లాపూర్ లో వైభవంగా తెలంగాణ ఆవిర్భా దినోత్సవ వేడుకలు

మల్లాపూర్ జూన్ 2,(తెలంగాణ పత్రిక) : మల్లాపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూనిరంతరంఉద్యమాలతో అనేక ఆంక్షలతో తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 02 ఏర్పడిందని, రాష్ట్రము ఏర్పడి 2025 జూన్ రెండు కు 10 సంవత్సరాలు, పూర్తి చేసుకుని 11 వ సంవత్సరం అడుగు పెడుతున్న ప్రజల ఆకాంక్షను అనుగుణంగా పాలన సాగాలని ప్రజాస్వామిక స్వభావానికి బదులుగా సహజ వనరులు ప్రోత్సహించాలని రాష్ట్రంలో కొత్త సంస్థలు కొత్త పరిశ్రమలు రావాలని స్థానికులకు యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన దృష్టి పెట్టి ప్రజలకు రైతాంగాన్ని కాపాడవలసిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పై ఉందని ప్రజలు రైతాంగాన్ని కాపాడవలసి బంగారు తెలంగాణకు బాటలు వేయాలని,యువత ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# ఘనంగా చర్మకారుల ఆవిర్భావ దినోత్సవం

## చర్మ కారుల సంఘం జిల్లా అధ్యక్షులు,చదలవాడ సూరి మాదిగ

కొత్తగూడెం ఆర్ సి జూన్ 2 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చదలవాడ సూరి అధ్యక్షతన ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ( ) దళితబంధు పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఇస్తామన్న 12 లక్షల రూపాయలను డప్పు కళాకారులకు, చర్మకారులకు మంజూరు చేయాలని కోరారు. చర్మకారుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకృతి ఆశ్రమంలో చదలవాడ సూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథులుగా హాజరైన చెప్పుల దుకాణాల నిర్వాహకులు, మేనేజర్ లు మాట్లాడుతు చర్మకారులకు అండగా ఉంటామన్నారు. దళిత సంఘ నాయకులు మాట్లాడుతు గడిచిన కొన్నేళ్లుగా దళితులు సంక్షేమానికి, స్వయం ఉపాధికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు స్థానంలో అమలు చేస్తామన్న అంబేద్కర్ అభయహస్తం 12 లక్షల రూపాయలను చర్మకారులకు అందిస్తే దళితుల్లో నిరుద్యోగులైన యువతకు కాస్తా స్వయం ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రుణాలు మంజూరు చేసి



డప్పుకళాకారులకు, చర్మకారులకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అతిథులుగా వచ్చిన వారికి మెమెంటో లను అందిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దపూడి రాము పిట్టల సతీష్ పెద్దపుడి నాగేంద్రబాబు చదలవాడ సూర్య ప్రకాష్ ఇనపనూరు బాబు ఆముదాల దుర్గాప్రసాద్ జైదా వెంకటేశ్వర్లు చుట్టుగుల నాగరాజ్ అంబాల శ్రీనివాస్ చుట్టుగుల రాంబాబు గడ్డపార్ల శ్రీను పెద్దపులి చంటి దాసరి సంజీవ్, దూడపాక శివ. కండి మహేష్. తదితరులు పాల్గొన్నారు.

# రాజమాత అహల్యా బాయి హెూల్కర్ జయంతి వేడుకలో పాల్గొని నివాళ్లులర్పించిన -రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జూన్ 02 (తెలంగాణపత్రిక): భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో రాజమత అహల్యా బాయి హెూల్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని నర్సంపేట నియోజ కవర్గం లోని పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.%అనంతరం వారు మాట్లాడుతూ.

ఈ నేలని, సంస్కృతిని, చరిత్రని, సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు అవతరించిన మహనీయురాలు, మహారాణి, మాల్వా సామ్రాజ్య రాజమాత, అహల్యా బాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాల వేసి వందనాలు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న),శీలం సత్యనారాయణ, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అనూష – అశోక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, జిల్లా యువ మోర్చా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, నూనె రంజిత్,చిలువేరు అన్వేష్, బిజెపి ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత, కందికొండ శ్రీనివాస్, తాళ్లపల్లి రాము, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజ్ కుమార్, బిజెపి కార్యదర్శులు సామల ప్రవీణ్ కుమార్,చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి తౌటమ్ నిశాంత్, బిజెపి నాయకులు ముత్యాల శ్రీనివాస్,రాజు, తప్పెట్ల సతీష్, రాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





పరకాల నియోజకవర్గం జూన్ 02 (తెలంగాణపత్రిక) పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అమర ధామం వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల నిరీక్షణ ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాలకు సమాధానం మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొట్లాడు తెచ్చుకున్న మన తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లోని ప్రధాన అంశాలపై బడుగు బలహీన వర్గాల, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి యొక్క ఆర్థిక అభివృద్ధితోపాటుగా అదేవిధంగా తెలంగాణ యొక్క రెవెన్యూ పెంచుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్నామన్నారు.ఇది మీ ప్రజా ప్రభుత్వం, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారుగత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలకుల నిర్వాహకం వల్ల గాని అవినీతి వల్ల ఆంధ్ర నాయకత్వాని కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారని అన్నారు.16వేల కోట్ల మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారన్నారు.ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ స్ఫూర్తిని కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు

# సూర్ణగంటి అర్జున్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ

బడంగుపేట, జూన్ 2 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):బడంగుపేట మున్సిపాలిటీ 28వ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ తన జన్మదినం సందర్భంగా సోమవారం ఉదయం మాజీ హెూంమంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆమె ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "అర్జున్ ప్రజలతో కలిసిమెలిసి ఉండే నాయకుడు. స్థానిక అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండటం అభినందనీయం," అని తెలిపారు.అర్జున్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు నాయకులు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమడపురం రాజు గౌడ్ మాట్లాడుతూ "బీసీ వర్గాలకు ఆత్మవిశ్వాసం నింపే నాయకుడు అర్జున్. మహిళల అభివృద్ధి, యువత చైతన్యం, పేదల సంక్షేమం పట్ల ఆయన చూపే శ్రద్ధ ప్రజానాయకత్వానికి నిదర్శనం," అన్నారు.జన్మదిన వేడుకల్లో బొట్టు వెంకటేష్ గౌడ్, కర్ణకోట



నరేష్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, నరీమళ్ల శ్రీనివాస్, కే. శ్రీహర్ష, రమేష్ బాబు, శివ, కిట్టు, మూర్తి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు."అర్జున్ మరిన్ని విజయాలు సాధించి ప్రజలకు ఇంకా బలమైన సేవలందించాలని" అందరూ ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



గంగాధర, జూన్ 02 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలంలోని 33 గ్రామాల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంపట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మధురానగర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ఒక్క గంగాధర మండలంలోని 721 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిరుపేదలకు అండగా నిలిచిందని కొనియాడారు. 10 ఏళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో అసలైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని కొనియాడారు.అంతకముందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రోమాల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెఎస్ఆర్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం



సత్తుపల్లి, జూన్ 02, (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలోని మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన కెఎస్ఆర్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రజా శ్రామికుడు, భావితరాల ఆశాదీపం, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పేదోళ్ల పక్షపాతి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ తిరుపతి జెండా ఆవిష్కరణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 2:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రము లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి తెలంగాణ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా చైర్మన్ విజయ మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని అన్నారు సబ్బండ కులాలు అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా విద్యార్థుల ఆత్మ బలిదానాల త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని కొనియాడారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు కాంగ్రెస్ పార్టీ ఎంతో త్యాగం చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి, హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి డైరెక్టర్లు కోటలింగం, ఏడబోయిన ప్రభాకర్, కొత్తపెల్లి బాల్ రెడ్డి, కృష్ణమూర్తి, వంగ రాజారాం రెడ్డి, అల్లె రాజం, యండి అజాం, కల్వకుంట్ల లక్ష్మణ్ రావు, ఎడబోయిన ప్రభాకర్, గెరుగంటి రాజనర్సు, భూక్య విఠల్, జంగంపల్లి గంగరాజు గౌడ్, బోండ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# చదువుతోనే బంగారు భవిష్యత్తు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 2:చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యపడుతుందని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు.బాల్యం నుండే రాజ్యాంగ వ్యవస్థల పట్ల, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆశయంతో పనిచేస్తున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ మనుమరాలు యష్ణశ్రీ జన్మదినం సందర్భంగా అరవై ఐదు మంది ఆవాస విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాస నిర్వాహకులు డాక్టర్ భీమనాతిని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఎస్పీకి ఉత్తమ సేవ పథకం అవార్డు

సంగారెడ్డి జూన్ 2 (తెలంగాణ పత్రిక) న్యూస్ పర్నిది......సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు కు ప్రభుత్వం ఉత్తమ సేవ అవార్డు పథకాన్ని ప్రకటించింది. అవార్డు అందుకున్న అదనపు ఎస్పీ సంజీవరావును ఎస్పీ పరతోష్ పంకాజ్ ఎస్పీ కార్యాలయం ఆవరణలో సోమవారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో పోలీస్ శాఖకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. అదనపు ఎస్ వి ఈ అవార్డులు రావడం అనేది ఆయన చేసే పని విధానంలో మర్యాద పూర్వకంగా అభివృద్ధి చేయడంలో ఆయన ముందంజలో ఉన్నాడు కాబట్టి ఆయనకు అవార్డు వచ్చిందని ఎస్పీ తెలియజేయడం జరిగినది. పోలీస్ శాఖలో అందరూ మంచిగా పని చేసి ఉత్తమ అవార్డులు తెలుసుకోవాలని ఆయన సూచించారు. సంజీవరావు మాట్లాడుతూ ఉత్తమ సేవ పథకం రావడం సంతోషకరమని అదే అనుగుణంగా ఎస్పీ గారు సన్మానించడం అభినందనీయమని ఆయన తెలియజేయడం జరిగినది. పోలీస్ శాఖలో పనిచేయడం అనేది మానవత్వంతో ప్రజలకు సేవ చేస్తే అవార్డులు అవే వస్తాయని ఆయన తెలియజేశారు.



## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట తెలంగాణ పత్రిక జూన్ 2 : దమ్మపేట మండలం, మందలపల్లి గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో మందలపల్లి యూత్ ఆధ్వర్యంలో యం.పి.ఎల్ సీజన్-8 మందలపల్లి ప్రీమియర్ లీగ్ -8 రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటులో విజేతలుగా నిలిచిన మొదటి స్థానం మందలపల్లి కమిటీ టీమ్, రెండో స్థానంలో అశ్వారావుపేట టీమ్, మూడో స్థానంలో మందలపల్లి బి టీమ్, నాలుగో స్థానంలో నిలిచిన రామారుపల్లి టీములకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో దమ్మపేట మండల నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని బహుమతులు అందజేసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.

## మల్లాపూర్ ఏఎంసి చైర్మన్ కు చిరు సన్మానం



మల్లాపూర్ జూన్ 02 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ మండల సంఘాల ఆధ్వర్యంలో మల్లాపూర్ ఏఎంసి చైర్మన్ పుష్పలత, నర్సయ్య లకు తెలంగాణ అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి లక్ష్మణ్ చిరు సన్మానం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు నల్ల రాజేశ్వర్ , నల్ల శ్రీను మాట్ల శ్రీను దళిత రాజు ఆకుతోట చంద్రయ్య బొల్లె శంకర్ ఉన్నారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం



భీమదేవరపల్లి మండల ప్రతినిధి: మే 2(తెలంగాణ పత్రిక):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భీమదేవరపల్లి స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ రాజేష్ ఎండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఎండావిష్కరణ చేసిన తదుపరి తెలంగాణ రాష్ట్రం సాధించడం తెలంగాణ ప్రజల గొప్పతనం గురించి తహసిల్దార్ వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం, మాచర్ల సదానందం, మాచర్ల కుమారస్వామి, పచునూరి కరుణాకర్, డబ్బా శంకర్, సొగంటి వెంకటేశ్వర్లుపచ్చునూరి ప్రేమలతో, మర్పాటి శ్రీనివాస్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ వెంకట్ రావు



వేములవాడ, జూన్,02, తెలంగాణ పత్రిక. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కొరకు భీమేశ్వర ఆలయంలో భక్తులకు నిత్య పూజలు,కోడె మొక్కుల చెల్లింపు లు ఇతర స్వామి వారికి కైంకర్యాలు చెల్లించుకోవడం కొరకు భక్తుల సౌకర్యాలు ఏర్పాటు పనులను ఆలయ ఈఓ. కె వినోద్ తో కలసి పరిశీలించారు.వారి వెంట ఈ ఈ రాజేష్, డి ఈ లు రఘునందన్, మైపాల్ రెడ్డి ఏఈఓ జి అశోక్ , అనువంశాలయ పర్యవేక్షకులు వి వెంకట ప్రసాద్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

## పలు అభివృద్ధి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కొండూరి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 2:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటల గ్రామంలో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం తోపాటు కోలమద్ది గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు హాజరయ్యారు వారి వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



## గుండాలలో ఘనంగా
# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గుండాల, తెలంగాణ పత్రిక: మండలంలోని అన్ని గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎస్ హరికృష్ణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారి డి దేవేందర్ రావు, శ్రీ శక్తి భవనం వద్ద ఏపీఎం అంజయ్య, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, సబ్ స్టేషన్ వద్ద ఏ ఈ నర్సయ్య, రక్షకభట నిలయం వద్ద ఎస్సై జి సైదులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల వైద్యాధికారిని డాక్టర్ హైమావతి, పశు వైద్య ఆస్పత్రి వద్ద డాక్టర్ యాకుబ్, చేనేత సహకార సంఘం వద్ద చైర్మన్ దుడక ఉప్పలయ్య, పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ లింగాల బిక్షం, గుండాల గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రత్యేక అధికారి పరమేశ్వర్,ప్రభుత్వ పాఠశాల, కస్తూర్బా గాంధీ, ఆదర్శ పాఠశాల వద్ద గంధం చంద్రకళ, ఎస్ ఓ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ టి రాము, కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు ఏలూరి రా%శీ% రెడ్డి, ఎండి ఖలీల్, పింగళి విజయభాస్కర్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ



చేశారు. అనంతరం తెలంగాణ అమరులను స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాధికారి గార్లపాటి సోమిరెడ్డి, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్, మాజీ మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, జోగు రమేష్,ఇమ్మడి దశరథ, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా
# 'తెలంగాణ రాష్ట్ర అవతరణోత్సవం'...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూన్ 02 (తెలంగాణ పత్రిక): భారతీయ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ, కొమురం భీమ్ విగ్రహాల వద్ద జాతీయ జెండా, బారాసా పార్టీ జెండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను సాకారం చేసిన ఘనత కేవలం కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్ పోరాట స్ఫూర్తితోనే వివిధ ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు అందరూ ఏకతాటి పైకి వచ్చి పోరాటం చేయడం వల్లనే ఆ నాటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సమ్మతం తెలిపింది అన్నారు. ఎవరెన్ని కుట్రలు,కుతంత్రాలు పన్నినా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ చేసిన పోరాటం, కృషి చెరిపేస్తే చెరిగిపోదన్నారు. ఇప్పటికీ, ఎప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ మాత్రమే శ్రీరామరక్ష అని పునరుద్ఘటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, మాజీ ఎంపీపీ సాగర్, బారాసా సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, మాజీ ఎంపిటీసి సాయన్న, బారాసా నాయకులు మగ్గిడి రాజు, గంగాధర్,హరీష్, సుధాకర్ ప్రకాష్,ప్రవీణ్ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

రామడుగు మండలం తెలంగాణ పత్రిక జూన్ 02: రామడుగు మండల కేంద్రంలో బస్ స్టాండ్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి రైతులు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ రాష్ట్రకౌన్సిల్ మెంబెర్ కట్ట రవీందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి ఇచ్చిన హామీని ప్రకారం 14 రకాల ఖరీఫ్ పంటకు కనీస మద్దతు ధరను పెంచిందని తెలిపారు. ఇచ్చిన హామీని నెరవేర్చిన ప్రధానమంత్రికి ధన్యవాదములు తెలిపినారు. గత ప్రభుత్వాలు ఏనాడూ రైతులను పట్టించుకోలేదు అని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకి ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చడంలో విఫలం అయింది అని అన్నారు. రైతులను కేవలం ఓట్ల కోసం మభ్యపెట్టి రైతులను మోసం చేశారని అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మాజీ మండల



శాఖ అధ్యక్షులు అంజిబాబు, బిజెపి మాజీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్, ఓబీసీ విచ్ మండల ప్రధాన కార్యదర్శి మ్యాదారం సత్యనారాయణ చారి, రాజేంద్ర చారి, ఎల్లయ్య, కృష్ణమాచారి, కనకయ్య, దేవేందర్, మునీందర్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం
## ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్



హుజురాబాద్ జూన్ 02 (తెలంగాణ పత్రిక):పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డి సి సి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ మరియు హుజురాబాద్ నియోజకవర్గం ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి ఘనంగా ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ నేతృత్వంలో నిర్ణయం తీసుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని అలాగే తెలంగాణకు స్వాతంత్రం ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని పెద్ది కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలకు అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. ఏక కాలంలో రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, 500 లకే వంట గ్యాస్ వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,గ్రామ శాఖల అధ్యక్షులు, మహిళా విభాగం నాయకురాళ్ళు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం
# తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
### ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి

కల్లూరు జూన్ 02( తెలంగాణ పత్రిక): అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకు తెలంగాణ ప్రజలంతా సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి అన్నారు.కల్లూరు వ్యవసాయ మార్కెట్ లో గ్రేడ్ వన్ కార్యదర్శి గుండగోని సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ సభలో పాల్గొని, జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో విద్యార్థులు, యువకులు ప్రాణాలు అర్పించారని, వారి ప్రాణం త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కొట్లాడి తెలంగాణ సాధించామని మలిదశ ఉద్యమంలో విద్యార్థుల మరణాలు చూసిచలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే తెలంగాణ వచ్చిందని, ఈ ఉద్యమాల్లో ఎందరో బిడ్డలు తమ ప్రాణాలను అర్పించారని,వారి త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అలాంటి అమరవీరులకు తెలంగాణ జాతి యావత్తు రుణపడి ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,దారా రంగా, దామాల సురేష్ బాబు,బైర్ల కాంతారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దామాల రాజు, ఉబ్బన శ్రీనివాసరావు,ఎనుములు రాము,తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు,ఉస్మాన్,ఖలీద్, ఎస్ కె బాజీ,పొన్నూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి



నర్సంపేట జూన్ 02 (తెలంగాణపత్రిక) మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి ఈసందర్బంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన రోజు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ దినోత్సవం నిర్వహిస్తుందని అన్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయి 29వ రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ ప్రజల సుదీర్ఘ పోరాటం ఆకాంక్షల ఫలితంగా, జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడింది. తెలంగాణ అవతరణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరుపుతారు, ఇది తెలంగాణ ప్రజల ఆకాంక్షల నెరవేర్పును గుర్తు చేస్తూ, రాష్ట్రం యొక్క ప్రత్యేకతను చాటుతుంది అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీధర్ గౌడ్ డిప్యూటీ తాహసిల్దార్ ఉమారాణి ఆర్ ఐ రాంబాబు ఏపీవో శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి మాత ఆలయ 7వ వార్షికోత్సవంలో భాగస్తులవ్వండి
### - బ్రహ్మశ్రీ రామగిరి సోమలింగం రాజ్యలక్ష్మి ఆచార్యులు వాస్తు బ్రహ్మ ఓరుగల్లు





ధర్మసాగర్ జూన్ 2 (తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండలం రాయ గూడెం గ్రామంలో బ్రహ్మశ్రీ రామగిరి సోమలింగం రాజ్యలక్ష్మి ఆచార్యులు వాస్తు బ్రహ్మ చే నిర్మించబడి 2 వ బాసర క్షేత్రంగా ప్రసిద్ధికెక్కినటువంటి శ్రీ సరస్వతి మాత ఆలయ 7 వ వార్షికోత్సవం జూన్ నెల 5వ తేదీ న నిర్వహించనున్నట్లు వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 వ తేదీఉదయం శ్రీ శారద పరమేశ్వరికి విశేష అభిషేకాలు మహా పూజ శాంతిపూర్వక హవనాదులు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని భక్త గ్రేసరులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ శారద పరమేశ్వరి కృపా కరుణ కటాక్షాలకు పాత్రులు అవ్వాలని ఆహ్వానం పలుకుతూ విజ్ఞప్తి చేశారు.

## వినాయకుని విగ్రహ ప్రతిష్టాపన,నవగ్రహ పూజ కార్యక్రమంలో పాల్గొన్న కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మంచాల జూన్ 02 (తెలంగాణ పత్రిక):-మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో వారి ఆశ్రమంలో జరిగిన వినాయకుని విగ్రహ ప్రతిష్టాపన,నవగ్రహ పూజ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరమోని రమేష్,బుట్టి కృష్ణ,తలారి కృష్ణ,అంజయ్య,నరసింహ,ప్రవీణ్,శ్రీనివాస్,భాస్కర్,ప్రభాకర్,అశోక్ ముదిరాజ్,అర్చకులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జింకను రక్షించిన ఫారెస్ట్ అధికారులు



తుర్కపల్లి, జూన్ 2 (తెలంగాణ పత్రిక) :తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం, పొట్టి మర్రి తండ గ్రామాల మధ్య వ్యవసాయ బావిలో కొండ గొర్రె( జింక) ఆదివారం పడ్డట్టు సమాచారం తెలవడంతో అటవీ శాఖ అధికారులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అహ్మద్ హుస్సేన్ సంఘటన స్థలానికి చేరుకొని అట్టి జింకను గ్రామస్తుల నుండి స్వాధీన పరచుకున్నారు .తుర్కపల్లికి తీసుకొని వచ్చి సోమవారం రోజున పశు వైద్యశాలలో డాక్టర్ తో వైద్యం చేయించి ఆరోగ్యంగా ఉందని నిర్ధారించిన తర్వాత పై అధికారుల ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో వదిలి పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి



నర్సంపేట జూన్ 02 (తెలంగాణపత్రిక) మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన రోజు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ దినోత్సవం నిర్వహిస్తుందని అన్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయి 29వ రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ ప్రజల సుదీర్ఘ పోరాటం ఆకాంక్షల ఫలితంగా, జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడింది. తెలంగాణ అవతరణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరుపుతారు, ఇది తెలంగాణ ప్రజల ఆకాంక్షల నెరవేర్పును గుర్తు చేస్తూ, రాష్ట్రం యొక్క ప్రత్యేకతను చాటుతుంది అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీధర్ గౌడ్ డిప్యూటీ తాహసిల్దార్ ఉమారాణి ఆర్ ఐ రాంబాబు ఏపీవో శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక, నల్లగొండ జూన్ 2:తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగాంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి అధికారులతో సమావేశమయ్యారు. జిల్లా అభివృద్ధికి అధికారులు ఎప్పటిలాగే కృషి చేయాలని, ప్రభుత్వ ప్రాధామ్యా పథకాల అమలతో ఎప్పటికప్పుడు నల్గొండ జిల్లా ను ముందుంచేలా చూడాలని కోరారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న 100 రోజులలో చేపట్టనున్న కార్యక్రమాలపై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ఏర్పాటు చేసిన ర్యాలీని మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించి, ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ,పిడి రాజకుమార్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి దేవాలయ భూమి పూజ



గజ్వేల్ టౌన్, జూన్ 2,(తెలంగాణ పత్రిక):గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సోమవారం ఎర్రకుంట దగ్గర గజ్వేల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుకు రాజు,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్,గుంటుకు రవి,కాళ్ళ సాయి, నాగు ముదిరాజ్,పిట్ల ఆంజనేయులు,చిక్కుడు ప్రసాద్,పిట్ల రాజు,గుంటుకు మహేష్, చిక్కుడు సాయి, బిక్షపతి, సుధాకర్, కాళ్ళ యాదగిరి, ముదిరాజ్ కుల సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన కోల సద్గుణ

గజ్వేల్ ప్రతినిధి, జూన్ 02,(తెలంగాణ పత్రిక):ప్రజలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ఎన్ఆర్ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం, సిఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఆమె అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదన్నారు. కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సిఎం సహాయానిధి చెక్కులను అందించారు. లబ్ధిదారులైన కన్నెమైన అలేఖ్యకు 60,000 రూపాయలు, దేశెట్టి పోచమ్మ 49,500, బరిగే మల్లయ్య 36,500, వడ్డే మల్లయ్య లకు 17,500రూపాయల చెక్కులను ఆమె అందించారు. అనారోగ్య బారిన పడి, ఆసుపత్రి లో చికిత్స పొందడంలో ఇబ్బంది పడే వారు తమ ద్రుష్టికి సమస్యను తీసుకవస్తే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని ఆమె తెలిపారు. చెక్కుల మంజూరికి సహకరించిన ముఖ్యమంత్రి, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు.



# ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం

### - పోలీస్ మెడల్ గ్యాలంట్రీ అవార్డుకు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ ఎంపిక- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అవార్డును అందుకున్న కృష్ణ ప్రసాద్ గౌడ్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్,2 (తెలంగాణ పత్రిక): వృత్తిలో ఉత్తమ సేవలందించినందుకు గాను ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది. 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ గ్యాలంట్రీ అవార్డును అందుకున్నారు. హన్మకొండ జిల్లా అంబాల గ్రామానికి చెందిన గుర్రం భాగ్యలక్ష్మి సుదర్శన్ గౌడ్ పుణ్య దంపతులకు ద్వితీయ కుమారుడిగా జన్మించిన గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి..తాను కోరుకున్న ఎస్ఐ ఉ ద్యోగాన్ని సాధించి..మొదటగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ స్టేషన్ లో ప్రొబేషనరీ ఎస్ఐగా విధుల్లో చేరాడు. తర్వాత ములుగు జిల్లా వాజేడులో పోస్టింగ్ తీసుకుని అక్కడ మూడు సంవత్సరములు పని చేశాడు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండలో రెండు సంవత్సరాలు, చిట్యాలలో రెండు సంవత్సరాలు పనిచేసి ములుగు జిల్లా ఏటూర్ నాగారంకు బదిలీపై వెళ్లి విధులు నిర్వహిస్తూ.. పేరూర్ పోలీస్ స్టేషన్ కు బదిలై ప్రస్తుతం అక్కడ విధులను నిర్వహిస్తున్నారు. అక్కడ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు ఏనలేని సేవలను అందిస్తున్న గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు పోలీస్ మెడల్ గ్యాలంట్రీ అవార్డును అందించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, తోటి ఉద్యోగులు, జిల్లా అధికారులు, ప్రజలు ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రపంచమంతా గాఢ నిద్రలో ఉంటే..తాము మాత్రం మేలుకొని శాంతి భద్రతల పరిరక్షణలో కావలా కాసే వృత్తిలో ఉన్నామని, ఎండనకా..వాననకా, రేయనకా..పగలనకా, కుటుంబంతో కలిసి జీవించి, మరణించే వరకు నిత్యం సేవ చేసే వృత్తిని ఎంచుకుని..24 గంటల పాటు నిరంతరం విధులను నిర్వహిస్తూ..పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం అనే పదానికి వన్నె తెచ్చేలా..ఏ ఆపదైనా తనను



ఆశ్రయిస్తే..ప్రతి ఒక్కరి పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ..ప్రభుత్వం అంటేనే పోలీసులు అనేలా గుర్తుకు వచ్చే విధంగా..అన్ని పరిస్థితుల్లో..అన్ని వేళల్లో తనను ఆశ్రయించిన ప్రజలకు న్యాయం చేయడంలో..సంపన్నుడు మొదలు..అతి సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ..ప్రతి అవసరానికి సాయం కోరిన వెంటనే స్పందించే తత్వం గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ ది అని ప్రజలు కొనియాడుతున్నారు. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే..అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి..వారి భద్రతకు భరోసాను ఇచ్చేది..ఆస్తులను రక్షించేది పోలీసులని, శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరాలను నియంత్రించడం పోలీసుల కీంకర్తవ్యమని భావించి నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ అధికారి గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కు ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు రావడం పట్ల ఆయన స్వగ్రామం అంబాల గ్రామంలోనే కాకుండా ఆయన ఎస్ఐగా విధులు నిర్వహించిన వివిధ మండలాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి, కీలక బాధ్యతలు పొంది.. పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహణ

### 15 ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 02 :- ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా ఫిర్యాదుల రోజు ప్రతి సోమవారం నిర్వహణ. బాధితుల ఫిర్యాదులను స్వీకరించి, అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు,సుదూర ప్రాంతాల వారు జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ని సంప్రదించడం జరిగింది. ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు ముఖ్య అధికారిని కలవడానికి వచ్చిన బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని సూచించారు. అందిన ఫిర్యాదులలో భూ సమస్యలు, నకిలీ దస్తావేజులతో రిజిస్ట్రేషన్ల సమస్యలు, కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, పోలీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ టౌన్, జూన్ 2,(తెలంగాణ పత్రిక)కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సోమవారం కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 6, 7 వార్డులలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే కార్మికులకు లబ్ధి జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వారికి సమయానికి వేతనాలు ఇవ్వక తీవ్ర ఇబ్బందులకు గురిచేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కార్మికులకు ఇతర రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలు సమయానికి చెల్లిస్తుందన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర అమోఘమైంధి అన్నారు. పారిశుద్ధ కార్మికులకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్



ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, తంజముల్ మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతిన్, ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ వాహిద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ గౌడ్, వూడెం శ్రీనివాస్ రెడ్డి, చిట్కుల శివారెడ్డి, మన్నే అరుణ్ కుమార్, జోగిని లక్ష్మణ్, పూజారి శ్రావణ్ కుమార్, కృష్ణ, మహేష్ చారి, బాబు, ముత్యాలు, వంక నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ ఏర్పాటు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

తుర్కపల్లి, జూన్ 2 (తెలంగాణ పత్రిక) :తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామ పరిధిలో జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న బహిరంగ సభ పనులను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశ షెడ్డు ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను, హెలిపాడ్ స్థలాన్ని అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి ,భాస్కర్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సభ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పార్కింగ్ స్థలాలను నేటి నుండి పోలీసుల అధీనంలోకి తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,డిపిఓ సునంద, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ, డిఆర్డిఓ నాగిరెడ్డి ఇరిగేషన్ డి ఈ శైలేందర్, డిఎంహెచ్వో మనోహర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, యాదగిరిగుట్ట సీఐ శంకర్ గౌడ్, తాసిల్దార్ దేశ్య నాయక్ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్



మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖ, నీటిపారుదల శాఖ, అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో 100 రోజుల ప్రణాళిక పురపాలక సంఘం నేరేడుచర్ల





నేరేడుచర్ల జూన్2 , తెలంగాణ పత్రిక: పురపాలక సంఘాల్లో 100 రోజుల అభివృద్ధి ప్రణాళిక పనులు ప్రారంభం కానున్నాయి. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు నుంచి ఆయా పనులు ప్రారంభించాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు నిర్ణయించారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్,ఆదేశముల మేరకు తేది: 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం అనగా తేది: 02.06.2025 సోమవారం నాడు మున్సిపాలిటీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ జంక్షన్ వరకు ర్యాలీ తీసి ప్లెడ్జ్ నిర్వహించటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మేనేజర్ షేక్ యాకుబ్ పాష , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, ఎస్ హెచ్ జి సభ్యులు మరియు ప్రజలు తదితరులు హాజరయ్యారు..

## బాల మల్లు ఆశయాలను సాధిస్తాం:జోహార్లు మాచర్ల బాల మల్లు



చేర్యాల ప్రతినిధి, జూన్ 2 (తెలంగాణ పత్రిక) : చేర్యాల పట్టణ మాజీ కార్యదర్శి కామ్రేడ్ మాచర్ల బాలమల్లు పదవరోజు సందర్భంగా అతని చిత్రపటానికి జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పూలమాల వేసి జోహార్లు అర్పించడం జరిగింది. కామ్రేడ్ మాచర్ల బాలమల్లు గారి ఆశయ సాధన కోసం అంకితమై ముందుకు సాగుతామని, వారి కుటుంబానికి అన్నివేళల అండగా నిలుస్తామని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, టౌన్ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, బోయిన మల్లేశం, గొర్రె శ్రీనివాస్, మాచర్ల విష్ణుమూర్తి, తుప్పతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న విరుపాక శ్రీనివాస్ రెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, జూన్ 02,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ పర్శరాములు, కొండపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసరి లింగరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి:కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 2:ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా తెలిపాతి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం కేవలం 15 మంది ఫిర్యాదుదారులు మాత్రమే ఫిర్యాదులను సమర్పించగా, ఆ ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఫిర్యాదును పంపిస్తూ సాధ్యమైనంత త్వరగా ఫిర్యాదులు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఫిర్యాదుదారుకు పరిష్కారాన్ని తెలియజేయాలని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కాకపోతే ఎందుకోసం కాలేదో ఆ వివరాలను సైతం తెలియజేయాలని, అలాగే కలెక్టర్ కార్యాలయంలోని ఫిర్యాదుల విభాగానికి సైతం వెంటనే ఫిర్యాదు పరిష్కారం పై తెలియజేయాలని చెప్పారు .మండల, గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ఆమె ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు ఫిర్యాదులను స్వీకరించారు.

## కళ్ల ముందే నీళ్లు

# దోచుకుపోయే ప్రయత్నం చేస్తుండ్లు...

### - కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంకనే దయనీయ పరస్థితులు- కాంగ్రెస్ నీతిని గడపగడపకు చెప్పాల్సిన బాధ్యత మనదే- పెద్దపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 02 ( తెలంగాణ పత్రిక) : నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఆనాడు ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఈనాడు మన కళ్ల ముందు నుంచే నీళ్లు దోచుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన జాతీయ జెండా ను భీఆర్ఎస్ పార్టీ పతకాన్ని ఆవిష్కరణ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు ఆంద్రా సీఎం చంద్రబాబు నాయకుడు తెలంగాణ ప్రాంతంలోని నీళ్లను తరలించుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏమీ మాట్లాడకుండా మన హక్కులను కాలరాస్తూ మన అవసరాలను పక్క రాష్ట్రానికి ఇవ్వడం దుర్మార్గమని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ ఆవిర్భావం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందనే విషయం యావత్తు ప్రపంచానికి తెలుసునని అన్నారు. ఆనాడు పదేళ్ల కాలంలో సీఎంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలిపారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేతుల్లోకి వెళ్లిన తర్వాత దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని, తెలంగాణాలోని తెలంగాణ నాయకులపై ధర్నాలు, రాస్తారోకోలు చేయడంతో పాటు హక్కులు పరిరక్షించాలని, ఆకలి తీర్చాలని ఉద్యమాలు చేయడం బాధాకరమన్నారు. పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందలేదని దుష్ప్రచారం చేస్తున్నారని, ముఖ్యంగా మిషన్ భగీరథ పథకం పెయిల్ అయిందని అంటున్నారని కానీ తాను ఇటీవల చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని బూర్గుగూడెం వెళ్లితే అక్కడ మిషన్ భగీరథ నీళ్లు తప్ప వేరే నీళ్లు లేవని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు కళ్లున్న కబోదులని అందుకే అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న



దుష్ప్రచారాలను ఎండగట్టాలని, గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ నీతి చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీశ్రేణులపై ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలతో మోసపోయామని తెలంగాణ ప్రజలు గ్రహించిండ్లని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 14ఏండ్ల కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు. తెలంగాన తెచ్చుడో కేసీఆర్ సచ్చుడో అంటూ చేసిన ఆమరణ దీక్షతోనే తెలంగాణ వచ్చిందన్నారు. రాష్ట్ర సాధకుడిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదేండ్లు పాలన చేసిన కేసీఆర్ రాష్ట్రాన్నిదేశంలోనే అగ్రగామిగా నిలిపారని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దారని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టించి తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకిస్తున్న ప్రజలు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనకు వచ్చారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సైతం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, కేసీఆర్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో సంక్షేమ పథకాల అమలును వివరించాలని, అలాగే కాంగ్రెస్ పాలనతో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వివరించాలని ఆయన పిలుపుపిచ్చారు.

## రాజన్న ఆలయ విస్తరణ పై త్వరలో

# పవర్ పాయింట్ ప్రదర్శన

### - రూ.76 కోట్ల పనులకు త్వరలో టెండర్లు.- భీమేశ్వరాలయంలోహా దర్శనాలకు ఏర్పాటు.- రాజన్న ఆలయాన్ని మూసివేయడం లేదు.- అత్యాధునిక వసతులతో 50 ఎకరాల్లో నూతన గోశాల- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.- ఆలయ విస్తరణ తదితర అంశాలను దేవాదాయ శాఖ నూతన కమిషనర్ వెంకట్రావుకు వివరించిన ఆలయ అధికారులు.-తిప్పాపూర్ లోని గోశాలను సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్, కలెక్టర్.- హాజరైన వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

వేములవాడ, జూన్, 02, తెలంగాణ పత్రిక.:వేములవాడ శ్రీ రాజరాజేశ్వరహా స్వామి ఆలయ విస్తరణ పనుల పై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేములవాడ పట్టణ వాసులు, భక్తులు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యేహా ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపైహా ఆలయ గెస్ట్ హౌస్ లోహా సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు,వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు.రాజన్న ఆలయ విస్తరణపై భక్తులు, వేములవాడ వాసులు, ప్రముఖులు, పండితులు అందరికీ త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు విప్‌హా తెలిపారు. రూ. 76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వివరించారు. రాజన్న ఆలయాన్ని మూసివేయమని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. స్వామి వారికి నిత్య పూజలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆలయంలో పనులు చేపట్టనున్న దృష్ట్యా భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనానికి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భీమేశ్వరాలయంలో నిత్య కల్యాణం షెడ్లు, భక్తుల దర్శనం క్యూలైన్లు, కోడెమొక్కుల క్యూ లైన్లు, ఆలయ ఆవరణలో షెడ్లు తదితరుల మౌలిక వసతులు వంటి మొత్తం 8 పలు అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. విశాలమైన స్థలం, ఆధునిక సౌకర్యాలతో గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించగా, స్థానికంగా స్థలం గుర్తించాలని చర్చించారు.రాజన్న ఆలయ సమీపంలో కిలోమీటర్ పరిధిలో పెద్ద పెద్ద భవనాలు నిర్మించవద్దని గతంలో జారీ చేసిన జీవో ను 100 మీటర్లకు కుదించాలని చర్చించి సదరు జి ఓ సవరణ





ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొన్నారు. కోడెల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాల లోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా గోశాల ఆవరణ కోడెలను కలెక్టర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కోడలకు పచ్చి గడ్డి ఇవ్వాలని నాణ్యమైన దాన పెట్టాలని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి కావాల్సిన మందులు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో స్థపతి వల్లి నాయగన్, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ గడ్డపై పుట్టింది బీఆర్ఎస్..!

# తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్ పార్టీనే రక్షణ కవచం.!!

### - పట్టుదలతో, నిబద్ధతతో ప్రయాణం చేసి గమ్యాన్ని ముద్దాడిన నాయకుడు కేసీఆర్!- తెలంగాణ రైతాంగం పాలిట శాపంలా మారిన కాంగ్రెస్ పాలన.- కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికే యువ వికాసం- హుస్నాబాద్ బిఆర్ఎస్ భవన్ లో జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్





హుస్నాబాద్ అర్.సి ప్రతినిధి జూన్ 2 (తెలంగాణ పత్రిక) 60 ఏండ్ల కల నిజమైన రోజని, దశాబ్దాల ఆశయాలు, ఆశలు. ఆకాంక్షలు.. కలలు ఫలించిన సమయమని, అసాధ్యాలను సుసాధ్యం చేయడమే తెలంగాణ స్టైల్ అని, అసంభవం అనుకున్న ఎన్నో కార్యాలను సంభవం చేసి చూపించింది తెలంగాణ, దేశానికి దిక్సూచిగా మారి, దశాబ్దాలుగా స్థిరపడ్డ పెద్ద పెద్ద రాష్ట్రాలను తలదన్నేలా అనతికాలంలోనే అగ్రగామి తెలంగాణ రాష్ట్రం అవతరించిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ భవనంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు స్మృతిగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాలను గమ్యానికి చేర్చిన తెలంగాణ అస్థిత్వం బీఆర్ఎస్ పార్టీ అని, పట్టుదలతో, నిబద్ధతతో ప్రయాణం చేసి గమ్యాన్ని ముద్దాడిన ఒకే ఒక్కడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పొజిషన్‌లో ఉన్నా, అపొజిషన్‌లో ఉన్నా మాకు తెలంగాణ, ఇండియానే ఫస్ట్ అని చెప్పారు. మీకు పరిపాలన రాదు అన్నోల్లతోనే మాకు కూడా మీలాంటి నాయకులు ఉంటే బాగుండు అనేలా కెసిఆర్ పాలన కొనసాగిందన్నారు. ఒక్కసారి ధాన్యం కొనుగోళ్లు ఎందుకు ఆగిపోయినయ్ అని రైతుల వద్దకు వెళ్ళడానికి సమయం కాంగ్రెస్ నాయకులకు దొరకకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రైతాంగం పాలిట శాపంలా మారిన కాంగ్రెస్ పాలన మారిందని దుయ్యబట్టారు. అసమర్థ పాలన, అడ్డగోలు అవినీతితో ఆర్థిక విధ్వంసం కాంగ్రెస్ హయాంలో జరుగుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికే యువ వికాసం మారిందని కాంగ్రెస్ నాయకుల కుటుంబాల్లోనే యువ వికాసానికి సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. యువ వికాసం ఎంపిక పారదర్శకంగా జరగడంలేదని అందులో చాలా లోటుపాట్లు ఉన్నాయని అర్హులకు రాకుండా కేవలం కాంగ్రెస్ నాయకుల కుటుంబాల్లోనే లబ్ధిదారులు ఉన్నారని దాని చిట్టాను బయటపెడతామన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు ఈ నినాదాలే నాటి నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఊపిరి పోశాయి. నాడు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. ఆనాడు ఎన్నో పార్టీ లు తెరపైకి వచ్చాయి కానీ కాలగర్భంలో కలిసిపోయాయి. వ్యక్తులు వచ్చారు వ్యవస్థలో కలిసిపోయారు. కానీ టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తో తెలంగాణ ప్రజల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి. ఉద్యమ నేత కేసీఆర్ పిలుపు తో యావత్ తెలంగాణ విద్యార్థి లోకం ముందుకు వచ్చింది.ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని చెబుతూ నిత్యం భావజాల వ్యాప్తికి కృషి చేసి విద్యార్థి లోకాన్ని తట్టి లేపారు అని అన్నారు. అరవై ఏండ్ల కల కేవలం కేసీఆర్ వల్లే సాధ్యం అయ్యిందని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపించి పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పచ్చదనం పరిశుభ్రతను పాటించాలి

### పట్టణ పరిశుభ్రతకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం

### - హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్

హుస్నాబాద్ ఆర్. సి ప్రతినిధి, జూన్ 2 (తెలంగాణ పత్రిక) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టీ మల్లికార్జున్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నుంచి గాంధీ విగ్రహం దగ్గర ప్రతిజ్ఞ చేశారు అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూసి డి ఎం ఏ ఆదేశాల ప్రకారం 100 రోజుల కార్యచరణ కార్యక్రమాలలో భాగంగా పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిజ్ఞ చేయడం జరిగిందని మరియు పురపాలక సంఘం నుండి గాంధీ చౌరస్తా వద్దకు స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ ర్యాలీ చేయడం జరిగిందని మరియు పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, పుర ప్రముఖులకు, మున్సిపల్ అధికారులకు, ఆఫీస్ సిబ్బందికి, శానిటేషన్ సిబ్బందికి, మెప్మా రిసోర్స్ పర్సన్స్ కి వంద రోజుల



కార్యక్రమాలలో బాగస్వామ్యం చేసే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో,ప్రజా ప్రతినిధులు, మేనేజర్ సంపత్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, శానిటేషన్ సిబ్బంది మరియు వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల ప్రారంభమైన రోజే పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి



నంగునూరు, జూన్ 2 (తెలంగాణ పత్రిక):పాఠశాలలు ప్రారంభమైన రోజున ఈ నెల 12 వ తేదీన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, దుస్తులను అందివ్వాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి సూచించారు. నంగునూరులోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే విద్యార్థుల దుస్తులకు సంబంధించిన బట్టను ఆయా పాఠశాలలకు 45 రోజుల కిందట అందించామన్నారు. వెంటనే ఆయా గ్రామాల వీవోలు, ఆయా పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమన్వయం చేసుకుని దుస్తులను ఈ నెల 12వ తేదీ నాటికి సిద్ధం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థికి అవసరమైన నోటు పుస్తకాలను కూడా ఆయా పాఠశాలలకు నెల కిందట సరఫరా చేశామని తెలిపారు. విద్యార్థులందరికీ సరిపడా మొదటి టర్మ్ పాఠ్య పుస్తకాలు వచ్చినట్లు చెప్పారు. ఈ నెల 12వ తేదీన పండుగ వాతావరణంలో పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు దుస్తులను విద్యార్థులకు అందివ్వాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, భైరు సత్తయ్య, దుద్దెడ పరశురాములు, ధీకొండ గోవర్ధన్, శ్రీనివాసరెడ్డి, గఫూర్, పర్వేజ్, సీఆర్పీలు దాసరి పెంటయ్య, రేణుక, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, సీసీవో మధు, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులులేని

# పాఠశాలకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

### -విద్యార్థుల జీవితాలతో లక్ష్య యాజమాన్యం చెలగాటం..-చర్యలు తీసుకోవాలని ఏబివిపి నేతల డిమాండ్..

పెద్దపల్లి,ప్రతినిధి జూన్02 ( తెలంగాణ పత్రిక )విద్యాశాఖ నుండి అనుమతులు పొందని పాఠశాలను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించడం ప్రస్తుతం జిల్లా కేంద్రంలో చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే అనాలోచిత చర్యలను విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ ఘటనకు సంబందించి ఏబివిపి కరినగర్ విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, కార్పొరేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతూ విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా పెద్దపల్లి పట్టణం సురభికాలనీలో లక్ష్య ఇంటర్నేషనల్ ఐడియల్ అను రెండు పేర్లతో పాఠశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలను నిబంధనలు విరుద్ధంగా ప్రోత్సహిస్తూ, పేద మధ్యతరగతి విద్యార్థులను విద్యకి దూరం చేయడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు పొందని పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థుల భవిశ్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిఈఓ దృష్టికి తీసుకెళ్ళగా తమనుండి ఆ పాఠశాలకు ఎనాంటి అనుమతులు మంజూరు





చేయలేదని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అజయ్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే విజయరమణారావు స్పందించి అనుమతులు లేని కారణంగా ప్రారంభించినదుకు పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అజయ్ హెచ్చరించారు.

# దుబాయ్ లో దుమ్ము రేపిన గుసాడి నృత్యం

### - ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 02 :- దుబాయ్ దేశంలోని ఆబుదాబిలో తెలంగాణ 11వ అవతరణ దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది, ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ.... దుబాయ్ దేశంలోని అబుదాబిలో గల భారత ఎంబసీ ఆడిటోరియంలో తెలంగాణ 11వ అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం ఆదిలాబాద్ ఇచ్చోడ మండలం, దుబర్ పేట్ గ్రామానికి చెందిన గుస్సాడీ నృత్యం ప్రేక్షకులను అలరించింది. అంతర్జాతీయ వేదిక మీద ఇంత గొప్ప అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం వల్ల కళాకారులకు కనివిని ఎరుగని చక్కని అవకాశాలు లభిస్తూ ఉన్నత శిఖరాలకు తెలంగాణ కీర్తిని పెంచే సువర్ణ అవకాశంగా భావిస్తున్నానని ముఖ్య అతిథి కౌన్సిలర్ ప్రేమ్ చంద్ చేతుల మీదగా ఘనంగా సాల్వాతో సన్మానం జ్ఞాపికను అందుకున్నామని సకల కళా డైరెక్టర్ శ్రీధర్ అన్నారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రేమ్ చంద్ మాట్లాడుతూ.... భారత సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి కాత్లే ఆనంద్ మాట్లాడుతూ... వీదేశాలకు వెళ్లి ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ నృత్యం చేయడానికి అద్భుతమైన అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు ఇందులో దుబాయ్ దేశం యొక్క ప్రత్యేక పర్యాటక ప్రదేశాలు బుర్జ్ ఖలీఫా, హెల్త్ మ్యూజియం, దుబాయ్ దేశ సముద్రం బడా మసీద్ మరియు దుబాయ్ దేశంలో గల అద్భుతమైన హిందూ సాంప్రదాయ బి ఏ పి ఎస్ హిందూ మందిర దర్శనం చేసుకోవడం చాలా ఆనందాన్ని కలిగించాయని అన్నారు.కార్యక్రమంలో... ఆదివాస సకల కళా సంక్షేమ







సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ కార్యదర్శి కాత్లే ఆనంద్ కళాకారులు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అవార్డు గ్రహీతలు ఒగ్గు రవి పేరిని రాజ్ కుమార్ అందె భాస్కర్ డప్పు రంజిత్ కుమార్ ప్రశాంత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ..!

## అమరుల ఆకాంక్షలను నెరవేర్చాలి-గడిపే మల్లేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు.

హుస్నాబాద్ ఆర్.సి ప్రతినిధి, జూన్ 2 (తెలంగాణ పత్రిక) వందలాది మంది విద్యార్థి అమరవీరుల వీరోచిత పోరాటం వల్ల,అమరుల త్యాగ ఫలితం వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని,అమరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ అన్నారు సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అనభేరి భవన్ వద్ద ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లో అనేకమంది అమరులయ్యారని,మలిదశ ఉద్యమంలో సుమారు 1200 మంది విద్యార్థులు త్యాగాలు చేశారని, సకలజనులు తెలంగాణ పోరాటం చేశారని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీపీఐ పార్టీగా ఒకే విధానంతో ఉండి జాతీయ పార్టీని ఒప్పించి,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిందేనని జాతీయ పార్టీలో తీర్మానం చేసి,నిరసన కార్యక్రమాలు,ఆందోళనలు,పార్టీ ప్రజా సంఘాల ద్వారా పోరాటాలు పెద్ద ఎత్తున చేశామన్నారు.. ప్రత్యేక



తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పాత్ర మరువలేనిదన్నారు. అమరవీరుల కుటుంబాలకు ఆదుకోవాలని,అమరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన ఉండాలని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు..!

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల విక్రయం..!!

## - ప్రైవేట్ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కరువు

## - కంసాని రాకేష్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




హుస్నాబాద్ ఆర్. సి ప్రతినిధి, జూన్ 2 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ పట్టణంలోని ప్రవేట్ పాఠశాలలో విద్యను వ్యాపారం చేస్తున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఏబీవీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని పలు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను ఏబీవీపీ సభ్యులు పరిశీలించారన్నారు. కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్ పుస్తకాలు,టై బెల్ట్ లు అమ్ముతున్నారన్నారని, పుస్తకాల విక్రయం ఆపకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. స్టేషనరీ దుకాణాలను పాఠశాలలోనే ఏర్పాటు చేసి సరస్వతి నిలయాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారన్నారు అని, తమ పాఠశాలల్లో చేర్పించిన విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, షూ లాంటి వస్తువులన్నీ తప్పకుండా తమ పాఠశాల యాజమాన్యంకు సంబంధించిన వారి దగ్గరే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులకు నిబంధనలు పెడుతున్నారన్నారు. అయితే బయట దుకాణాల ధరలకు ఈ పాఠశాలల్లోని ధరలకు తీవ్రవ్యత్యాసం ఉండడంతో అంత రేటు ఎందుకు ఎక్కువ పెట్టి కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్న కూడా యాజమాన్యం వారి మాటను పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్యపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఆయా పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి పుస్తకాలు విక్రయిస్తున్న గదులను సీజ్ చేయాలన్నారు లేకపోతే జిల్లా విద్యాశాఖ అధికారి, కలెక్టర్ గారి కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు రాజు,నగర సంయుక్త కార్యదర్శి చరణ్,ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యదర్శి అంజి,పూర్ణ చంద్, ఆనంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వంలోనైనా నికార్సైన ఉద్యమకారులను గుర్తించాలి

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం లో నాడు ముందు వరసలో....

నర్సంపేట జూన్ 02 (తెలంగాణపత్రిక) నిజమైన ఉద్యమకారుల అంతకు ముందున్న ప్రభుత్వం లో ... నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు దక్కలేదు... కొందరికి దక్కింది.ఇప్పుడున్న ప్రభుత్వం లోనైన నిఖార్సైన ఉద్యమకారులను గుర్తించాలి...గుర్తింపు అంటే చావుకు కూడా భయపడకుండా ఉద్యమ పోరాటం చేసిన వాళ్ళకు... ఒక మెమంటో...అందించి ఒక పుష్పగుచ్ఛం,తో శాలువాతో సత్కారం.. ఇది గుర్తింపు ఉద్యమ పోరాటం 2013 జూలై 14 అసెంబ్లీ ముట్టడి... ఇందులో నర్సంపేట జేఏసీ ఉద్యమ కారులదే కీలక పాత్ర.. సాగర హారం... సంసద్ యాత్ర లు... రైల్ రోకోలు... మానవహారాలు.. వంట...వార్పు లలో పాల్గొన్నాం.... కేసులు,స్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ...తిరుగుకుంటూ... సగం జీవితం సంక నాకిపోయింది.....




ఈ ప్రభుత్వం లోనైన గుర్తింపు దక్కుతుందని ఆశిస్తూ...ఎర్రబోయిన రాజశేఖర్ ఉద్యమకారుడు.. ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత

# సిద్దిపేటలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జూన్ 02 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ ఉత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేసి పోలిస్ గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించి, తెలంగాణా అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించి, విత్తనోత్పత్తిని ప్రోత్సహించే పీజేటీఏయూ క్వాలిటీ సీడ్ ఎట్ ఎవ్రి విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లాలోని వివిధ మండలాల చెందిన 12 మంది రైతులకు విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్లు



గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో తెలంగాణ రాష్ట్ర

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కల్లూరు జూన్ 02 (తెలంగాణ పత్రిక): మున్సిపాలిటీ కేంద్రంలో 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వం, ప్రయివేట్ కార్యలయాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

మున్సిపాలిటీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని నూతన పురపాలక కార్యాలయం లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఈవో నందిశెట్టి నాగేశ్వరావు.అనంతరం ఎంపీడీవో కార్యలయం లో ఎంపీడీవో చంద్రశేఖర్ జాతీయ జండా ఆవిష్కరణ చేసారు.తహసీల్దార్ కార్యలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న తహసీల్దార్ పులి సాంబశివుడు.యన్ యస్ పి లో గల రెవిన్యూ డివిజినల్ కార్యలయం లో ప్రొఫెసర్ జయశంకర్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ మరియు దేశ చరిత్ర కలిగిన మహనీయుల చిత్రం పాటలకు పూలమాల వేసి నివాళులు అర్పించి,జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించిన ఆర్డివో రాజేందర్ గౌడ్.వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో తెలంగాణ అమరవీరుల చిత్ర పటాల వద్ద నివాళులు అర్పించిన కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి.అనంతరం మహాత్మా గాంధీజీ, బాబా సాహెబ్ అంబెద్కర్, జయ శంకర్ చిత్రం పటాలకు పూలమాల వేసి జాతీయ జండా ఆవిష్కరణ చేసారు. ఆఫీస్ లో ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న వ్యవసాయం కార్యాలయ కార్యదర్శి గుండాగోణి సత్యనారాయణ గౌడ్.ఈ కార్యక్రమంలో మున్సిపల్,ఎంపీడీఓ,రెవిన్యూ సిబ్బంది,

పట్టణ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణా, ఏనుగు సత్యం బాబు, బాగం ప్రభాకర్ చౌదరి,ఆళ్లకుంట నరసింహారావు, దారా రంగా, పుల్లారావు,భైర్ల కాంతారావు, దామల రాజు,షైక్ బాజీ,కృష్ణా రెడ్డి,మట్టా రామకృష్ణ, పసుపు లేటి శ్రీనివాస్ రావు, తోట సుబ్బారావు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ వాదులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనగలరు.



## తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనేది

# తెలంగాణ ప్రజలందరి కల

## - బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహార్ రెడ్డి

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 02 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజలందరి కల అని పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బీ ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేసి,రాష్ట్ర అవతరణ వేడుకలను పట్టణ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఘనంగా చేసుకున్నారు. అనంతరం, దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి, తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అని శపథం తీసుకొని, ఆమరణ నిరాహారదీక్షకు పూనుకొని కెసిఆర్ పోరాటం చేశారన్నారు. కేసీఆర్ కృషి, వారి 14 సంవత్సరాల ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారం అయిందనే విషయం మనందరికీ తెలుసనీ పేర్కొన్నారు. సాకారమైన తెలంగాణ కెసిఆర్ నాయకత్వంలో పది సంవత్సరాల కాలంలోనే అన్ని రంగాలలో దేశంలోనే ఒక అత్యద్భుతమైన, గొప్ప రాష్ట్రంగా రూపాంతరం అయిందన్నారు. ఉద్యమ నాయకుడిగా తెలంగాణ ఏర్పాటు కలలుకని, వచ్చిన తెలంగాణలో ముఖ్యమంత్రిగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేసి, ఒక గొప్ప రాష్ట్రంగా తెలంగాణను మార్చిన మహనీయుడు కేసీఆర్అని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పాటు జరిగిన రోజును తెలంగాణ ప్రజలందరూ ఒక పండుగలాగా జరుపుకుంటూన్నారన్నారు. కల్లబొల్లి మాటలతో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సుమారు ఒకటిన్నర సంవత్సర కాల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలందరూ ఆగమాగం అయి, వారి బతుకులు అగమ్య గోచరంగా మారి పోయాయన్నారు. తిరిగి కెసిఆర్ వస్తేనే మా బ్రతుకులు బాగుపడతాయని అనే ఆలోచనతోనే ప్రజలు ఉన్నారనే విషయాన్ని మనం పట్టణాల్లో గ్రామాల్లో చూస్తున్నామని, ఇవాళ ఏ గ్రామానికి వెళ్లిన, ఏ మనిషిని కదలిచ్చినా, ఏ అక్క చెల్లి తోని మాట్లాడిన మాకు కెసిఆర్ గారి పాలనే బాగుందని తిరిగి కేసీఆర్ రావాలని కోరుకోవడం జరుగుతా ఉంది అని పేర్కొన్నారు. ఇవాళ తెలంగాణ



రాష్ట్రం తిరిగి బాగుపడాలంటే తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం బాగుంటుందని, ఈ ప్రజలు బాగుంటారని ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. రాష్ట్ర అవతరణ రోజున ప్రజలందరూ పండగ వలె సంబరాలు చేసుకుంటూ, అలాగే రాష్ట్ర బాగోగుల కొరకు, ప్రజల అభివృద్ధి కొరకు, ప్రజల ఆర్థిక అభివృద్ధి కొరకు కెసిఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ ముక్తకంఠంతోని చెబుతున్నారన్నారు.రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో ప్రజలందరూ సంతోషంగా పాల్గొంటున్నారని, ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,నాయకులు లైసెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, కనుకుర్తి కార్తీక్, రామగిరి చంద్రమౌళి, రహీం,జావీద్, గండు రంగయ్య, వెన్నం రవీందర్, పల్లె మధు, బైరం నటరాజ్, జుబేర్, వైద శ్రీనివాస్, మహబూబ్, బొడ్డుపల్లి రామ్మూర్తి, లవన్ కుమార్, కొంతం సురేష్, వరాల సంపత్, బొంకూరి అఖిల్, బొడ్డుపల్లి రమేష్, కమటం శ్రీధర్ పటేల్, ప్రేమ్ కుమార్, ఆదిల్, కుక్క మనోజ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, మెట్టు సమ్మయ్య గౌడ్, ముత్యం లక్ష్మణ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో

# నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల

### - అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం,సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు- దశాబ్ద కాలం తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి- పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ప్రలోభాలకు, పైరవీలకి తావు ఉండదు..పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నియోజకవర్గం జూన్ 02 (తెలంగాణపత్రిక) పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పరకాల నియోజకవర్గం లోని అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి , టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య , అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా స్టాల్స్, ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేసిన వారిని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు.పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది,గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. తెలంగాణ స్ఫూర్తిని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని అభినందిస్తూ అమరులైన వారికి నివాళులర్పిస్తూ పండుగ వాతావరణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం



దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని అన్నారు.పరకాల నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుందని అన్నప్పటికీ కూడాతెలంగాణ రాష్ట్రం ఇచ్చింది తల్లి సోనియమ్మ అని,పార్లమెంటులో బిల్లు పెట్టినప్పుడు ఫామ్ హౌస్ లోపడుకున్నావారు,తెలంగాణ తెచ్చింది మేమే అని కొన్ని సంవత్సరాలు పాలిచ్చి ఇదంతా దోచుకుని దనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు అని తెలిపారు. తెలంగాణ వస్తే రైతులు బాగుపడతారని ఆశిస్తే ఐదు ఆత్మహత్యలలో దేశంలోనే మూడవ స్థానంలో బీఆర్ఎస్ పాలకులు తెలంగాణను నిలిపారు అని అన్నారు

## తహశీల్దార్ కార్యాలయం నందు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






కరీంనగర్ టౌన్,జూన్2(తెలంగాణ పత్రిక)తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మానకొండూర్ మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహశీల్దార్ కార్యాలయం నందు,తహశీల్దార్ కె.విజయ్ కుమార్ జెండా ఎగరవేశారు.ఆయన మట్లాడుతూ స్వరాష్ట్రం సాధన కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాడినా అమరులకు జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ఇల్లంతకుంట జూన్ 2 తెలంగాణ పత్రిక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రభుత్వం కార్యాలయం తో పాటు వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఫారూఖ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శశికళ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి , మాజీ జడ్పిటిసి సిద్ధం వేణు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి, చాకలి అయిలమ్మ విగ్రహానికి పూల మాల వేసి జాతీయ జెండా తో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసారు.

## “నూతన తహసిల్దార్ సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ...



ఎల్లారెడ్డి, జూన్2(తెలంగాణ పత్రిక):తాహసీల్దార్ గా ఆకుల సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దార్ గంగసాగర్ బదిలీపై బీబీపేట్ మండలానికి వెళ్లారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ భూభారతి,ఇతర సర్టిఫికెట్లు,వివిధ అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని చెప్పారు.ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.కాగా డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి,ఆర్ఐ సాహిత్య,సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



నేరేడుచర్ల : బిజూన్ 06 తెలంగాణ పత్రికతెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం నేరేడుచర్ల లోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సైదులు జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని జరిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, నేరేడుచర్ల మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రవీందర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి , వ్యవసాయ అధికార కార్యాలయంలో వ్యవసాయ అధికారి జావిద్, , విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ శ్రీనివాస్ లు జెండాలు ఆవిష్కరించి తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ విశిష్టతను కొనియా డారు. మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బందిలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఎగిరిన మువ్వన్నెల జెండా



తెలంగాణ పత్రిక, వేములపల్లి జూన్ 2:వేములపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎగిరిన మువ్వన్నెల జెండా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను తాసిల్దార్ హేమలత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ స్వరాష్ట్ర పోరాటంలో త్యాగాలు మరువలేనని , ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ ప్రాణ త్యాగాలు చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ మహేందర్ రెడ్డి ,మండల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, పోలీస్ సిబ్బంది,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ లో తిరంగా ర్యాలీ

పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 2. పోతంగల్ మండల కేంద్రంలోని ఆపరేషన్ సింధూరం విజయవంతం అయిన సందర్భంగా పాత పోతంగల్ నుండి జాతీయ పథకాలతో జై భారత్ వందేమాతరం అంటూ నినాదలతో భారీ ర్యాలీ బస్టాండ్ వరకు నాయకులు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... దేశం కోసం జవాన్ జవాన్లు చేసిన పోరాటాలను గుర్తు చేసి ర్యాలీలో వారిని స్మరించుకున్నారు ఫాల్గావ్ ఉగ్రదాడిలో అమరులైన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఏఎంసి చైర్మన్ గైక్వాడ్ హనుమంతు బిజెపి మండల అధ్యక్షుడు కూల్లూరి హనుమాన్లు ప్రకాష్ పటేల్ నాగం సాయిలు ఏఎంసి డైరెక్టర్ సాయిలు మన్సూర్ డాక్టర్ ఎంఏ హకీమ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్టం. ఎంపీడీవో సునీత

నూతనకల్, జూన్ 2,(తెలంగాణ పత్రిక ) నూతనకల్ మండల కేంద్రంలో ఎంపీడివో ఆఫీస్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ వేడుకలో ఎంపీడివో సునీత జాతీయ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగం, బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శశికళ,ఏపీవో శ్రీరాములు, సిబ్బంది, తదితరులు ఈ వేడుకలలో పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### వేడుకలలో జాతీయ జెండాను ఎగురవేసిన మంత్రి కొండా సురేఖ- వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్, 2 (తెలంగాణ పత్రిక):హన్మకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయ ఆవరణంలోని పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో మంత్రి కొండా సురేఖ, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించారు. వివిధ పోలీస్ విభాగాలు పరేడ్ లో పాల్గొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, జిల్లా సమగ్ర ప్రగతిని వివరిస్తూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ప్రజలకు సందేశం ఇచ్చారు. రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణం, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, ఆర్టీసీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాలు, మత్స్య, తదితర శాఖలు ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ తయారు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ ఆకట్టుకునేలా రూపొందించిన ఆయా శకటాల సంబంధిత శాఖల అధికారులకు మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలిపారు. పలు గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పలువురు పోలీస్ అధికారులకు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా సేవా పతాకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర జిల్లా అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకలకు ముందుగా అదాలత్ జంక్షన్ లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు బయలుదేరారు.

## కల్లూర్ పాఠశాలలో చిన్నారి జన్మదిన వేడుకలు....

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 2. పొతంగల్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కల్లూర్ పాఠశాలలో కొత్తపల్లి గ్రామ నివాసి పుప్పల సతీష్ కుమార్ కుమార్తె బౌద్ధిక జన్మదినన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కల్లూర్ యందు విద్యార్థిని విద్యార్థులకి మండల విద్యాధికారి లోల శంకర్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణి చేశారు. చిన్నారి భౌతికకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు చిన్నారి బౌద్ధికకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యామ్ ఉపాధ్యాయులు శరత్ బాబు హన్మాండ్లు మౌనిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మయూరి మహేష్ సాయిలు చంద్రశేఖర్ అజాద్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చేర్పించిన హెచ్ఎం



కామారెడ్డి, జూన్ 2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం మాందాపూర్ పాఠశాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల ప్రధానో ఉపాధ్యా యు డు చింతల ప్రభాకర్ 2025-2026 విద్యాసంవత్సరానికిగను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మహ్మదాపూర్ లో తన ఇద్దరు పిల్లలు 1)చింతల మృణాళిని. 3వ. తరగతిలో(2)చింతల శివ కేశవ్ 1 వ. తరగతి లో సోమవారం చేర్పించారు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతల ప్రభాకర్.ఈ సందర్భముగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ విద్యాసంవత్సరం నుండి మా పాఠశాలలో మొదలుతు న నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ. తరగతులు (2) ఎల్కేజీ నుండి 5వ.తరగతి వరకు హిందీ మరియు సామాన్య,సాంఘిక విషయ భోధన(3)1వ.తరగతి నుండి 5వ.తరగతి వరకు కంప్యూటర్ విద్య(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)(4)డిజిటల్ తరగతులు(5)నాణ్యమైన విద్య మరియు భోజనం(6)అనుభవం గల 8మంది ఉపాధ్యాయ బృందం ఇలా ఎన్నో వసతులు గల మా పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే ఒక అవకాశాన్ని మాకు కల్పించాల్సిందిగా నా విజప్తి.ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ప్రత్యూష,ఉపాధ్యాయులు శ్యామ్,వెంకటేశ్వరరావు,వెంకటేశంగర్లు పాల్గొన్నారు

# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం

### - ఎందరో అమరవీరుల త్యాగాల తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అమరవీరుల త్యాగాలు మరువలేనివి- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 02,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ భోర్కడే ,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి . ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితంగానే ఈరోజు మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అన్ని అన్నారు. వారి బలిదానాలను మనం ఎన్నటికీ మర్చిపోకూడదు అని ఉద్ఘాటించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరుల సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి, డిఈలు, ఏఈలు, జి.హెచ్.ఎం.సి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లిలో

# డ్రగ్స్ కలకలం - ఆరుగురు అరెస్ట్



**హైదరాబాద్,జూన్ 02:** హైదరాబాద్ మహానగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపుగుతుంది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అద్దంకి నుంచి వచ్చి కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్ కాలనీలో డ్రగ్స్ విక్రయిస్తున్నారు ఈ నిందితులు. కాగా, పక్కా సమాచారంతో దాడి చేసిన ఎస్ఓటీ పోలీసులు.. ఆరుగురు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేశారు. ఇక, ఈ నిందితుల నుంచి సుమారు 800 గ్రాముల ఎపిడ్రిన్, హెరాయిన్, 5 మొబైల్ ఫోన్లు, రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ డ్రగ్ ముఠాలో తిరుపతికి చెందిన ఓ కానిస్టేబుల్ ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నట్లు హైదరాబాద్ ఎస్ఓటీ పోలీసులు వెల్లడించారు.మరోవైపు, సికింద్రాబాద్ లో కూడా భారీగా డ్రగ్స్ ను టీఎస్ నాబ్ పట్టుకుంది. నైజీరియాకి చెందిన ఇమాన్యుయల్ ను అదుపులోకి తీసుకున్నారు. ఇమాన్యుయల్ నుంచి 150 గ్రాముల కొకైన్ పాటు ఎక్స్టసీ పిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. రెండు కోట్ల పైచిలుకు డ్రగ్స్ ని స్వాధీనం చేసుకున్నారు టీఎస్ నాబ్ సిబ్బంది. చదువుకోవడానికి ఇండియాకు వచ్చి డ్రగ్స్ అమ్ముతున్న ఇమాన్యుయల్.. ఇండియా నుంచి వస్త్రాల ఎగుమతి పేరుతో డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. ఒకడంత వస్త్రాల ఇంపోర్ట్ ఎక్స్ పోర్ట్ పేరుతో డ్రగ్స్ బిజినెస్ కొనసాగించాడు. ఒక్క నెలలోనే కోటి రూపాయలకు పైచిలుకు డ్రగ్స్ ను ఈ నైజిరియన్ అమ్మినట్లు తేలింది. ఇండియా– నైజీరియా మధ్య పలుమార్లు తిరుగుతూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేశాడని టీఎస్ నాబ్ అధికారులు వెల్లడించారు

## కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ఐఐటి ర్యాంకర్ మునీబ్ కు సన్మానం



కామారెడ్డి ,జూన్ 2 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ సంజీద తబస్సుమ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల కుమారుడు సయ్యద్ మునీబ్ జాతీయ స్థాయిలో ఐఐటి లో 2664 ర్యాంక్ సాధించిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కర్షక్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కె రషీద్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మునీబ్ జాతీయ స్థాయిలో 2664 ర్యాంక్ సాధించడం జిల్లాకే గర్వకారణం అని అన్నారు.కష్టపడి చదివితే ఎంతటి ఉన్నత లక్ష్యాన్ని అయినా సాధించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్వ వెంకటరమణ,విజయరామరాజు,కిషన్ లు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక,వేములపల్లి జూన్ 2:వేములపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శారదా దేవి ప్రభులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు,మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



మల్యాల 2 జూన్ తెలంగాణ పత్రిక :మండలంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి కార్యదర్శి వరలక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, డైరెక్టర్ లు కనకట్ల జలంధర్, బర్ల లింగయ్య, ముప్పారపు సాగర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నేరేడుచర్ల:బిజూన్ 2 తెలంగాణ పత్రికనేరేడుచర్ల మండలంలో దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాలలో అలనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. బాల్య మిత్రులు ఒకరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు కోణతం వెంకట్ రెడ్డి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు. పి.సత్య నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు అచ్చయ్య,యాదయ్య, సైదీరెడ్డి, గుప్తా,వీరభద్ర శర్మ,రవీందర్, మేరి లలిత, జ్యోతి,పూర్వ విద్యార్థులు పాల్వాయి లావణ్య,వనిత,జ్యోతి, స్వాతి,సుజాత, నాగరాజు,సుధాకర్, వెంకటేశ్వర్లు, శీను, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 2:తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా సాధించుకున్నదే.. తెలంగాణ రాష్ట్రం అని, ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజా రక్షణే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సిఐలు, ఆర్ఐలు, యస్.ఐలు , సిబ్బంది పాల్గొన్నారు.

# జాతిపిత విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పాలకుర్తి జూన్ 02 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల. ఝాన్సీ రెడ్డిపాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య నాయకులు, మండల ఆర్యవైశ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు



# తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డీసీపీ పుల్ల కరుణాకర్

**- ఉత్తమ సేవలకు గుర్తింపు డీసీపీని అభినందించిన సీపీ**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 02 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం మహోన్నత, సేవా పతకాలను ప్రకటించిందని ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ డీసీపీ పుల్ల కరుణాకర్ తెలంగాణ పోలీసు సేవ పతకం



కు ఎంపిక కావడం జరిగిందన్నారు. పెద్దపల్లి డీసీపీ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డీసీపీ పుల్ల కరుణాకర్ ను సీపీ అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.పోలీస్ శాఖ లో అంకితభావంతో, నీతి నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఉత్తమ సేవా పతకాలు అందుకున్న అధికారులు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిగురుమామిడి,జూన్02 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుని పన్నెండవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్బంగా చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.అనంతరం పార్టీ కార్యాలయం లో జాతీయ జెండా ఎగురవేసి అమరవీరులకి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అరవై ఏండ్ల కల నిజమైన రోజు. దశాబ్దాల ఆశయాలు, ఆశలు,ఆకాంక్షలు ఫలించిన రోజు.అసాధ్యాన్ని సుసాధ్యం చేసి,అసంభవం అనుకున్న ఎన్నో కార్యాలను సుసంభవం చేసిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని అన్నారు.నీళ్లు, నిధులు,నియామకాలు ఈ నినాదాలే నాటి నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఊపిరి పోశాయి. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని అన్నారు.ఆనాడు ఎన్నో పార్టీ లు తెరపైకి వచ్చాయి కానీ కాలగర్భంలో కలిసిపోయాయి.వ్యక్తులు వచ్చారు వ్యవస్థలో కలిసిపోయారు.కానీ బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తో తెలంగాణ ప్రజల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి.ఉద్యమ నేత కేసీఆర్ పిలుపు తో యావత్ తెలంగాణ విద్యార్థి లోకం ముందుకు వచ్చింది.ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని చెబుతూ నిత్యం భావజాల వ్యాప్తికి కృషి చేసి విద్యార్థి లోకాన్ని తట్టి లేపారు అని అన్నారు.అరవై ఏండ్ల కల కేవలం కేసీఆర్ వల్లే సాధ్యం అయ్యిందని గుర్తుచేశారు.పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమాన్ని



కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపించి పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా రమణారెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి,గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మరం శివ ప్రసాద్,బిల్లా వెంకట్ రెడ్డి, పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,నాయకులు దుడ్డెల లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహంకాళి కొమురయ్య,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ ముద్దం...





**- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు: కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 02 తెలంగాణ పత్రిక :ఎందరో అమరుల బలిదానం,సబ్బండ వర్ణాల యోగదానం,నాలుగు కోట్ల ప్రజల ఉద్యమ ఫలితమే ఈ మన తెలంగాణ అన్ని ముద్దం నరసింహ యాదవ్ ఉన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలతో ఓల్డ్ బోయిన్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ను కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్,పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి ఆశయాలను సాకారం చేస్తూ,తెలంగాణ ప్రజల త్యాగాలు, పోరాటాల ఫలంగా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ విప్లవస్ఫూర్తి తో నిండిన ఈ నేల అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని,రాష్ట్ర ప్రజలకు శాంతి,సౌభాగ్యం కలగాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు..ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శాలువా కపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సదాశివపేట పోలీస్ స్టేషన్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

సదాశివపేట, జూన్ 2,( తెలంగాణ పత్రిక ) సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సి ఐ మహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అరవై ఏళ్ళ కల అన్నారు. ఎందరో విద్యార్థుల త్యాగాలతో ఈ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. అమరులు కోరుకున్న తెలంగాణ సాకారమైందని ఆ తెలంగాణ ను అభివృద్ధివైపు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది లో పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గజ్వేల్ ప్రతినిధి, జూన్ 02,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ రాంప్రసాద్, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ సుజాత, పంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శి స్వప్న, ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కూరెల్లి శ్రీనివాస్ రెడ్డి లు జాతీయ జెండా ఎగురవేసి, రాష్ట్ర ఏర్పాటు లో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొద్దుటూరి శ్రీనివాస్, రెడ్డమైన రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు




రెడ్డమైన రవీందర్, తూం మహేందర్, ఇండ్ల కనకయ్య, కొంతం కర్ణాకర్, కోల ఉపేందర్, పంచాయతీ కారోబార్ శ్రీధర్ యాదవ్, పంచాయతీ సిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, సఫాయి కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే స్వరాష్ట్రం....

**- ఎస్సై వంశీకృష్ణ**

గంగాధర జూన్ 2 (తెలంగాణ పత్రిక) : గంగాధర పోలీస్ స్టేషన్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సై వంశీకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కొరకు వారు చేసిన త్యాగాలను మరువలేము అని అమరులకు జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గంగాధర జూన్ 2 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండల తహసీల్దార్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో అనుపమ రావు జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్నారు. ఎంతో మంది ఉద్యమ కారులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడితే స్వరాష్ట్రం సాధించుకో గలిగాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి...

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

మునగాల - ప్రతినిధి, జూన్ 2, ( తెలంగాణ పత్రిక) హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 10,11,12 న జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని



ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, వీరబోయిన రవి, వట్టెపు సైదులు, షేక్ సైదా, బచ్చల కూర స్వరాజ్యం, కొప్పుల రజిత,మిట్టగనుపుల ముత్యాలు, కొదమగుండ్ల నగేష్, దుగ్గి బ్రహ్మం, జూలకంటి విజయలక్ష్మి, మేకన బోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దర్గాను సందర్శించిన ఏసిపి మాధవి సీఐ రామకృష్ణ గౌడ్

హుజురాబాద్ జూన్ 02 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల ఏడో తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నది.ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి జమ్మికుంట పట్టణ సిఐ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గాను సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి బందోబస్తు గురించి కమిటీకి సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవి కి శాలువాతో సన్మానించినారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్



హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్,దర్గా కమిటీ సభ్యులు మొహమ్మద్ అబ్బాస్,ఇమ్రాన్,ఇర్ఫాన్,సమీర్,అక్రమ్,అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు ఉద్యమించాలి...

ఆసిఫాబాద్, జూన్ 02,( తెలంగాణ పత్రిక) తెలంగాణ స్వరాష్ట్రం కోసం అమరులైన తెలంగాణ అమరవీరుల స్ఫూర్తిగా తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని టి యు డబ్ల్యూ జే - ఐ జె యు ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ అన్నారు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసిఫాబాద్ లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు జర్నలిస్టు సంఘం నాయకులు నివాళులు



అర్పించారు ఈ సందర్భంగా అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కోశాధికారి అడప సతీష్ ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్ జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సురేష్ చారి రాధాకృష్ణ చారి రవి సయ్యద్ విజయ్ పాల్గొన్నారు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...





## - ప్రభుత్వ కార్యాలయాలలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

కొడిమ్యాల జూన్ 02. (తెలంగాణ పత్రిక):జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మండలోజు కిరణ్ ,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప. వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి.మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర విశిష్టతను వివరిస్తూ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మండలోజు కిరణ్ ఎంపీడీవో స్వరూప మండల వ్యవసాయ అధికారి.పి. జ్యోతి.జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్...

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 2:వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన మాతంగి రవి- సునీత గారాల కుమార్తెలు రక్షిత, సురక్షింత ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవము భీమవరం కళ్యాణ మండపం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, ఆమనగల్లు తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్ తో కలిసి చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ కోల సైదులు, మెరుగు జానీ, మాతంగి ప్రసాద్ (కార్యదర్శి), భరత్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోల పెద్ద సైదులు, సైదులు అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావం అమరవీరులకు అంకితం

బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ అన్నారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన వీరుల త్యాగాలను స్మరిస్తూ హృదయపూర్వక ఆశిస్తున్నామని వారి సంకల్పం ధైర్యము తెలంగాణ ప్రజలకు చిరస్థాయి స్ఫూర్తి ఐక్యత అభివృద్ధి ప్రగతిలో తెలంగాణ రాష్ట్రం నవ శిఖరాలను అదిరోయించాలని కోరుకుందాం సుసంపన్న భవిష్యత్తు కోసం కలిసి కృషి చేయాలి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ



బంగారు శ్రీనివాసులు వైస్ ఎంపీపీ కోటేశ్వర్ యం రామకృష్ణ మాసన్న మీసాల పాండు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# హక్కుల సాధనకై తెలంగాణ అమరవీరుల స్ఫూర్తిగా ఉద్యమించాలి...

## - టీయూడబ్ల్యూజే ( ఐ జే యూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) : తెలంగాణ స్వరాష్ట్రం కోసం అమరులైన తెలంగాణ అమరవీరుల స్ఫూర్తిగా హక్కుల సాధనకై ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం ( టీయూడబ్ల్యూజే -ఐజేయు ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి ఆడప సతీష్, ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్



, టీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టులు అబ్దుల్ హన్నన్ , సురేష్ చారి, రాధాక్రిష్ణ చారి, రావి, సయ్యద్ సొజర్ , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన కొండగుర్ల కమలాకర్‌కు సన్మానం

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో గౌరవ డాక్టరేట్ పొందిన కొండగుర్ల కమలాకర్ కు అభినందన సమావేశం నిర్వహించారు. సిపిఐ నాయకులు కమలాకర్ ను శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి అభినందనలు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముడుపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కమలాకర్ విద్యార్థి దశలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) లో పనిచేశారన్నారు. ఉన్నతంగా చదువుకొని సమాజాభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేయడం అభినందనీయమన్నారు. నేటి విద్యార్థి యువకులకు ఆదర్శమన్నారు. సమాజా అభివృద్ధికి కృషి చేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో కమలాకర్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సిపిఐ నాయకులు కోరారు.ఈ సందర్భంగా కమలాకర్ సిపిఐ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర నాయకురాలు



కామ్రేడ్ ముడుపు నలిని రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ అరుణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కుంటాల రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కామ్రేడ్ తబ్రెజ్ ఖాన్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ అమీనా బేగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థాంగి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు నర్సింగరావు, దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాందాస్, సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మంగపేట,జూన్ 02(తెలంగాణ పత్రిక)మంగపేట మండలం తెలంగాణ సెంటర్ లో తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి తెలంగాణ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి (మంగపేట ) గుండేటి రాజుయాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య,పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్,ములుగు జిల్లా నాయకులు తాటి కృష్ణ, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్,మండల మహిళ మాజీ అధ్యక్షులు కాటూరి సుగుణ, పిఎసిఎస్ డైరెక్టర్ అచ్చ సత్య నారాయణ , పార్టీ నాయకులు అయూబ్, బుట్టో, బంగారయ్య, బొల్లె శ్రీనివాస్, బోగా బాబు,,బోర్ నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,మండల ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి కేక్కం జగదీష్,యూత్ నాయకులు సుంకోజు



ప్రశాంత్, ముప్పారాపు సందీప్, పిల్లలమర్రి వేణు,సారయ్య, గ్రామ సోషల్ మీడియా వారియర్స్ మూగల రాము, బొడ మహేష్, కాపుల సతీష్, చెన్నూరి రాజేష్,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

గొల్లపల్లి జూన్ 02( తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండలం వ్యాప్తంగా ప్రభుత్వ ప్రభుత్వ అధికారులు సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక తాసిల్దార్ వరందన్, ఆవిష్కరించారు వ్యవసాయ మార్కెట్, రక్షకబట నిలయం మండల ప్రజా పరిషత్ విద్యుత్ కార్యాలయం ప్రభుత్వ కార్యాలయ తో పాటు గ్రామ పంచాయతీలు తెలంగాణ ఎగురవేసి మహాత్ముల చిత్రపటాలకు పూల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర విశిష్టతను విస్మరిస్తూ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరుల ఆత్మ శాంతి చేకూరాలని ఆకాంక్షించారు సందర్భంగా ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరందన్ ,మార్కెట్ చైర్మన్ బీమా సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,ఎంపిడిఓ రామ్ రెడ్డి, సూపర్డెంట్ రవీందర్ రావు, ఎంఈఓ జమున దేవి,కరుణ శ్రీ ,వెటర్నరీ డాక్టర్ రవీందర్, ఎస్ సిహెచ్ సతీష్,గొల్లపల్లి పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి మార్కెట్ పాలక వర్గ



సభ్యులు, కొక్కుల జలందర్, అంతేనా శివయ్య, నక్క రాజయ్య, దస్తగిరి, లక్ష్మణ్ రావు, చాడ సత్తయ్య, వెంకటరమణ, కట్ట లక్ష్మణ్ ప్రజాప్రతి నిధులు నాయకులు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు

# నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు

మంగపేట జూన్ 02 (తెలంగాణ పత్రిక)మండలం పాత చీపురుదుబ్బా గ్రామానికి చెందిన బట్టు సూర్యం ఇటీవలే మృతి చెందగా ఈరోజు వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, జిల్లా నాయకులు తాటి కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, జిల్లా మహిళా నాయకురాలు, కొమరం ధనలక్ష్మి, ఎస్టి సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేక్కం జగదీష్,రాజుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు చదలవాడ సాంబశివరావు,పార్టీ నాయకులు, మాలికంఠ శంకర్, సుధాకర్ రెడ్డి,యాలవర్తి శ్రీనివాస్, దంతేనపల్లి నరేందర్,కర్రీ శ్రీనివాస్,హుసేన్ , రాయసాహెబ్,జనార్దన్, యూత్ నాయకులు



ముప్పారాపు సందీప్, బాస శేఖర్,మండల సోషల్ మీడియా ఇంచార్జ గుడివాడ శ్రీహరి, తిమ్మంపేట గ్రామ సోషల్, పూజారి సతీష్, తదితరులు పాలుగోన్నారు,

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

మంగపేట జూన్ 02 (తెలంగాణ పత్రిక) మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, కార్యదర్శి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరి నాగయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరి నాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క బుచ్చంపేట గ్రామానికి 18 గృహాలను మంజూరు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ మద్దెల లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి రాచకొండ సోమయ్య, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ పల్లె శోభన్ బాబు, యూత్ నాయకులు ఎడ్ల నరేష్, జంగం భానుచందర్, సీనియర్ నాయకుడు



గడ్డం శ్రీహరి, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగెల్లి పరశురాం, నాలి రాంబాబు, కాటూరి నవీన్, గడ్డం పరమేష్, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని తెలంగాణ జాతిపితగా గుర్తించాలి





సదాశివపేట,జూన్ 2, ( తెలంగాణ పత్రిక)సోమవారం నాడు సదాశివపేట పట్టణంలో పద్మశాలి పట్టణ కుల బాంధవులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. మాట్లాడుతూ ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ గారు మొదటిసారిగా 1931లో మహాత్మా గాంధీని దర్శించడం అయినది. గాంధీ గారి సూచనలు వరకు జాతీయోద్యమంలో పాల్గొని 1935 సంవత్సరంలో అరెస్ట్ కావడం జరిగింది, 1939 సంవత్సరంలో నిజాం రాష్ట్రంలో 500 కిలోమీటర్ల సైకిల్ యాత్ర మరియు ప్రజల స్థితిగతులను తెలుసుకోవడమైనది నిజాం యొక్క నిరంకుశ పరిపాలన సహించలేక నాలుగవ డిసెంబర్ 1947 నాడు నిజాంపై బాంబు దాడిలో పాల్గొనడం. 1952 లో ఆసిఫాబాద్ నుండి మొదటి శాసనసభ ఎమ్మెల్యే మెంబర్ ఎన్నుకొనబడినారు. 1957లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా ఎన్నుకోబడినారు, ఐదు సార్లు శాసనసభ్యులుగా ఎన్నుకోబడిన, జనవరి 11 1960లో రాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్ గా ప్రమాణ స్వీకారం గావించారు 1969 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి క్యాబినెట్ మినిస్టర్ కు రాజీనామా చేసిన తొలి క్యాబినెట్ మంత్రివర్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొలిసారిగా బీసీ రిజర్వేషన్ సాధించిన మహనీయులు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేకల జనార్ధన్, గౌరవాధ్యక్షులు అంబటి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఉపాధ్యక్షులు చిలువరి వెంకటేశం, కోశాధికారి చింత చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రవీందర్, సభ్యులు చింతా ఆనంద్ కుమార్, చిలువరి రవికుమార్ మరియు పట్టణ పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయ చైర్మన్ పదవిలో ఆదివాసులని నియమించాలి...

**- గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్**



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జూన్ 2ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆదివాసీ కే ఇవ్వాలని గొండ్వాన సంక్షేమపరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు.సోమవారం నాడు మీడియా ముఖంగా పూనెం సాయి మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసుల ఓట్ల సమయంలో మాత్రమే గుర్తుకు వస్తారు తప్ప, పదవులలో నియమించేటప్పుడు, ఆదివాసీలు ఎందుకు గుర్తురారని ఆయన ప్రశ్నించారు. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడానికి ఒక్క ఆదివాసీ దొరకడం కనబడటం లేదా అని నిలదీశారు .ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా గత తెరాస ప్రభుత్వం లో లంబాడి వర్గం కు చెందిన గోవింద్ నాయక్ నియమిస్తే, మళ్లీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ లంబాడి వర్గానికి చెందిన,బానోత్ రవిచందర్ కి ఇవ్వడం ఎంతవరకు సమన్యాసం అని అన్నారు. గ్రంథాలయం చైర్మన్ పదవి కనీసం డిగ్రీ కూడా పూర్తి చెయ్యని వారికి ఇవ్వటం విడ్డూరం అని అన్నారు,లంబాడి వర్గం చెందిన వారిని చైర్మన్ గా ఉంటే, ఆదివాసీ ప్రాంతం అభివృద్ధి కాకుండా అడ్డుకుంటున్నారని వ్యక్తం చేశారు.ఇది ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే మొదటి స్థానం ములుగు అవుతుందని హెచ్చరించారు.

# జీలుగా విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ

వెల్దుర్తి,జూన్,02 (తెలంగాణ పత్రిక): పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతంగా మారి అధిక దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు.మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో మంగళవారం జీలుగా విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ప్రభుత్వం నుండి 50% సబ్సిడీపై 130 బస్తాల జీలుగు సరఫరా చేస్తున్నామని తెలిపారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు కార్యాలయంలో సంప్రదించాలన్నారు. త్వరలోనే జనుము విత్తనాలు అందుబాటులోకి వస్తాయని రైతులు పచ్చిరొట్ట విత్తనాలు వేసుకొని అధిక దిగుబడి పొందాలని సూచించారు



# మంజులాపూర్ పిఎసిఎస్ సొసైటీలో జండా ఆవిష్కరణ

నిర్మల్ రూరల్:- మంజులాపూర్ జూన్ 2 తెలంగాణ పత్రికఈరోజు పిఎసిఎస్ మంజులాపూర్ సొసైటీలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బర్మా గంగా దాస్,డైరెక్టర్ లింగారెడ్డి,సొసైటీ సిబ్బంది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జెండాను ఎగరవేయడం జరిగినది.



# జాతీయస్థాయిలో సత్తా చాటిన రేస్ కళాశాల.

కోదాడ : జూన్ 02 ( తెలంగాణ పత్రిక )జాతీయస్థాయి ఐఐటి కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై మే నెలలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఎంట్రన్స్ ఫలితాలను సోమవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కేటగిరి వారిగా ఇస్లావత్ ఉత్తేజ్ 988వ ర్యాంక్, పి .వంశీ 3110 వ ర్యాంక్, పి.సూర్యప్రకాష్ 3277, సయ్యద్ హుజైఫా 4477 ర్యాంకుల సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వసంత వెంక రెడ్డి మాట్లాడుతూ దేశంలో పేరొందిన 23 ఐఐటి కళాశాలలో ప్రతి ఏడాది రేస్ విద్యార్థులు వివిధ కోర్సులలో ఇంజనీరింగ్ సీట్లు పొందుతున్నారు. ఈ ఏడాది అడ్వాన్స్ ఫలితాలలో 10 మంది



విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందించ దగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ విద్యను రేస్ కళాశాల అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే స్వరాష్ట్రం ఆర్టిఏ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన: డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్దికే పాల్గొన్న ఎంవిఐ జయచందర్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 02 తెలంగాణ పత్రిక :సికింద్రాబాద్ ఆర్టిఏ కార్యాలయంలోలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్దికే జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ అఫ్రిన్ సిద్దికే మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం కొరకు వారు చేసిన త్యాగాలను మరువలేం అని కమిషనర్ అఫ్రిన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏవోస్ వాణీ,యాదమ్మ , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ జయచందర్,



అవినాష్ చౌహాన్,నరసింహస్వామి,నేహా, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.లావణ్య,కార్యాలయ అధికారులు, హెూంగార్డ్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ సెంటిమెంట్ తో బిఆర్ఎస్ దోపిడీ పాలనతో దగాచేసింది

**- సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజుద్దీన్**

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక ) జూన్ 2: సదాశివపేట: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తెలంగాణ ప్రజల బతుకులు మారలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ సెంటిమెంట్తో దొరల దోపిడి పాలనలో దగా పడిందని సిపిఐ జిల్లా కార్యదర్శి వారి సభ్యుడు తెలంగాణ సెంటిమెంట్ ను రెచ్చ గొడుతూ దొరల దోపిడి పాలనలో దగా పడిందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ అన్నారు. సోమవారం సదాశివపేట లోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి మండల కార్యదర్శి శంకరప్ప, బుజ్జమ్మ, అనుసుజ,



సాధిక్ అలీ, ముస్తఫా, మైబెల్లి, గౌస్, బిపాషా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత కేసిఆర్....

గుండాల, తెలంగాణ పత్రిక:తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాం అంటే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,తెలంగాణ జాతిపిత కెసిఆర్ కారణమని రాష్ట్ర టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొ%శీ%గిడి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగఫలం, 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం ఈ రాష్ట్ర అవతరణ వేడుకలకు కారణమని పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ.ఖలీల్, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మద్దుల బాల్ రెడ్డి, చెన్నారెడ్డి,కో ల్కొండ రాములు,



నర్సిరెడ్డి, గిరి కత్తుల శ్రీనివాస్, విద్యాసాగర్ రెడ్డి, కొమ్మ గళ్ళ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన తాసిల్దార్ వరంధన్

గొల్లపల్లి జూన్ 02 (తెలగాణ పత్రిక)గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయం సోమవారం మండలం లోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేశారు గ్రామాల ప్రజా పంపిణీ డీలర్ల భూ భారతి అవగాహన సదస్సుకు సంబంధించి సమావేశం ఏర్పాటు చేశారు ఇట్టి సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆ గ్రామంలో ఒకరోజు ముందుగానే డబ్బు చాటింపు ద్వారా సదస్సులు సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలని అదేవిధంగా సదస్సులో రైతులు తమ సమస్యలను రాసి ఇచ్చే దరఖాస్తులను ఒకరోజు ముందుగానే గ్రామపంచాయతీలో బోర్డులు పెట్టి ప్రజలకు తెలిసే విధంగా ఉండాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు తాసిల్దార్ వరందన్ ఆదేశాలు జారీ చేశారు తాసిల్దార్, ఈ కార్యక్రమంలో మండల



పరిషత్ అభివృద్ధి అధికారి రామ్ రెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి, గిరిధర్లు అనూష, జీవన్ ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 2 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు.తెలంగాణ పోరాటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండే మొదలైందని గుర్తు చేశారు.ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ అధికారులు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**- డిసిసి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ**

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూన్ 2:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతోపాటు కార్యకర్తలతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించినారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఎంతోమంది ఉద్యమకారులు పోరాటాలు త్యాగాల ఫలితంగా వచ్చిన ఈ తెలంగాణలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ వారందరి త్యాగాలను గుర్తించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తూ, మనం సాధించుకున్న తెలంగాణ లో నాడు నియంతృత్వ పాలకుల చేతులు ఉన్నదని గమనించి ఈ రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలందరికీ రుణపడి ఉంటామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందని, అభివృద్ధి సంక్షేమం విషయంలో ముందడుగు వేస్తున్నది, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం , డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, ముస్తాక్ అహమ్మద్, వెన్న రాజ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 2 (తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలంలోనీ నర్సాపూర్ డబ్ల్యూ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం రోజున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది జెండా ఆవిష్కరించిన అనంతరం పలువురు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల పునాదులపై పోరాడి తెచ్చుకున్న తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల కలలు నెరవేరిన రోజు ఈ రోజు అంటూ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ లలిత జీవన్ రెడ్డి గ్రామ సెక్రెటరీ మైమ్మవతి పాఠశాల యాజమాన్యం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామ కారోబార్ పుట్టి నర్సయ్యఅంగన్వాడీ టీచర్లు ఆయాలు,ఆశ వర్కర్లు గ్రామ పారిశుద్ధక కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 02 జూన్( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా స్థానిక శాసనసభ్యులు కు ఙంనేని సాంబశివరావు సమావేశాన్ని ప్రారంభించారు అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండు ఏళ్ళు నిండాయి. ఈరోజు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు శుభాభినందనలు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుంది. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకునేందుకు గర్వ పడుతున్నాను. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా పెద్దలందరికీ... పేరు పేరునా ప్రణామాలు.తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది.తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందిఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది.

### ఆడబిడ్డలకు అండదండలు:-

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది.

### రైతులకు రుణవిముక్తి :-

దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోందిగత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం.సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం.భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోంది.నిరుపేదలకు సన్నబియ్యంపేదల ఆకలి తీర్చటంతోపాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నాం.

### ఎస్సీవర్గీకరణతో సామాజిక న్యాయం: -

సంక్షేమంతోపాటు సామాజికన్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ.పారదర్శకంగా కులగణన నిర్వహించి , బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### యువతకు ఉపాధి, ఉద్యోగాలు:-

ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసింది. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం.తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాం.25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టాం. పాఠశాలల అభివృద్ధికి విద్యాకమీషన్ ఏర్పాటుచేశాం.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంరాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం.రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం లక్ష్యం.రాష్ట్రంలో ఇప్పటికే గృహనిర్మాణాల ప్రారంభం. నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ.చెంచులకు ఇందిరమ్మ ఇళ్ళుగిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10వేల గృహాలు కేటాయింపు చేసాం.గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయానికి "ఇందిర సౌర గిరి జల వికాసం" కార్యక్రమం ప్రారంభం. హైదరాబాద్ కు అంతర్జాతీయ హంగులు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టాం. జీ.హెచ్.ఎం.సి లో కంటోన్మెంట్ విలీనం చేయాలన్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాం.ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలలో సరికొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అభివృద్ధి ప్రణాళికలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా వర్గీకరించాం. అవుటర్ రింగ్ రోడ్డు లోపల నగరాన్ని కోర్ అర్బన్ తెలంగాణ గా, ఔటర్ రింగ్



రోడ్డు- ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణ గా, రీజినల్ రింగ్ రోడ్డు అవల ప్రాంతాన్ని రూరల్ తెలంగాణ గా నిర్ణయించాం.వరంగల్ విమానాశ్రయాన్ని సాధించాం.విశ్వ వేదికపై తెలంగాణతెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించాం. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి భారీగా పెట్టుబడులు సాధించాం. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం. %ూ×% గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం.తెలంగాణ రైసింగ్ 2047 నేపథ్యంలో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుటకు పలు అభివృద్ధి కార్యక్రమాలుకు నాంది పలుకుతున్నాము.నీటిపారుదల శాఖ : సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ పనులు పూర్తి అయ్యి 3 పంప్ హౌసులు ప్రారభించండం జరిగింది. ప్రధాన కాలువ నుండి ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదల జరిగినది. ఉప ప్రధాన కాలువ పనుల టెండర్లు జరుగుతున్నవి. ఈ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,57,574 ఎకరముల కొత్త ఆయకట్టుకు మరియు చిన్న నీటి తరహా చెరువుల క్రింద గల 42,935 ఎకరముల స్థిరీకరించుటకు ప్రతిపాదించబడినది. సీతమ్మ సాగర్ బహుళార్ధక సాధక ప్రాజెక్ట్ కొరకు 3123 ఎకరములు భూ సేకరణ పూర్తి అయినది. మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా (పెద్దవాగు, తాలిపేరు, కిన్నెరసాని) 37,060 ఎకరములకు, 2354 చిన్న తరహా నీటిపారుదల వనరులు కలవు వీటి యొక్క ఆయకట్టు 129058 నీటిపారుదల వసతి కల్పించబడుచున్నది. రహదారులు మరియు భవనముల శాఖ : గత ఆర్థిక సంవత్సరంలో 415 కోట్ల రూపాయలతో 108 రహదారుల పనులు చేపట్టగా అందులో 75 పనులు పూర్తికాగా 33 పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో మారుమూల ఉన్న గ్రామీణ ప్రాంతముల అంతర్గత రహదారులు కలుపుతూ 24 రోడ్లు మరియు 18 బ్రిడ్జిలు నిర్మాణ పనులకు 195 కోట్లు మంజూరు కాగా 15 పనులు పూర్తి కాగా 37 పనులు పురోగతిలో ఉన్నాయి.

### జాతీయ రహదారులు, రైల్వే లైన్లు మరియు విమానాశ్రయ ఏర్పాటు...

జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు,పటిష్టమైన రవాణా వ్యవస్థ రూపొందించేందుకు గాను కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట మరియు భద్రాచలం నుండి కాళేశ్వరం వరకు జాతీయ రహదారులు నిర్మాణ పనులు మంజూరు దశలో ఉన్నాయి.పాండురంగాపురం నుండి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ నిర్మాణ పనులు మంజూరు అయినవి దీనిలో భాగంగా మొదటి దశలో పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైన్ పనులను పూర్తి చేయాలని కోరడం జరిగింది.కొత్తగూడెంలో విమానాశ్రయ నిర్మాణానికి ఆమోదం కొరకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నది. విద్యుత్ శాఖ: ప్రజలకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా జిల్లాలో 38.5 కోట్ల నిధులతో 33/11 కె. వి 13 విద్యుత్ ఉప కేంద్రాలు మరియు , 3.67 కోట్ల రూపాయలతో కొత్తగా ఐదు 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేసుకొని వినియోగంలోనికి తీసుకురావడం జరిగింది.21.5 కోట్ల రూపాయలతో 33 కెవి 20 ఇంటర్ లింక్ లైన్లో పనులు చేపట్టగా అందులో నాలుగు లైన్లో పనులు పూర్తి అయి యోగంలోనికి రావడం జరిగింది మిగిలిన లైన్ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి ఆమోదం : జిల్లా ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా మారుమోగేలా దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు ఆమోదం లభించి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. భూ భారతి చట్టం 2025 : రైతులకు మేలు జరిగే విధంగా, ఉన్న ఇబ్బందులు పరిష్కారం చేసేలా భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో అవగాహనా కల్పి, ఒక్క మండలంలో పైలట్ నిర్వహించి, రేపటి నుండి 20 జూన్ వరకు అన్ని మండలాల్లో గ్రామం వారీగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరగుతుంది.మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న ఈ జిల్లా లో శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చెయ్యాలి

కొడిమ్యాల జూన్ 02.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజలో స్థానిక ఎంపీడీఓ ఎ. స్వరూప ప్రారంభించారు కొడిమ్యాల మండలంలో 444 ఇండ్ల మంజూరు చెయ్యడం జరిగిందని ఈ నెల 9 లోపు భూమి పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఇంటి పనులను ప్రారంభించుకొని నిర్మాణం త్వరతగతిన పూర్తి చెయ్యాలని సూచించారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,మండల అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాశం కిషన్ రెడ్డి, నేరెళ్ల మోహన్, ఎంపీవో వెంకటేష్, గృహ నిర్మాణ



ఏఈ.సింధు,గ్రామ పంచాయతీ ఈవో వంశీదర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### - జాతీయ జెండా ఆవిష్కరించిన

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 2 (తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలంలోనీ నర్సాపూర్ డబ్ల్యూ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం రోజున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది జెండా ఆవిష్కరించిన అనంతరం పలువురు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల పునాదులపై పోరాడి తెచ్చుకున్న తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల కలలు నెరవేరిన రోజు ఈ రోజు అంటూ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ లలిత జీవన్ రెడ్డి గ్రామ సెక్రెటరీ మైమ్మవతి పాఠశాల యాజమాన్యం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామ కారోబార్ పుట్టి నర్సయ్య అంగన్వాడీ టీచర్లు ఆయాలు,ఆశ వర్కర్లు గ్రామ పారిశుద్ధక కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





## మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ కార్యాలయం ప్రారంభించిన జిల్లా కలెక్టర్కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ,ప్రతినిధి జూన్02 ( తెలంగాణ పత్రిక) జిల్లాలోని పైలెట్ గ్రామాలలోహామొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ నూతన కార్యాలయాన్నిహా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టిందని, ఈ పనులను పర్యవేక్షించేందుకు తెలంగాణహారాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం పెద్దపెల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 224 నందు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు.హామొదటి విడత పైలట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత లబ్ధిదారులను మోటివేట్ చేయాలన్నారు.రెండవ విడత క్రింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో నిర్మాణ పనులకు మార్కింగ్ చేయాలని, లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పురోగతి



ఆధారంగా వారికి ప్రభుత్వం నుంచి త్వరగా బిల్లులు అందే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్,హౌఈ, హౌసింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ కార్యాలయాలలో స్వరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు, కొత్తగూడ, గంగారం మండల కేంద్రాలలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో మండల స్పెషల్ ఆఫీసర్ లు, మండల తహశీల్దార్ కార్యాలయాలలో, స్థానిక తహసిల్దార్ లు, అదేవిధంగా మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలోనూ స్పెషల్ ఆఫీసర్ లు, జాతీయ జెండా త్రివర్ణ పతాకం ను ఆవిష్కరించి, తెలంగాణ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, వారి పోరాట పటిమను మననం చేసుకుంటూ... తెలంగాణ అమరవీరులకు జోహార్ జోహార్ లు అంటూ నినదిస్తూ, ఘనంగా స్వరాష్ట్ర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల లో స్థానిక కార్యాలయాల ఉద్యోగులు,



సిబ్బంది, పత్రికా విలేకరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగ వాక్ - యోగ పోటీలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 0211 వ అంతర్జాతీయ యోగా దినోత్సవము ను పురస్కరించుకొని యోగ వాక్ ఉన్నది. ఉదయం 7 గం: లకు తేది 3 జూన్ 2025పాలిటెక్నిక్ గ్రౌండ్స్ నుండి బిబిఓల్డ్ కలెక్టర్ గ్రౌండ్ వరకు. పట్టణ ప్రజలు, యోగ గురువులు, యోగ శిక్షకులు, యోగ బంధువులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని యోగ వాక్ ని దిగ్విజయం చేయగలరని జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జె. గంగాదాస్ ప్రజలను కోరారుఅలాగే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవము 2025 (దశాబ్ది ఉత్సవాలసందర్భంగా)3 జూన్ 2025 ఉదయం 7 గం: లకు యోగ వాక్ పాలిటెక్నిక్ గ్రౌండ్ నుండి ఓల్డ్ కలెక్టర్ గ్రౌండ్ వరకు నిర్వహించడం జరుగును. దీనిలో పట్టణ ప్రాంత ప్రజలందరు పాల్గొని విజయవతం చేయగలరని కోరుచున్నాము. 4 వ తేది జూన్ బుధవారం రోజున పట్టణంలోని సుభాష్ నగర్ లొ గల దయానంద యోగ కేంద్రం లొ ఉదయం 10 గం : లకు యోగ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జె. గంగాదాస్ తెలిపారు. వివరాలకు ఈ నంబర్ 79814 34641 కు సంప్రదించండి తెలిపారు.

# రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

**- 6 గ్యారంటీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది**
**- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ కుక్కలు చింపిన విస్తరిలా మారింది**
**- అప్పులు కూడా పుట్టని దుస్థితి తీసుకొచ్చారు**
**- కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి**
**- తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూన్ 2: తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. లక్షల కోట్ల అప్పు చేసినా రాష్ట్ర ప్రజల బతుకులు మారలేదని, 6 గ్యారంటీలుసహా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ఈ రెండు పార్టీల పాలన, అవినీతివల్ల అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణను దిగజార్చారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. 4 కోట్ల మంది తెలంగాణ బిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ ఏర్పడి నేటికి 11 ఏళ్లయినా ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు. తెలంగాణ ప్రజల బతుకులు పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లయింది. తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది" అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ధనిక రాష్ట్రం. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ కేసీఆర్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేస్తే... ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని ఆ అప్పు దాదాపు 10 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ తలపైన 2 లక్షల రూపాయలకుపైగా అప్పు భారం మోపారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇయ్యలేని పరిస్థితి నెలకొనడంతోపాటు అప్పు కూడా



పుట్టని పరిస్థితికి తెలంగాణకు తీసుకురావడం దుర్మార్గం"అని విమర్శించారు."లక్షల కోట్ల రూపాయల అప్పు చేసినా 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామనే హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక పూర్తిగా చేతులెత్తేసింది. రైతుల, మహిళల, నిరుద్యోగుల, వృద్ధుల, ఉద్యోగుల, విద్యార్థులుసహా అన్ని వర్గాల ఆశలను కాంగ్రెస్ పార్టీ అడియాశలు చేసింది. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధించిందేమైనా ఉందంటే... అది గుండు సున్నా...ఇంకా కాంగ్రెస్ భాషలోనే చెప్పాలంటే 'గాడిద గుడ్డు' మాత్రమే సాధించింది"అని ఎద్దేవా చేశారు

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**- సారంగాపూర్ మండల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తేలు రాజు**

సారంగాపూర్ :జూన్ 02 తెలంగాణ పత్రిక :ఎందరో అమరుల బలిదానం,సబ్బండ వర్ణాల యోగదానం,నాలుగు కోట్ల ప్రజల ఉద్యమ ఫలితమే ఈ మన తెలంగాణ అన్ని తేలు రాజు అన్నారు. అనంతరం తెలంగాణ తల్లి ఆశయాలను సాకారం చేస్తూ,తెలంగాణ ప్రజల త్యాగాలు, పోరాటాల ఫలంగా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి తేలు రాజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తేలు రాజు మాట్లాడుతూ విప్లవస్ఫూర్తి తో నిండిన ఈ నేల అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని,రాష్ట్ర ప్రజలకు శాంతి,సౌభాగ్యం కలగాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ ది క్రియాశీలక పాత్ర

**- రాష్ట్రంలో పాలకులు మారుతున్న ప్రజల బ్రతుకులు మారడం లేదు.**
**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి.**

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూన్ 2: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిపిఐ అనేక పోరాటాల నిర్వహించి రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, ఆంధ్ర పాలకులు తెలంగాణ సంపదను దోచుకు తింటున్నారని,నీళ్లు,నిధులు,నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన డిమాండ్ ను బలంగా వినిపిస్తూ, రాష్ట్ర సాధన కోసం కులమతాలకతీతంగా ఉద్యమంలో పాలుపంచుకున్నారని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి రాష్ట్రం సాధించేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ అచంచలమైన మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఏ లక్ష్యం కోసం అయితే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో ఆ లక్ష్యం నెరవేరలేదని,




తెలంగాణ వచ్చిన తర్వాత స్వరాష్ట్ర పాలకులు నీళు ,,నిధులు,నియామకాల విషయములో చిత్తశుద్ధి కనపరచలేదని, పాలకులు మారిన ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, ప్రజల బ్రతుకులు మారలేదని,నేటికీ అర్హులైన పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు, దున్నేవానికి భూమి లేకుండా పోయిందని, నిరుద్యోగ సమస్య ఇంకా కొట్టుమిట్టాడుతుందని అన్నారు. పాలకులు అనేక వాగ్దానాలు చేస్తున్నప్పటికీ వాటిని అమలుపరచడం లేదని,ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని రానున్న రోజుల్లో నీళ్ల కోసం నిధుల కోసం నియామకాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధం కాక తప్పదని పాలకులను వెంకటస్వామి హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గల్లి నుంచి ఢిల్లీ వరకు ఒకే మాటపై ఉన్న జాతీయ పార్టీ సిపిఐ అని,ప్రత్యేక తెలంగాణ ఇవ్వాల్సిందేనని గట్టిగా పోరాటం నిర్వహించింది ఒక్క సీపీఐ పార్టీయే అని,ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,,కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,బ్రామండ్ల పెల్లి యుగేందర్, మచ్చ రమేష్,బూడిద సదాశివ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న ఏసిపి ప్రశాంత్ రెడ్డి

హుజురాబాద్ జూన్ 02 (తెలంగాణ పత్రిక)కాజీపేట లో ఏసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రశాంత్ రెడ్డి, జమ్మికుంటలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. తదనంతరం తిరిగి వెళుతుండగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో రాచపల్లి వెంకటయ్య అనే వృద్ధుడు ( 70 ) మండుటెండలో తన వృత్తిగా చెప్పులు కుట్టుకుంటు ఎండలో ఉండగా ఆ సంఘటనను చూసి చలించి పోయిన ప్రశాంత్ రెడ్డి వెంటనే ఆగి, ఆ వృద్ధుడి యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వృద్ధుడి భార్య చనిపోయిందని, ఇద్దరు కుమారులు ఉన్నారని, కుమారుల పరిస్థితి కూడా బాగాలేదని అన్నారు. ఇద్దరు బిడ్డల పెళ్లిళు ,, చేసి పంపించానాని,తెలిపారు. తనకి ఉండడానికి ఇల్లు కూడా లేదు అని, ఇక్కడ చెప్పులు కుట్టుకుంటూ జమ్మికుంట బస్టాండ్ లో పడుకుంటానని, ప్రశాంత్ రెడ్డికి వివరించారు. వెంటనే మనసు చెల్లించిన ప్రశాంత్ రెడ్డి, తనకి ₹2,000 ఆర్థిక సహాయం చేసి,తన



బాధ్యతలు నేను తీసుకుంటానని,నెలకు 2000 పంపిస్తానని, శాయంపేట స్థానిక నాయకులకు ఫోన్ చేసి రాచపల్లి వెంకటయ్య కు ఒక చిన్న గృహం అక్కడ ఏర్పాటు చేయాలని దానికి సంబంధించిన



ఖర్చు ప్రశాంత్ రెడ్డి పెట్టుకుంటానని, తెలిపారు. మానవత్వానికి మరో పేరు అయినా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ని అక్కడ ఉన్న స్థానికులు చూసి హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**



సంగారెడ్డి కాంసెన్సీ తెలంగాణ పత్రిక జూన్ 2సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు. ఈ వేడుకల్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్ , నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి, ఎమ్ ఎల్ సి అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్ , వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పుర ప్రజలు పాల్గొన్నారు ఈ



సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు., ఇతర విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

## నిజామాబాద్‌లో డ్రోన్ మొబైల్ పర్యవేక్షణ ప్రారంభం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 02:ప్రజల భద్రతను పెంచడం మరియు పోలీసింగ్ పద్ధతులను ఆధునీకరించడంలో భాగంగా, నిజామాబాద్ పోలీసులు తమ స్మార్ట్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా డ్రోన్ మొబైల్ పెట్రోలింగ్ ను ప్రారంభించారు. ఈ ఆధునిక సాంకేతికత పర్యవేక్షణను మెరుగుపరచడం , నేరాలను అడ్డుకోవడం మరియు త్వరితగతిన స్పందించి వాటిని నిర్ధారించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం కింద, హై-డెఫినిషన్ కెమెరాలు మరియు నైట్-విజన్ సామర్థ్యం గల డ్రోన్లను సున్నిత ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాలు పర్యవేక్షణ కోసం వినియోగించనున్నారు. డ్రోన్ల నుండి వచ్చే ప్రత్యక్ష వీడియో ఫుటేజీ మొబైల్ పెట్రోలింగ్ యూనిట్లతో అనుసంధానించబడుతుంది, తద్వారా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవచ్చు.

**డ్రోన్ పెట్రోలింగ్ సిస్టమ్ ద్వారా పొందే ప్రధాన ప్రయోజనాలు:**
**- పండగలు మరియు ర్యాలీల సమయంలో జనం గుంపులపై పర్యవేక్షణ**
**- ట్రాఫిక్ నియంత్రణ మరియు నిర్వహణ**
**- నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో పర్యవేక్షణ**



**- మిసింగ్‌అయిన వ్యక్తులు మరియు అనుమానితుల గుర్తింపు**

- విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో సహాయం,ఈ సాంకేతికత ఆధారిత చర్య, ప్రతి పౌరుడికి భద్రత కల్పించే లక్ష్యంతో నిజామాబాద్ పోలీసుల సమర్థవంతమైన పోలీసింగ్ మరియు కమ్యూనిటీ వెల్ఫేర్ (సంక్షేమం) కోసం నూతన ఆవిష్కరణలను వినియోగించడంలో శాఖ నిబద్ధంగా ఉంది. ఇట్టి డ్రోన్ కార్యక్రమాన్ని నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గౌరవనీయులు టీ.జీ.ఎం.డి.సి చైర్మన్ మాజీ శాసనసభ్యులు బాల్కొండ శ్రీ ఇరావత్రి అనిల్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐపీఎస్., ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.